www.jagritiweekly.com

సంపుటి : 75 సంచిక : 35 పుటలు : 52

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ ఆషాఢ శుద్ధ పాడ్యమి

19-25 జూన్ 2023

వెల : ₹20/-

ప్రత్యేక వ్యాసాలు
34, 36, 38 పేజీలలో...



వాళ్ల కోసం గళమెత్తండి!

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

శారదామాతకు శృంగేరీస్వామి పూజ

ఈ జూన్ 5వ తేదీన జమ్ముకశ్మీర్‌లో మరొక ఆధ్యాత్మిక అద్భుతం జరిగింది. అక్కడి తీత్వాల్ బెల్ట్‌లో ఇటీవలనే నిర్మించిన శారదామాత ఆలయాన్ని శృంగేరీ శంకరాచార్య భారతీతీర్థ విధుశేఖర భారతీస్వామి దర్శించారు. ఇది కుప్వారా జిల్లాలోని కర్నా తహసీల్‌లో ఉంది. అక్కడ కొలువైన శారదామాతకు అభిషేకం చేశారు. తీత్వాల్ భారత్ సరిహద్దులలో పాక్ దగ్గరగా అధీనరేఖ వద్ద ఉంది. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి అనేక మంది హిందువులు హాజరయ్యారు. అమ్మవారికి ప్రాణప్రతిష్ఠ తరువాత శృంగేరి స్వామి అభిషేకం చేశారని సేవ్ శారదా కమిటీ అధ్యక్షుడు రవీందర్ పండిత చెప్పారు. కొన్ని దశాబ్దాల తరువాత శంకరాచార్యులు కశ్మీర్ రావడం మళ్లీ ఇప్పుడేనని కూడా ఆయన చెప్పారు. శంకరాచార్య తాంగ్‌ధర్ వరకు హెలికాప్టర్ మీద వచ్చి, అక్కడ నుంచి ఇతర వాహనాల మీద తీత్వాల్ చేరుకున్నారు. స్థానికులంతా ఆయనకు ఘనస్వాగతం పలికారు. శారదామాత ఆలయం దగ్గరే ఉన్న క్షీరగంగ వద్ద స్నానాల రేవు నిర్మించడానికి శృంగేరీ పీఠం పాతిక లక్షల రూపాయలు విరాళం కూడా ప్రకటించింది.

తీత్వాల్‌లోని పురాతన శారదామాత ఆలయాన్ని 1948లో పాకిస్తాన్ దుండగులు ధ్వంసం చేశారు. 370 అధికరణం రద్దు తరువాత కశ్మీరీ పండితుల చొరవతో మళ్లీ ఈ ఆలయాన్ని పునర్నిర్మించుకున్నారు. దీనికి శృంగేరి పీఠం ఆశీస్సులు ఉన్నాయి. మొన్న ఉగాదికే ఈ ఆలయాన్ని భక్తుల సందర్శనార్థం తెరిచారు. సేవ్ శారదా కమిటీ దృఢ సంకల్పంతో ఇదంతా సాధ్యమైంది. శృంగేరీ పీఠంతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చొరవ కూడా ఇందులో ఉంది. నిజానికి తీత్వాల్ అనే గ్రామం పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉంటుంది. అక్కడ ఈ నిర్మాణం తలపెట్టడం కశ్మీరీల ధార్మిక నిబద్ధతకు ప్రబల నిదర్శనమే.

2021 డిసెంబర్‌లో శారదా సేవ్ కమిటీ తీత్వాల్‌లో ఆలయ నిర్మాణానికి పునాది వేసింది. అప్పుడే గురుద్వారా నిర్మాణానికి కూడా కమిటీ స్థలం కేటాయించింది. దాని నిర్మాణం మొదలైనా మధ్యలో నిలిచిపోయింది. కారణం నిధుల లేమి. శృంగేరీ పీఠం ప్రసాదించిన పంచలోహ శారదామాత విగ్రహాన్ని ఊరేగింపుగా సేవ్ శారదా కమిటీ తీత్వాల్ తీసుకు వచ్చింది. కర్ణాటక నుంచి ఈ ఏడాది జనవరి 24న విగ్రహం తీసుకుని బృందం బయలుదేరింది. విగ్రహం అమృత్‌సర్ మీదుగా చేరి మార్చి 22న ఆలయంలో కొలువుదీరింది.

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

ఒక సంవత్సర చందా
రూ.850/-

విడి ప్రతి
రూ.20/-

ఐదు సంవత్సరాల చందా
రూ.4000/-

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

ఒక సంవత్సర చందా రూ.850/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

జాగృతి చందా – సూచనలు

5 సం॥ల చందా రూ.4000, సంవత్సర చందా రూ.850, విడి ప్రతి రూ.20

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

చందా కట్టించే వారికి సూచనలు :

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

చందా పంపవలసిన చిరునామా :

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి	అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్	**9959991304**

డిజైనర్ : సిహెచ్. కుమార్

ఒడిశా రైలు ప్రమాదం దేశాన్ని కలవరపరిచింది. ఇందులో కూడా రాజకీయ ప్రయోజనాన్ని చూడదలిచిన కొన్ని పక్షాల కక్కుర్తి జాతికి జుగుప్స కూడా కలిగించింది. దీని వెనుక కుట్ర కోణం ఉన్నదన్న వాదనను ఎంత వీలైతే అంత అణచిపెట్టడానికి పలువురు చేసిన ప్రయత్నం బయటపడిపోయింది. దేశంలో రైలు ప్రమాదాలు కొత్తకాదు. ఏ ప్రమాదమైనా విషాదకరమైనదే. బాధాకరమైనదే. సాంకేతిక లోపాలు, మానవ తప్పిదాల కారణంగా జరిగినవి కొన్నయితే, కుట్రలతో, కూహకాలతో రైళ్లను పడగొట్టి జనహననం చేయాలన్న విషపుటాలోచన కారణంగా సంభవించినవి ఇంకొన్ని.

ఒడిశా బాలాసోర్‌లో జరిగిన మూడు రైళ్ల ప్రమాదాన్ని గమనిస్తే, దాని వెనుక కుట్ర ఉన్నదేమోనని అనుమానించడానికి అవకాశాలు కోకొల్లలుగా ఉన్నాయి. అవన్నీ చెప్పడం చర్విత చర్వణమే. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెనువెంటనే ప్రమాద స్థలికి వచ్చారు. తరువాత ప్రధానమంత్రి మోదీ ఆగమేఘాల మీద వెళ్లి బాధితులను పరామర్శించారు. వైష్ణవ్ మూడు నాలుగు రోజులు అక్కడే ఉండి పునర్నిర్మాణ పనులు చేయించిన తీరు దేశాన్ని ఆనందపరిచింది. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, పక్క రాష్ట్రం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, మాజీ రైల్వేమంత్రి మమతా బెనర్జీ కూడా వెళ్లి సానుభూతి ప్రకటించి వచ్చారు. వీరిలో కుట్ర కోణం గురించి మొదట ప్రస్తావించినవారు మమతా బెనర్జీ. తరువాత రైల్వే మంత్రి కూడా అలాంటి అనుమానాలు ఉన్నాయని నీళ్లు నమలకుండానే చెప్పారు. ఆ శాఖ మాజీ మంత్రి దినేశ్ త్రివేది కూడా ఆ నేర కోణాన్ని ప్రస్తావించారు. త్రివేది ప్రకటన పట్ల కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ ఎందుకు భుజాలు తడుముకోవలసి వచ్చిందో అర్థం కాదు. తన అధికార నివాసాన్ని ఇంకొంత కాలం అట్టే పెట్టుకోవడానికే త్రివేది ఆ ప్రమాదంలో కుట్ర కోణం గురించి మాట్లాడారని జైరామ్ రమేశ్ చెప్పడం సిగ్గుచేటు.

పొరుగుదేశం బుర్ర విషంతో నిండుతున్న కొద్దీ దాని వ్యూహాలు కూడా మాటలకు అందనంత క్రూరంగా మారిపోతున్నాయి. ఆ చర్యలకి వామపక్ష

శాలివాహన 1945 శ్రీ శోభకృత్ ఆషాడ శుద్ధ పాడ్యమి

లోపలి పేజీలలో...

6లో

ముఖపత్ర కథనం

వాళ్ల కోసం గళమెత్తండి!

మహిళ

ప్రయోగాల గని .. పరిశోధన మణి యోనత్

12లో

5

20లో

ధారావాహిక నవల

మహా సంకల్పం

- చంద్రశేఖర ఆజాద్

జాగృతి

సంపాదకీయం

అతివాదులు కూడా చేయూతనిస్తున్నారు. 2017లో నాటి రైల్వే శాఖ మంత్రి సురేశ్ ప్రభు సాక్షాత్తు లోక్‌సభలో ఇచ్చిన ప్రకటన మాటేమిటి? ఆ ప్రకటన అప్పుడే పరగడపు అయింది. అప్పుడే కాన్పూర్ వద్ద జరిగిన ఒక రైలు ప్రమాదం నేపథ్యంలో మంత్రి ఈ విషయం ప్రస్తావించారు. పేలుళ్ల ద్వారా రైలు మార్గాలను ధ్వంసం చేసి ప్రమాదాలు సృష్టించాలన్న, రైల్వే వ్యవస్థకు వెన్నుపోటు పొడవాలన్న నీచబుద్ధి బయటపడిందని ఆయన ప్రకటించారు. పేలుళ్లతో పట్టాలను ధ్వంసం చేయాలన్న ప్రయత్నాలు ఏడు, వెన్నుపోటు ప్రయత్నాలు మూడు బయటపడ్డాయని సభ సాక్షిగానే చెప్పారు.

పట్టాలు తప్పిన మానవత్వం

ఇండోర్–పట్నా ఎక్స్‌ప్రెస్ రైలు నవంబర్ 20, 2016 కాన్పూర్ వద్ద ఘోర ప్రమాదానికి గురైంది. 150 మంది చనిపోయారు. 150 మంది గాయపడ్డారు. ఆ సంవత్సరం డిసెంబర్ 28న కాన్పూర్‌కు 50 కిలోమీటర్ల దూరంలో అదే తరహాలో మరొక రైలు ప్రమాదం జరిగింది. కానీ 2017 జనవరిలో సిబ్బంది సకాలంలో స్పందించడం వల్ల అక్కడే మరొక ప్రమాదం తప్పింది. ఈ వరస ప్రమాదాల గుట్టేమిటో భారత్–నేపాల్ సరిహద్దులలోని అడవులలో దొరికిన రెండు శవాలు బయటపెట్టాయి. ఆ జంట హత్యలకు సంబంధించి తూర్పు చంపారన్ పోలీసులు బుఖారి అనే గ్రామంలో ఉంటున్న మోతీలాల్ పశ్వాన్, ముఖేశ్ యాదవ్, ఉమాశంకర్ పటేల్‌లను అరెస్టు చేశారు. ఈ ముగ్గురే అరుణ్ రామ్, దీపక్ రామ్‌లను చంపి ఆ అడవులలో పడేశారు. ఈ ఇద్దరిదీ లక్ష్మీపూర్ పోఖారియా అనే గ్రామం. ఎలక్ట్రీషియన్లుగా జీవనం సాగిస్తున్న ఈ ఇద్దరినీ ఆ ముగ్గురు ఎందుకు చంపవలసి వచ్చింది? కాంట్రాక్టుకు తీసుకున్న పనిని పూర్తి చేయనందుకే ఆ శిక్ష విధించారట. ఏమిటా 'కాంట్రాక్ట్'? ఘోర్‌సాహన్ దగ్గర రైల్వే పట్టాలను బాంబులు పెట్టి పేల్చడం. ఇందులో మోతీలాల్ పశ్వాన్ మాజీ నక్సలైట్. చిన్న చిన్న నేరగాళ్లని ఉపయోగించుకుని రైల్వే ప్రమాదాలు ఏ తీరున తాము నిర్వహిస్తున్నామో విచారణలో బయటపెట్టాడు. కథ ఇంతటితో అయిపోలేదు.

ఈ కుట్రలో బ్రజేశ్‌కిశోర్ అనే అణాకాణీ సినీనటుడు కూడా ఒక పాత్ర పోషించాడు. ఇతడికి అదే ప్రాంతంలో ఒక స్టుడియో ఉంది. దుబాయ్‌లో ఉండే నేపాలీయుడు సంఘల్ హుడా కూడా పాలు పంచుకున్నాడు. ఇతడికి దొంగనోట్ల మార్పిడి వ్యాపారం కూడా ఉంది. సంఘల్‌ను వెనుక ఉండి నడిపించేవాడే షఫీ షేక్. ఇతడు ఐఎస్ఐతో సంబంధాలు ఉన్నవాడు. మారుమూల గ్రామాలలో ఉండే సాధారణ ఎలక్ట్రీషియన్ దగ్గర మొదలు పెడితే ఆ తీగ ఐఎస్ఐ దగ్గర తేలింది. మరో తాజా ఘటన. ఏప్రిల్ 3వ తేదీన కేరళలో అళప్పుజ–కన్నూర్ మెయిన్ ఎగ్జిక్యూటివ్ ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీలో జరిగినదేమిటి? చిన్న గొడవను ఆసరా చేసుకుని సహ ప్రయాణికుల మీద పెట్రోలు చల్లి నిప్పు అంటించ బోయాడు ఒక దుర్మార్గుడు. ఆ భయంతో నడుస్తున్న రైలు నుంచి కిందకి దూకిన కుటుంబంలో సంవత్సరం బిడ్డ సహా ముగ్గురు మరణించారు. ఆరుగురు గాయపడ్డారు. అతడిని మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో పట్టుకున్నారు. ఇతడి అసలు నివాసం సీఏఏ చట్ట వ్యతిరేక ఆందోళనతో పేరు మోసిన షాహిన్‌బాగ్. పేరు షారుఖ్ షఫీ.

ఎన్ని నేరాలు, ఎంత ఘోరమైన నేరాలు, నీచ కృత్యాలు చేస్తున్నా ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం అలాంటివారికి వత్తాసు పలకడం విజ్ఞత కాదు. ఎంత రాజకీయం చేయగలిగినా మానవత్వం మరచిపోకూడదు. ఇది దేశంలోని విపక్షాలన్నీ ఎంత తొందరగా తెలుసుకుంటే అంతమంచిది. ప్రజల ప్రాణాలు వాళ్లకి కావలసిన ఓట్ల కంటే తక్కువ విలువైనవేనన్న నీచపు బుద్ధి నుంచి బయటపడడం అత్యవసరం. ★

30లో

కథ

నాన్నగారూ....

నాన్నగారూ...

- యం. సూర్య ప్రసాదరావు



సర్కారు 'రియల్' వ్యాపారం (తెలంగాణ) - 14
జగన్ పాలనంతా స్కాముల మయం (వేదిక) - 16
ప్రమాదం తర్వాత.. (జాతీయం) - 24
జయ జయహో జగన్నాథ...!! (ప్రత్యేక వ్యాసం) - 26
ఆపరేషన్ 'పోలో'.. ఆద్యంతాలు (అమృతోత్సవాలు) - 33
ప్రశాంతతకు చిరునామా... (ఆరోగ్యం) - 34
ఒలింపిక్స్ చరిత్రలో భారత్ ఎక్కడ? (క్రీడ) - 43
ఈ యేడాది ద్వితీయార్ధంలో స్టార్ వార్! (సినిమా) - 50

‘నాన్నా! నన్ను నీతో ఇంటికి తీసుకెళ్లవా!’ తండ్రి చేతులు రెండూ పట్టుకుని పోలీస్ వ్యాన్ నుంచి ఆ బాలిక అక్షరాలా విలపిస్తున్న దృశ్యం సామాజిక మాధ్యమాలలో ఒక వారం క్రితమే దర్శనమిచ్చింది. ఇకపై చూడగలనా? కలుసుకోగలనా? అన్నట్టు తండ్రి చేతులను గట్టిగా పట్టుకుని ఆమె ముద్దు పెట్టుకుంది. తనతో ఇంటికి తీసుకువెళ్లమని అడుగుతూనే ఉంది. ఇంతలోనే వ్యాన్ కదిలిపోయింది. ఆ తండ్రి ప్రపంచంలోని నిస్సహాయతనంతా భుజం మీద మోస్తున్నంత భారంగా వెనుదిరిగాడు. ఆ బాలికకు సొంతింటికి వెళ్లాలని ఉంది. తండ్రికి తీసుకుపోవాలనీ ఉంది. కానీ... జూన్ 9వ తేదీన జరిగిన విచారణలో లార్ఖానా (పాకిస్తాన్) న్యాయస్థానం ఆ బాలిక మాటలు నమ్మలేదు. ఇంతకీ ఆ బాలికను పాకిస్తాన్ ముస్లింలు ముగ్గురు మారణాయుధాలతో వచ్చి అపహరించారు. మతం మార్చి ఒక ముస్లిం మతస్థుడికి ఇచ్చి పెళ్లి కూడా చేసేశారు. తండ్రీ, ఒక వర్గం మీడియా గగ్గోలు పెట్టడంతో కేసు కోర్టు వరకు వచ్చింది. అప్పుడు జరిగిందీ సన్నివేశం. మతమార్పిడికి గురై, మనసుకు నచ్చని, నరకం వంటి జీవితంలోకి ప్రవేశించడానికి ఏమాత్రం ఇష్టం లేదని చెప్పినా, ఏ బాలిక మాటనూ ఏ పాకిస్తాన్ న్యాయస్థానమూ అంత త్వరగా పట్టించుకోదు. సాధ్యమైనంత వరకు నమ్మదు. ఇప్పుడు జరిగినది అదే. హిందువుల ఇళ్ల నుంచి బలవంతంగా బాలికలను ఎత్తుకు వెళ్లి మతం మార్చి వివాహం చేసినట్టు బాధితురాలు చెప్పినా చాలా వరకు కోర్టులు నమ్మడం లేదు. ఆ బాలిక వాదనను కేవలం ఆమె కుటుంబ సభ్యుల ఒత్తిడిగా పరిగణించి తీర్పులు చెబుతున్నాయి. వియోన్ అనే మాధ్యమం ఈ జూన్ 11న ఇచ్చిన తాజా కథనమిది.

వాళ్ల కోసం

ఆగస్ట్ 15, 1947న భారత్, పాకిస్తాన్ అనే రెండు దేశాలు ఏర్పడిన తరువాత పాకిస్తాన్ అనే ఆ దుర్మార్గపు దేశంలో, మానవత్వానికి కనీసం చోటు లేని ఆ నేలలో ఈ రోజుకి కూడా హిందువులు అగచాట్లు పడుతూనే ఉన్నారు. ఇంకా విచిత్రం– అక్కడ మిగిలి ఉన్న హిందువుల పరిస్థితే కాదు, ప్రాణాలు అరచేత పట్టుకుని భారతదేశానికి వచ్చిన వారి పరిస్థితి కూడా అంత భద్రంగా ఏమీ లేదు. లియాఖత్ అలీ–నెహ్రూ ఒప్పందం గురించి చెప్పాలంటే, అదొక భ్రూణహత్య. పాక్‌లోని మైనారిటీలకు అంటే హిందువులకు ఆ దేశ ప్రభుత్వం, భారత్‌లోని మైనారిటీలకు భారత ప్రభుత్వం పూచీ పడాలి. వాస్తవం ఏమిటో అందరికీ తెలుసు. ఆ ఒప్పందం అమలులోకి రాక ముందే మరణించింది. లేకుంటే రాజస్తాన్‌కు వచ్చి ఉంటున్న పాకిస్తానీ హిందువులను ఏప్రిల్ మందుటెండలో ఇళ్లు ఖాళీ చేయిస్తారా? ఆ ఇళ్లు కూల్చేస్తారా? కానీ రొహింగ్యాలకు ఆశ్రయం కల్పించాలని ప్రతి సెక్యులర్ రాజకీయ పార్టీ ఘోషిస్తూనే ఉంటుంది. లవ్ జిహాద్ శుద్ధ అబద్ధమని ముస్లిం మౌల్వీలతో కలసి వంత పాడుతుంది. ముస్లింల అత్యాచారాల గురించిన సమాచారం కాస్త వెలుగులోకి వచ్చినా ఈ పార్టీలు సహించలేవు. కశ్మీర్ ఫైల్స్ అబద్ధాలనీ, కేరళ స్టోరీ కట్టుకథల పుట్ట అని వాదించడం ఇందుకే. కానీ గడచిన 75 సంవత్సరాలలో పాకిస్తాన్ అనే ‘రోగ్’ దేశంలో లెక్కలేనన్ని కశ్మీర్ ఫైల్స్, ఊహకు కూడా అందనన్ని కేరళ స్టోరీలు పోగుపడి ఉన్నాయి. ఈ అకృత్యాలకు మూలం వారి మతం వారికి చేసిన బోధనలు. పరమత సహనానికి చోటు ఇవ్వని వారి జీవన విధానం. అందుకే మైనర్ బాలికలను అంత హింసకు గురి చేస్తున్నా అత్యధిక ఇస్లాం మతగురువులు దానిని సమర్థిస్తూనే ఉన్నారు. ఆ అత్యాచారాలకు మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు. పాక్ రాజకీయ నాయకులు, న్యాయమూర్తులు, పోలీసులు ఎక్కువ మంది హిందూ బాలికలకు అన్యాయం చేయడానికే సదా సిద్ధంగా ఉంటున్నారు. ఇదంతా పాకిస్తాన్‌లో మిగిలిపోయిన హిందూ కుటుంబాల అనంత క్షోభ. ఇస్లాం కోరలలో చిక్కుకుపోయిన హిందువుల దీనస్థితి. హిందువులు హక్కులకు అర్హులు కాదన్నట్టు, వారు ఏం చెప్పినా నమ్మకరలేదన్నట్టు వ్యవహరించే ఉదారవాద కబోదులు పాకిస్తాన్ టుడే పత్రిక ఏప్రిల్ 18,

గళమెత్తండి!

2022న ఇచ్చిన ఒక వార్తను చూడడం మంచిది. 'గాంధారా, ఆర్ఎఫ్ఈ/ఆర్ఎల్ ఇచ్చిన వివరాల ప్రకారం సింధ్ ప్రాంతంలో ఏకంగా 'మతమార్పిడుల కర్మాగారం' నడుస్తున్నది. అక్కడ హిందూ బాలికలను

బాహాటంగానే మతం మారుస్తున్నారు. తరువాత ముస్లింలకు ఇచ్చి పెళ్లిళ్లు చేస్తున్నారు. అయితే ఇలాంటి పెళ్లి ఒక్క హిందూ అబ్బాయికీ జరగలేదు. అవి ఇచ్చిన నివేదిక ప్రకారం ఏటా 1000 మంది హిందూ మహిళలను బలవంతంగా ఇస్లాంలోకి మారుస్తున్నారు. ఇందులో ఎక్కువ మంది సింధ్ ప్రాంతం వారే. ఈ ఉదంతాలన్నింటి వెనుక కచ్చితంగా వినిపించే పేరు భర్చుండి దర్గా షరీఫ్ అధిపతి మియాన్ మిథుదే. ఆ దర్గా ఫోట్కిలో ఉంది' అని రాసింది. మియాన్ ఎందరో హిందూ బాలికలను మతం మారుస్తున్నట్టు రుజువు చేసే వీడియోలు ఉన్నాయి. అక్టోబర్ 2, 2012 నాటి 'డాన్' పత్రిక ఇచ్చిన వివరాలు దిగ్భ్రాంతి కలిగించేటట్టు ఉన్నాయి. మార్చి 1, 2008 నుంచి నవంబర్ 30, 2011 మధ్య కాలంలో 116 మంది హిందూ, 27 మంది క్రైస్తవ బాలికలను అపహరించారు. ఈ విషయాన్ని సింధ్ మైనారిటీ వ్యవహారాల మంత్రి మోహన్ లాల్ తెలియచేశారు. ఇవి కేవలం బాలికల మీద జరుగుతున్న అత్యాచారాలు. ఇస్లాం మరొక మతం జాడను అంగీకరించదు. ఆ మతగ్రంథం ఏం చెప్పినా అనుయాయులు మాత్రం మతసహనం అంటే ఏమిటో తెలియనివారే. పాకిస్తాన్‌లో ఎన్ని వందల హిందూ ఆలయాల మీద దాడులు జరిగాయో కూడా కొన్ని లెక్కలు ఉన్నాయి. వారి ఆచార వ్యవహారాల మీద ఆంక్షలు అమలవుతున్నాయి. కాగా, హిందూ బాలికల అపహరణ గురించి భారతీయ పత్రికల కంటే పాకిస్తాన్ పత్రికలే ఎక్కువ వివరాలు ఇచ్చాయంటే అతిశయోక్తి కాదు. డాన్‌తో పాటు డైలీ ఖావిష్, ది న్యూస్, ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ వంటి పత్రికలలో కూడా ఆ వార్తలకు చోటు కల్పించారు.

వియోన్ మాధ్యమం ఇచ్చిన ఆ కథనం ప్రకారం సింధ్ ప్రావిన్స్‌కు చెందిన ఒక హిందూ కుటుంబం దయనీయ గాథ ఇది. ఆ బాలిక పేరు సోహానా శర్మ. ఈమెకు ప్రైవేటు చెప్పడానికి నియమించుకున్న అఖ్తర్, అతడి మిత్రులు కలసి ఈ దురాగతానికి పాల్పడ్డారు. ఆ బాలిక వయసు కేవలం 14 ఏళ్లు. ఆమెను అపహరించి సింధ్ ప్రాంతంలోనే ఖాజీ అహ్మద్ తాలూకాకు పంపించారు. తన ఇంటికి ముగ్గురు సాయుధులు వచ్చారనీ, వారే అఖ్తర్ గబోల్, ఫైజన్ జాట్, సారంగ్ ఖాష్కేలి అనీ, ఆయుధాలతో బెదిరించి తన కుమార్తెను ఎత్తుకు పోయారనీ సోహానా తండ్రి దిలీప్‌కుమార్ చెప్పారు. ఆయన పోలీసులను ఆశ్రయించారు. కొద్దిరోజులకు సోహానా వీడియో కాల్‌లో కనిపించి, జరిగినదంతా తండ్రికి చెప్పింది. మీడియా గొడవ పడలేక పోలీసులు ఆమెను అహ్మద్ తాలూకాలోని ఒక ఇంటి నుంచి తీసుకువచ్చారు.

సోహానా తల్లి జమ్నా కథనం ప్రకారం, అఖ్తర్ ఆ బాలికను లక్ష రూపాయలు అప్పు అడిగాడు. ఆమె తన తల్లితో ఈ విషయం చెప్పింది. దీనితో జమ్నా ఇలాంటి విషయాలు తన కూతురుతో మాట్లాడవద్దని హెచ్చరించింది. ఇది జరిగిన ఒకరోజు తరువాతే అతడు సాయుధులైన ఇద్దరు వ్యక్తులతో కలసి వచ్చి ఇంట్లోని డబ్బు, నగలు, వాటితో పాటు బాలికను ఎత్తుకుపోయాడు. డబ్బు, నగలు తీసుకుపొమ్మని, బాలికను మాత్రం

వదలిపెట్టాలని ఎంత బతిమాలినా వారు వినలేదని జమ్నా చెప్పారు. తన కుమార్తె మతం మారిందంటూ, ఇష్ట ప్రకారమే ఒక ముస్లింను వివాహం చేసుకున్నదంటూ అఖ్తర్ కోర్టుకు చూపించినవన్నీ నకిలీ పత్రాలేనని ఆమె తండ్రి ఆరోపిస్తున్నారు. 14 ఏళ్ల బాలిక సంతకంతో ఉన్న ఇలాంటి పత్రాలకు ప్రభుత్వాధికారులు ఎలా ఆమోదముద్ర వేస్తారని కూడా ఆయన నిలదీశారు. నిజానికి బాలికలను ఎత్తుకుపోయి, మతం మార్చి పెళ్లి చేసుకోవడం సింధ్ ప్రాంతంలోని హిందూ కుటుంబాలకు అతి పెద్ద బెడదగా మారిపోయింది. ఇలాంటి అరాచకాలకు వ్యతిరేకంగా మొన్న మార్చి మాసంలోనే పాకిస్తాన్ దారావర్ ఇత్తేహాద్ అనే సంస్థ కరాచీ ప్రెస్‌క్లబ్ నుంచి సింధ్ అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన కూడా నిర్వహించవలసి వచ్చిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ నిరసన ప్రదర్శనలో ఇలా బాలికలకు దూరమైన కుటుంబాలు పాల్గొన్నాయి. నిజానికి ఇలా ముస్లిం ఉన్మాదుల బారినపడిన బాలికలు తిరిగి సొంతింటికి చేరుకోవడం అనేది నూటికో కోటికో ఒక్కసారేనని దారావర్ ఇత్తేహాద్ అధ్యక్షుడు శివ కాచి చెప్పారు. తమ సంస్థ ఎంత ప్రయత్నం చేసినా పోలీసులు మాత్రం ఆ బాలికలను తిరిగి అప్పగించడానికి ఏ మాత్రం అంగీకరించరని ఆయన అన్నారు. గడచిన ఏడాది నుంచి చూసినా

ఇలాంటి కేసులు డజన్ల కొద్దీ ఉన్నాయని కూడా ఆయన చెప్పారు. వారంతా మైనర్ బాలికలే. మొన్న మార్చి 19న ఘోట్కీ అనే చోట ఉన్న మీర్‌పూర్ మథేలో నుంచి అపహరించిన షీలా మేఘ్వార్ కావచ్చు, చాందా మహరాజ్, సిమ్రాన్ కుమారి, పూజా కుమారి, సత్రాన్ ఓడ్, కవితా భీల్, విజయ్ కుమారి, ఇప్పుడు సోహానా.. అంతా బాలికలే. గత ఏడాది జూన్‌లో కరీనా కుమారి అనే బాలిక తనను బలవంతంగా మతం మార్చి, ఒక ముస్లింకు ఇచ్చి పెళ్లిచేశారని కోర్టులో చెప్పింది. ఆ దుర్ఘటనకు ముందు, అంటే మార్చిలోనే సత్రాన్ ఓడ్, కవితా భీల్, అనితా భీల్ అనే ముగ్గురు బాలికలను అపహరించుకుపోయి మతం మార్చారు. అపహరించుకుపోయిన ఎనిమిది రోజులలోనే ముగ్గురు ముస్లింలకు ఇచ్చి పెళ్లి చేశారు. ఎన్ని నిరసన ప్రదర్శనలు చేసినా, విజ్ఞాపనలు అందించినా కూడా ఆ ముగ్గురు బాలికల ఆచూకీ ఈనాటికీ తెలియలేదు.

2018లో 13 మంది హిందూ బాలికలను అపహరించారని, వారి కుటుంబీకుల అనుమతి లేకుండా వారికి పెళ్లిళ్లు చేశారని పాకిస్తాన్ మానవ హక్కుల సంఘం నివేదిక ప్రకటించింది. నిజాలకూ, ఈ లెక్కలకూ ఏమీ సంబంధం లేదని హిందువులు ఆక్రోశిస్తున్నారు. డాహర్కి ప్రాంత హిందువుల హక్కుల కోసం పోరాడుతున్న అమీత్ కుమార్ ఆవేదన గమనిస్తే పాకిస్తాన్ అనే రాక్షస రాజ్యంలో ఏం జరుగుతున్నదో తెలుస్తుంది. 'హిందూ కుటుంబంలో ఒక మహిళ ఒక ఆడశిశువుకు జన్మనిస్తే మేమంతా బెంబేలెత్తిపోతున్నాం' అన్నారాయన. డాహర్కి హిందూ హక్కుల సంఘం 'ముఖియా' (అధినేత) అయిన అమీత్ పాకిస్తాన్‌లో జీవితమంటే పీడకలలా ఉందని వాపోయారు. అపహరణలు, మతమార్పిడులు, బలవంతపు పెళ్లిళ్లకు భయపడి బాలికలను హిందూ కుటుంబాల వారు పాఠశాలలకు పంపడం కూడా మానేశారని ఆయన చెప్పారు. ఎక్కడో నడిరోడ్డు మీదే కాదు, పట్టపగలే కాదు, ఆఖరికి ఇండ్లలో చొరబడి కూడా ఆడపిల్లలను ఎత్తుకు పోతున్నారు. ఈ ప్రాంతంలో ఏ హిందువును పలకరించినా ఇలాంటి ఒక దీనగాథ వారి నోటి నుంచి వెలువడుతుందని అదే ప్రాంతానికి చెందిన దేవన్‌లాల్ అన్నారు. ఈయన మేనకోడలు సిమ్రాన్‌కు కూడా ముస్లిం దుండగులు అదే గతి పట్టించారు. పాఠశాల విద్యార్థిని సిమ్రాన్ మే, 2019లో తన తల్లితో కలసి మోల్ మాతా మందిర్‌కు వెళ్లింది. అక్కడ హఠాత్తుగా మాయమైపోయింది. దుండగులు బాలికలను అపహరించి లైంగిక అత్యాచారం జరుపుతారు. తరువాత కోర్టులో తాము చెప్పిన మాటలనే చెప్పమంటారు. ఇలాంటి కేసులు తాను డజన్ల కొద్దీ చూశానని ఆయన చెప్పారు. కానీ మతపెద్దలు, కోర్టులు, పోలీసులు అంతా హిందూ బాలికలే ఐచ్ఛికంగా వచ్చి మతం మారుతున్నారని చెబుతున్నారు. కేవలం హిందూ బాలికలే ఎందుకు మతం మారడానికి ఉవ్విళ్లూరు తున్నారు? ముస్లిం అబ్బాయిలతో 'లేచిపోతున్నారు'. ఏ ముస్లిం బాలిక హిందూ యువకుడితో ఎందుకు రావడం లేదని దేవన్‌లాల్ ప్రశ్నిస్తున్నారు. దీనికి సమాధానం వెతకడానికి బుర్రలు బద్దలు కొట్టుకోనక్కరలేదు. పాకిస్తాన్‌లో హిందువులను తుడిచిపెట్టడమే దీని వెనుక ఉన్న కుట్ర. అది హత్యల ద్వారా కావచ్చు, లైంగిక అత్యాచారాలతో కావచ్చు, సామాజికంగా

నిలువెత్తు దగా...

రవీనా మేఘ్వాల్ అనే బాలికది సోహన్ గాథకు దగ్గర పోలిక ఉన్న ఉదంతం. అయితే ఇందులో దగా, మోసం ఊహకు కూడా అందవు. రవీనా దక్షిణ సింధ్ ప్రాంతానికి చెందిన మైనర్ బాలిక. ఈమెను సంజార్ చాంగ్ ప్రాంతం నుంచి అపహరించి కరాచీకి తరలించారు. హిందువుల హక్కుల కోసం పోరాడే పాకిస్తాన్ ధారావర్ ఇత్తేహాద్ సాయంతో ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనితో పోలీసులు దర్యాప్తు జరిపి ఆ బాలికను సురక్షితంగా మీర్‌పుర్కాస్‌కు తీసుకువచ్చారు. ఆమెను అపహరించినది ఒక కుటుంబం. రవీనా తన ఇష్టం మేరకే ఇంటి నుంచి వచ్చి, మతం మారి ముస్లింను పెళ్లి చేసుకున్నదని ఆ కుటుంబం యథా ప్రకారం పాత కథనాన్నే వినిపించింది. జూన్ 10న రవీనాను, ఆమెను అపహరించిన వ్యక్తి జామో ఖాన్‌ను తాండో అల్లాహ్యార్ కోర్టులో ప్రవేశపెట్టారు. జామో ఖాన్, అతడి న్యాయవాది రవీనాకీ, జామో ఖాన్‌కీ పెళ్లి జరిగినట్టు చెప్పే పత్రాన్ని సమర్పించారు. అయితే ఆ న్యాయమూర్తి సాబా ఒమర్ కాస్త మానవత్వం ఉన్నవాడు కాబోలు. జామోఖాన్ జాతీయ గుర్తింపు కార్డు చూపించమని అడిగాడు. దీనితో అతి పెద్ద మోసం బయటపడింది. అతడు అసలు పాకిస్తాన్ పౌరుడు కూడా కాదు. అతడి వద్ద ఉన్నది కేవలం అఫ్ఘనిస్తాన్ జాతీయ గుర్తింపు కార్డు. వెంటనే ఆ బాలికను సంక్షేమ గృహానికి పంపించవలసిందని ఆదేశించాడు. ఆమె వాంగ్మూలాన్ని తరువాత నమోదు చేస్తామని చెప్పాడు. తల్లిదండ్రులతో మాట్లాడడానికి రవీనాకు అనుమతి కూడా ఇచ్చాడు. తనను బలవంతంగా అపహరించి మతం మార్చారని ఆమె కోర్టులోనే మీడియా ముందు విలపించింది. కరాచీలోని ఒక ఇంటిలో ఎవరో నిఖా జరిపారని తెలియచేసింది. ఇటీవలి కాలంలో, కేవలం కొన్ని నెలల కాలంలోనే ఇలాంటి వివాదాలు కోర్టులలో వెల్లువెత్తుతున్నాయి. తమకు న్యాయం చేయవలసిందిగా బాధిత కుటుంబాలు వేడుకుంటున్నాయి. ★

కుంగదీయడం ద్వారా కావచ్చు. ఇదంతా జిహాద్‌లో భాగం. లైంగిక అత్యాచారం జిహాద్‌లో అంతర్భాగమే.

ఈ సంవత్సరం జనవరి 23న టైమ్స్ ఆఫ్ ఇండియా వెలువరించిన మరొక వార్త చూద్దాం. ఈ వార్త ద్వారా తెలిసేదేమిటంటే, కన్యలకే కాదు, వివాహితలకు కూడా అక్కడ రక్షణ లేదు. ఇదే సింధ్ ప్రాంతం నుంచి ఒక వివాహితను కొందరు అపహరించుకుపోయారు. మతం మారాలని ఆదేశించారు. అందుకు ఆమె నిరాకరించింది. దీనితో అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దురాగతమంతా ఉమర్‌కోట్‌లోని సామారోలో జరిగిందని ఆమె ఒక వీడియోలో వెల్లడించింది. తన మీద ఇబ్రహీం మాంగ్రియో, ఫున్హో మాంగ్రియో అనే ఇద్దరు, వారి సన్నిహితులు ఈ దారుణానికి ఒడిగట్టారని కూడా చెప్పిందామె. కానీ ఇప్పటి వరకు కూడా పోలీసులు కేసు నమోదు చేయలేదు. బాధితురాలు, ఆమె తల్లిదండ్రులు కలసి మీర్‌పుర్‌ఖాస్ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించినా కూడా ఫలితం దక్కలేదు. హిందూ బాలికలను ఎంచుకుని మరీ ఎత్తుకు వెళ్లడం, మతం మార్చి పెళ్లి చేసుకోవడం సింధ్ ప్రాంతంలో సర్వసాధారణ దృశ్యంగా మారిపోయింది. అక్కడి థార్, ఉమర్‌కోట్, మీర్‌పుర్‌ఖాస్, చోట్కీ, ఖైరాపూర్‌లలో హిందూ జనాభా ఎక్కువగా ఉంది. 207 మిలియన్ జనాభాలో హిందువులు 2.1 శాతం కాగా, క్రైస్తవులు 1.6 శాతం ఉన్నారు. మొత్తం జనాభాలో హిందువులు 75 లక్షలు. అంతర్జాతీయ మీడియా సంస్థ అసోసియేటెడ్ ప్రెస్ ఇచ్చిన వివరాల ప్రకారం ఏటా పాకిస్తాన్‌లో వేయి మంది బాలికలను మతం మార్చి పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. వీరిలో ఎక్కువ మంది సింధ్ ప్రాంతంలోని పేద హిందూ కుటుంబాల బాలికలే. కరీనా కుమారి గాథ ఇందుకు మరొక ఉదాహరణ. ఈమెను జూన్ 6, 2022న దక్షిణ సింధ్ ప్రాంతంలో అపహరించారు. ఆమె తండ్రి సుందర్ మల్ చేసిన విన్నపాలకు కరిగి మొత్తానికి ఆమెను నవాబ్‌షా కోర్టులో ప్రవేశపెట్టారు. తనను బలవంతంగా మతం మార్చి ఖలీల్ అనే వాడికి ఇచ్చి పెళ్లి చేశారని ఆమె న్యాయమూర్తికి చెప్పింది. అయినా ఆమెను తల్లిదండ్రులకు అప్పగించకుండా మహిళా సంక్షేమ కేంద్రానికి పంపించాలని న్యాయమూర్తి ఆదేశించారు. అమ్మనాన్నల దగ్గరకే తనను పంపించాలని ఆ బాలిక కోరినా ఆ న్యాయమూర్తి వినలేదు. 'మేమంతా పేదలం. కోర్టు దాకా రావడానికి బస్సు ఖర్చులు చూసుకోవడం కూడా కష్టమే. ఇవాళ కోర్టులో మా అమ్మాయి సత్యమే చెప్పింది. కోర్టు ఆమెను విడిపించి, దోషులను కఠినంగా శిక్షించాలి' అని సుందర్ మల్ కోరాడు.

ఈ కేసు వాదించిన దిలీప్‌కుమార్ మంగ్లానీ కూడా వీరి దుస్థితి గురించి తెలియచేశారు. ఈ కేసులలో పోలీసులు ఏ మాత్రం సహకరించడం లేదని ఆయన ఆరోపించాడు.

పూజా కుమారి గాథ మరింత దయనీయమైనది. రోహ్రీ అనే ప్రాంతానికి చెందిన ఈ బాలికను ఒక ముస్లిం మతోన్మాదుడు పెళ్లి చేసుకోవాలని అనుకున్నాడు. అందుకు ఆమె నిరాకరించింది. ఇదే ఆమె చేసిన పాపం. కొద్దిరోజుల తరువాత తన సహచరులతో వచ్చి ఆమెను వారి ఇంటి ముందే కాల్చి చంపాడు. శాంతా మేఘ్వార్ అనే వివాహిత హిందూ మహిళను నలుగురు దుండగులు అపహరించారు. ఈమె తల్లి ఫిర్యాదు చేసినా పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేయలేదు. కారణం ఒక్కటే– వాళ్లు అడిగిన రూ. 5,000 ఆమె ఇవ్వలేదు. నాటి సింధ్ ముఖ్యమంత్రికి కూడా ఆ తల్లి మొరపెట్టుకుంది.

పాకిస్తాన్‌లో ఇలాంటి వాళ్ల పశుప్రవృత్తికి అంతేలేనట్టు కనిపిస్తుంది. అక్టోబర్ 28, 2022న ది హిందూ ప్రచురించిన వార్త ఇదే చెబుతుంది. కేవలం పదేళ్ల బాలికను అపహరించి మతం మార్చారు. ఎనభయ్ ఏళ్లున్న ముస్లింతో పెళ్లి చేశారు. ఈ విషయాన్ని పాకిస్తాన్ మీడియా కూడా అక్టోబర్ 22న వెలువరించింది. ఇది కూడా సింధ్ ప్రాంతంలోనే షేక్ భిర్ఖియో అనే చోట జరిగింది. దుండగులు ఎత్తుకుపోయిన ఆ పదేళ్ల బాలిక పేరు మీనా బజాని. ఎత్తుకెళ్లిన వాళ్లు జమీందార్ ములాఫ్ల రషీద్, అతని మనుషులు. ఇతడే ఎనభయ్ ఏళ్ల

ఎదురు తిరిగిన రాధ

ఉమర్‌కోట్‌కు చెందిన రాధ అనే 18 బాలిక కథ ఇది. ఆమె తనను అపహరించిన వారి మాట విన్నట్టే నటించి, కోర్టులో ఎదురు తిరిగింది. దానితో బయటపడింది. అంతేకాకుండా జరిగినదానికి దుఃఖిస్తూ కూర్చోకుండా సాధారణ జీవితం ఆరంభించింది. ఆమెను ఒకసారి మీడియా వెంటపడి మరీ వివరాలు అడిగింది. తన పదహారేళ్ల వయసులో ఓ సాయంత్రం పొలంలో ఆడుకుంటూ ఉండగా అలీ నవాజ్ అనేవాడు అపహరించాడు. ఒక ఇంటిలోకి తీసుకుపోయి అనేకసార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. తన కుమార్తె అపహరణకు గురైందంటూ రాధ తండ్రి హైకోర్టులో ఫిర్యాదు చేశారు. రాధను షర్ఫండి దగ్గరి గ్రామంలో బంధించినట్టు ఆయనకు తెలిసింది. ఇది మీర్‌పుర్‌ఖాస్ పోలీస్ స్టేషన్ పరధిలో ఉంది. ఆ బాలికను వెంటనే హాజరు పరచవలసిందిగా కోర్టు ఆదేశించింది. నవాజ్, అతడి దుర్మార్గపు మిత్రులు రాధను బెదిరించారు. తను ఇష్టం మేరకు మతం మారాననీ, నవాజ్‌ను పెళ్లి చేసుకున్నాననీ చెప్పమన్నారు. అలా చెప్పకపోతే రాధ తల్లిదండ్రులను చంపేస్తామని బెదిరించారు. తీరా కోర్టులో ప్రవేశపెట్టిన తరువాత రాధ వాస్తవాలు చెప్పేసింది. తనను అపహరించి, మూడు నెలల పాటు లైంగిక అత్యాచారాలకు పాల్పడ్డారని ఆమె వెల్లడించింది. ఇకపై నీవు ఎవరితో ఉంటావని రాధను న్యాయమూర్తి ప్రశ్నించారు. అమ్మా నాన్నలతోనే ఉంటానని ఆమె చెప్పింది. అందుకు న్యాయమూర్తి అనుమతించారు. ★

వృద్ధుడు. ఇతడి భార్య ఎప్పుడో మరణించింది. ఇలాంటి కేసులన్నింటిలోను పోలీసులు నిందితుల వైపే నిస్సిగ్గుగా నిలబడడం కనిపిస్తుంది. ఉదాహరణకు, తన భార్యను అపహరించుకు పోయారని నస్రపూర్‌లో రవికుర్మీ అనే అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ముగ్గురు బిడ్డలకు తల్లి అయిన కుర్మీ భార్య ఆచూకీని పోలీసులు తరువాత కనుగొన్నారు. అయితే ఆమె ఇష్టానుసారం ఇస్లాం స్వీకరించిందని, ఇష్టానుసారమే ఒక ముస్లింను పెళ్లి చేసుకున్నదని పోలీసులు రవికుర్మీకి చెప్పారు (మీనా మేఘ్వార్‌ను కూడా నస్రపూర్‌లోనే అపహరించారు). ఇక నలుగురు బిడ్డల తల్లి గౌరి కోహ్లీ. ఈమెను ఖిప్రో అనే చోట అపహరించారు. తరువాత ఆమె ఐజాజ్ మర్రి అనే ముస్లింను పెళ్లి చేసుకుందని చెప్పారు. ఇంతకీ ఆమెను అపహరించినది అతడే. ఐజాజ్ ఆ ప్రాంతంలో బాగా పలుకుబడి ఉన్న మనిషి. దీనితో గౌరి కోహ్లీ భర్త విన్నపాలను ఎవరూ ఆలకించలేదు. ఆమెను రక్షిస్తామంటూ పోలీసులు తన వద్ద రూ. 15 వేలు లంచంగా తీసుకున్నారని, చివరికి ఆమె వేరొకరిని పెళ్లి చేసుకుందని చెప్పారని అతడు వాపోయాడు.

పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా హిందువులకు న్యాయం చేయాలన్న దృఢ సంకల్పమేదీ అక్కడి ప్రభుత్వంలో, ప్రజాప్రతినిధులలో కానరాదు. 2021 అక్టోబర్‌లో పాకిస్తాన్ పార్లమెంటరీ సంఘం తీసుకున్న నిర్ణయమే ఇందుకు నిదర్శనం.

చంద్రా మేఘ్వాల్ ఫోటోతో నిరసనలో పాల్గొన్న ఆమె తల్లి

బలవంతపు మత మార్పిడులకు వ్యతిరేకంగా చట్టం తీసుకురావాలన్న డిమాండ్‌ను ఈ సంఘం తిరస్కరించిందని మత వ్యవహారాల మంత్రి నూరుల్ హక్ ఖాద్రి ప్రకటించారు. అలాంటి చట్టం తేవడానికి దేశంలో పరిస్థితులు అనుకూలంగా లేవంటాడా మంత్రి. అంతేనా, అలాంటి చట్టమే తీసుకువస్తే దేశంలో శాంతియుత వాతావరణం భగ్నమవుతుందని కూడా చెప్పాడు. నిజానికి అలాంటి చట్టం మైనారిటీలకు మేలు చేయకపోగా, వారి మీద ఇంకా దాడులు జరుగుతాయని కూడా కొత్త భాష్యం వెలగబెట్టాడు. ఇవన్నీ పాకిస్తాన్ ప్రఖ్యాత వార్తాపత్రిక 'డాన్' వెల్లడించిన అంశాలే. జూలై 16, 2019న హిందూ బాలికల అపహరణ అంశాన్ని సింధ్ అసెంబ్లీ ప్రత్యేకంగా చర్చించింది. బలవంతపు మతమార్పిడుల నుంచి రక్షణను హిందూ బాలికలకే పరిమితం చేయకుండా అందరికీ వర్తింపచేయాలన్న షరతుతో బిల్లును ఆమోదించారు. కానీ తరువాత అదే అసెంబ్లీ ఈ బిల్లును తిరస్కరించింది. ఇలాంటి బిల్లు తేవడానికి జరిగిన తతంగం నిజంగా ప్రహసనమే. 2016లో సింధ్ ప్రాంతీయ అసెంబ్లీ బలవంతపు మతాంతరీకరణలను నిషేధిస్తూ బిల్లును ప్రవేశపెట్టింది. కానీ ఆ బిల్లు మీద సంతకం చేయవద్దంటూ ముస్లిం మతపెద్దల నుంచి గవర్నర్‌కు తాఖీదులు అందాయి. దీనితో ఆ బిల్లు చట్టం కాలేదు. తరువాత 2020లో పాకిస్తాన్ సెనేట్‌లో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. సెనేట్ స్థాయీ సంఘం ఈ బిల్లునే తిరస్కరించింది. ఇందుకు నిరసనగా కృష్ణకుమారి కోహ్లీ అనే హిందూ పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ సభ్యుడు సభ నుంచి వాకౌట్ చేశారు. ఇంతకీ భారతదేశంలోని ఏ ముస్లిం బాలికకైనా ఇంతటి అవమానం జరిగిందా? జరగకూడదనే మనం కోరుకుందాం. కానీ పాకిస్తాన్ అనే దేశంలో హిందూ బాలికల పట్ల జరుగుతున్న అమానుషాల గురించి కనీసం గొంతెత్తవద్దా?

పోలీసులు సహకరించిన కేసులలో మాత్రం అపహరణకు గురైన బాలికలు తల్లిదండ్రుల వద్దకు చేరగలిగారు. అయితే చాలా పరిమితం. అందులో బాగా ప్రాచుర్యంలోకి వచ్చిన కేసు రీనా మేఘ్వార్ అపహరణోదంతం, తిరిగి సొంతింటికి చేరడం. ఆమెను 2022 జూలైలో అపహరించారు. అయితే పోలీస్ అధికారి బదీన్ షబ్బీర్ అహ్మద్ సెథార్ కలగ చేసుకోవడంతో ఆమె బయటపడింది. పలుకుబడి కలిగిన వ్యక్తులు, కింది స్థాయి పోలీసు ఉద్యోగులలో అవినీతి, స్థానిక రాజకీయాలు హిందూ బాలికలను ఇలాంటి స్థితిలోకి నెట్టేశాయని అన్నారాయన. రీనాను అపహరించి, మతం మార్చినప్పటికీ న్యాయమూర్తి ఆమెను తల్లి దండ్రులకు అప్పగించవలసిందని తీర్పు చెప్పారు.

పాకిస్తాన్‌లో హిందువుల పరిస్థితి తెలిసినదే. అయినా వారు తమ బాలికల రక్షణ కోసం పడుతున్న పాట్లు, ప్రయత్నాలు చెప్పుకోదగినవి. ఈ సంవత్సరం మార్చిలో సింధ్, పంజాబ్ ప్రాంతాలకు చెందిన పలు జిల్లాల నుంచి 100 మంది సామాజిక కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. దీని వెనుక కరాచీ కేంద్రంగా పనిచేసే ఔరత్ అనే స్వచ్ఛంద సంస్థ ఉంది. ఈ సందర్భంగా హిందువుల మీద జరుగుతున్న దాడులు, వాటి పట్ల ప్రభుత్వ ఉదాసీన వైఖరి గురించి వలువురు బాహాటంగానే ప్రభుత్వం మీద ధ్వజమెత్తారు. ఎత్తుకుపోతున్నది మైనర్ బాలికలనే. కానీ పోలీసులు, న్యాయ వ్యవస్థలోని ఉద్యోగులు, వారు బాలికలు కాదనీ, మేజర్లేననీ, వారు తమ ఇష్టం మేరకు వివాహం చేసుకునే హక్కు ఉన్నవారేనని వాదిస్తున్నారు. ఒక దశాబ్దం నుంచి సింధ్ ప్రాంత హిందూ కుటుంబాలు ఈ బెదదతోనే బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నాయన్నది నిజం.

ఈ సమస్య 2019 నుంచి భారత్ దృష్టిలో ఉన్నది. ఆ సంవత్సరం ఫిబ్రవరి ప్రాంతంలో జరిగిన ఇద్దరు హిందూ బాలికల అపహరణ తరువాత, నాటి విదేశ వ్యవహారాల మంత్రి సుష్మ స్వరాజ్ మొత్తం వివరాలు పంపవలసిందని పాకిస్తాన్‌లోని ఇండియన్

హైకమిషన్‌ను ఆదేశించారు. ఆ బాలికలను కూడా అపహరించి, మతం మార్చారని, వివాహాలు చేశారని వార్తలు వచ్చాయి. ఆ ఇద్దరు బాలికలు కూడా సింధ్ ప్రాంతీయులే. ఆ బాలికలను (15, 13 ఏళ్లవాళ్లు) హిందువులకు పవిత్రమైన హోలీ రోజున అపహరించారు. భారత్‌లో పాకిస్తాన్ రాయబారిని పిలిచి ఆ దేశంలో అడ్డూ అదుపూ లేకుండా సాగిపోతున్న అపహరణలు, మతాంతరీకరణల పట్ల భారత్ నిరసన తెలియచేసింది. ఇదంతా పాక్ అంతర్గత విషయమని ఆ దేశ సమాచార శాఖ మంత్రి ఫావద్ చౌదురి ట్వీట్ చేశారు. నేను అక్కడ జరిగిన ఇద్దరు బాలికల అపహరణ గురించి మా రాయబార కార్యాలయాన్ని అడిగాను. కానీ మీ స్పందనను బట్టి మీ ఆత్మ న్యూనతా భావం బాగానే బయటపెట్టుకున్నారని సుష్మ తిరిగి ఘాటుగా జవాబిచ్చారు.

"గడచిన 200 సంవత్సరాలలో ఒక్క హిందువును కూడా బలవంతంగా ఇస్లాం మతంలోకి మార్చలేదు." ఇది మియాన్ మిథు సగర్వంగా ఇచ్చిన ప్రకటన. అంతేకాదు, హిందువులుగాని, ఇతర విశ్వాసాలు ఉన్నవారు గాని, వారు ఎవరైనా పురుషులు, స్త్రీలు, బాలబాలికలు తమకి తామే మా దగ్గరకి వచ్చి తమ ఇష్టానుసారం మతం మార్చుకున్నారు అని కూడా మియాన్ చెప్పాడు. మియాన్ భర్చుండి షరీఫ్‌లో 'పీర్' పదవిలో ఉన్నవాడు. అంటే ఇస్లాం మతగురువు. అసలు పేరు మియాన్ అబ్దుల్ హక్. క్లుప్తంగా అంతా మియాన్ మిథు అంటారు. ఇతడు గతంలో పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ సభ్యుడు. పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో సభ్యుడిగా కూడా కొంతకాలం ఉన్నాడు. నిజానికి ఇతడి మీద మతమార్పిడులకు సంబంధించి ఎన్నో ఆరోపణలు, కేసులు ఉన్నాయి. దానితో పాటు పలుకుబడి కూడా ఎక్కువే.

2015లో ఇమ్రాన్‌ఖాన్ ఇతడిని తన పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్‌లో చేరమని కోరాడంటేనే ఇతడి ప్రభావం ఎంతటిదో అంచనా వేయవచ్చు. అయితే మియాన్‌ను పార్టీలోకి పిలిచినందుకు హిందువులలో తీవ్ర ఆగ్రహం వెల్లువెత్తింది. దీనితో తరువాత మియాన్‌ను ఇమ్రాన్ కూడా దూరంగా ఉంచాడు. చిత్రంగా పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ కూడా మియాన్‌కు టికెట్ ఇవ్వడానికి నిరాకరించింది. కారణం, ఒక మతమార్పిడి కేసు 2012లో బయటపడడమే. రింకిల్ కుమారి అనే హిందూ బాలికను ఇతడు బలవంతంగా మతం మార్చాడు. అది మతమార్పిడే గానీ, బలవంతపు మార్పిడి కాదని మియాన్ వాదించడం మొదలు పెట్టాడు. రింకిల్ కుమారి ఏమైందో, ఎలా ఉన్నదో కూడా తరువాత ప్రజల దృష్టికి ఇతడే తీసుకువచ్చాడు కూడా. ఫర్యాల్ బీబీ (మతం మార్చిన తరువాత రింకిల్‌కి పెట్టిన పేరు) ఖురాన్ అధ్యయనం పూర్తి చేసిందని, ఉమ్రా

ఈ సమస్య 2019 నుంచి భారత్ దృష్టిలో ఉన్నది. ఆ సంవత్సరం ఫిబ్రవరి ప్రాంతంలో జరిగిన ఇద్దరు హిందూ బాలికల అపహరణ తరువాత, నాటి విదేశ వ్యవహారాల మంత్రి సుష్మ స్వరాజ్ మొత్తం వివరాలు పంపవలసిందని పాకిస్తాన్‌లోని ఇండియన్ హైకమిషన్‌ను ఆదేశించారు. ఆ బాలికలను కూడా అపహరించి, మతం మార్చారని, వివాహాలు చేశారని వార్తలు వచ్చాయి. ఆ ఇద్దరు బాలికలు కూడా సింధ్ ప్రాంతీయులే. ఆ బాలికలను (15, 13 ఏళ్లవాళ్లు) హిందువులకు పవిత్రమైన హోలీ రోజున అపహరించారు.

కార్యక్రమం పూర్తయిన తరువాత పాకిస్తాన్‌కు కూడా చేరుకుందని, మదర్సాలలో ఖురాన్ బోధిస్తున్నదని మియాన్ చెప్పాడు. కొత్తగా మతం మారిన వారికి, ప్రేమ వివాహం కోసం ఇస్లాంలోకి వచ్చిన వారికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని జిహాద్‌ను ఇతడు బాహాటంగానే సమర్థించాడు. 2019 సెప్టెంబర్‌లో ఇతడు హఠాత్తుగా పత్రికల పతాక శీర్షికలకు ఎక్కాడు. ఒక పాఠశాలకు చెందిన హిందూ ప్రిన్సిపాల్ మత దూషణకు పాల్పడ్డాడంటూ ఘోట్కి జిల్లాలో మియాన్ అల్లకల్లోలం సృష్టించాడు. ఆయన దైవదూషణకు పాల్పడినందుకు నిరసనగా ప్రజలే రోడ్లు ఎక్కారని, నిజానికి తన కుమారుడు, బంధువులు అల్లర్లను నిరోధించే ప్రయత్నం చేశారని విలేకరుల ముందు వాదించాడు. అలాగే సాచో సత్రామ్‌దాస్ ఆలయాన్ని ధ్వంసం చేసినట్టు వచ్చిన ఆరోపణలను కూడా అతడు నిరాకరించాడు. ఆ సందర్భంగానే ఇతడు అన్నమాట– 'గడచిన 200 ఏళ్లుగా ఏ ఒక్కరు బలవంతంగా ఇస్లాంలోకి రాలేదు. ఇష్టానుసారమే వచ్చారు'. ఇది ఒక మతం గురించి ప్రబోధించే మతగురువు చెప్పే మాటేనా? అది దైవ వచనాలు పలికే నోరేనా? లేకుంటే మరేదేనైనా? అతడూ, అతడి మతం కూడా అవే చెబుతున్నాయి కాబట్టి మరీ విస్తుపోనక్కరలేదు. కానీ మానవ హక్కులు అంటూ నిరంతరం కూతలు కూసే, గుండెలు బాదేసుకునే భారతీయ మేధావుల బుద్ధి ఏ బురదలో పొర్లుతోంది? వీళ్లకి హిందూ బాలికల ఆత్మగౌరవం గురించి పట్టదా? కేవలం మైనారిటీ బాలికల ఆత్మగౌరవాలే ముఖ్యమా? భారతదేశంలో మైనారిటీల యోగక్షేమాల గురించి నిరంతరం కుమిలిపోయే అమెరికా బేవార్స్ సంఘాలకు ఇదంతా కనపడదేం? వినపడదేం? కళ్లూ చెవులూ కుళ్లిపోయాయా? ఇక ఐక్యరాజ్యసమితి గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. అదొక నపుంసక అంతర్జాతీయ సంస్థ కదా! కశ్మీర్‌లో హిందువులపైన జరిగిన అత్యాచారాలనూ పట్టించుకోలేదు. పాకిస్తాన్ హిందువులూ దానికి పట్టరు. సోహన్, రాధ, రవీనా, రీనా, షీలా మేఘ్వార్, చాందా మహరాజ్, సిమ్రాన్ కుమారి, పూజాకుమారి, సత్రాన్ ఓడ్, కవితా భీల్, విజయ్ కుమారి, రింకిల్.. లెక్కకు అందనంత మంది ఆ పేదింటి బాలికలకు, పాకిస్తాన్‌లో బతుకుతున్న ఆ పేద కుటుంబాలకు ఎవరు దిక్కు? ఎక్కడ రక్షణ? ఆ బాలికల ఆత్మగౌరవానికి ఎవరు హామీ? ★





ప్రయోగాల గని..

పదార్థ లక్షణాల అధ్యయన సారం- రసాయనశాస్త్రం. అంటే వస్తు, ద్రవ, గుణ, విశేషాల పరిశీలనం. పదార్థాలు ఒకదానితో మరొకటి విలీనమైనప్పుడు కలిగే ఫలితాల పరిశోధనం. అనేక రసాయన బంధాలు, ప్రక్రియల అధ్యయనం – ప్రయోగాలు ఫలితాలనిస్తుంటాయి. వాటిని సమాజ, శాస్త్రీయ అవసరాలకు సమన్వయించడమే శాస్త్రవేత్తల పని. జీవ, ఆంగిక, సైద్ధాంతిక, భౌతికాలతో పాటు వైద్య, ఔషధ, ఉపరితల, వాతావరణ, విశ్లేషణాత్మక రసాయనాల అను శీలనం వారి ధర్మం. ఆ విధి నిర్వహణలో ఒకటిన్నర దశాబ్దం క్రితమే నోబెల్ పురస్కృతి అందుకున్న వనితారత్నం యోనత్. ఇజ్రాయెల్ పరంగా అంతటి ప్రతిష్ఠాత్మక విజేతల్లో యోనత్ (80) ప్రథమ మహిళామణి. తన శోధనా కృషిని మరెన్నో దేశాలకు విస్తరించిన ఆ ప్రతిభామూర్తి పుట్టినరోజు జూన్ 22ను పురస్కరించుకుని...

ఐక్యరాజ్యసమితి సభ్య దేశాల్లో ఒకటి ఇజ్రాయెల్. పశ్చిమాసియా ప్రాంతం. తీర, పర్వత ప్రదేశాల సమ్మిళితం. అధిక సంఖ్యాకులైన నివాస యూదులు చాలావరకు పశ్చిమ ప్రదేశాల నుంచి వలస వచ్చినవారు. ఈ దేశం అలనాడు ఐరాస తీర్మాన ఫలితంగా రూపుదిద్దుకుంది. సరిహద్దు పోరాటాలవల్ల కలిగిన ఆటుపోట్లను సమర్థంగా ఎదుర్కొంటూ వచ్చింది. వ్యవసాయరంగంలో ఆధునిక పద్ధతులను అనుసరించి, శాస్త్ర పరిజ్ఞాన ఉన్నతి అందుకుంది. సామాజిక సంక్షేమ సాధనలోనూ ముందంజలో ఉంది. జైరూసలేమ్‌లోని విశ్వవిద్యాలయం, హైఫా పరిసరాల్లో ఉన్న సాంకేతిక వ్యవస్థలు పేరెన్నిక వహించాయి. ప్రత్యేకించి వైద్య సహాయం అనేది ప్రభుత్వ, వృత్తి సంస్థల కీలక బాధ్యత. దేశ నిర్మాణ కృషిలో ప్రముఖ పాత్ర పోషించిన వీజ్‌మన్ ప్రధానంగా రసాయనికవేత్త. అటువంటి ప్రాధాన్యం నిండిన ఇజ్రాయెల్ ఈ విజ్ఞానవంతురాలి స్వస్థలం.

పుస్తకమే సమస్తం

యోనత్ అమ్మానాన్నా తొలి నుంచీ కష్టజీవులు. చిన్నపాటి పనులతో కుటుంబాన్ని పోషించుకునే వారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా, రోజువారీ అవసరాలు గడవడమే ఎంతో కష్టతరమైనా ఆమెకి మాత్రం బాల్యం నుంచే చదువంటే మక్కువ ఎక్కువ. ఇరుకిరుకు గదుల్లో ఉండాల్సి వచ్చినా, అక్కడే ఏదో ఒక మూల కూర్చుని పుస్తకాలు చదువుతుండేది. 'విద్యను మించిన ధనం' ఉండదని చిన్నప్పుడే అర్థం చేసుకుంది. కుటుంబీకులు కొంతకాలం తర్వాత జైరూసలేమ్ ప్రాంతానికి నివాసం మార్చారు. అక్కడా ఆమె చదువుతోనే స్నేహం చేస్తుండేది. నాలుగు పదుల వయసయినా నిండకుండానే తండ్రి శాశ్వతంగా కన్నుమూయడం యోనత్‌కు పిడిగు పాటుగా మారింది. అయినా బాధను దిగమింగుకుని, పుస్తక నేస్తాలతోనే సాంగత్యం కొనసాగించింది. ఇంకా కొన్నాళ్లకు టెల్ అవిల్ పరిసరాల్లోని ఉన్నత పాఠశాలలో చేరింది. మరి స్కూల్ ఫీజులు కట్టేదెలా? కన్నతల్లే ఆదుకుంది. బడిపిల్లలకు గణిత పాఠాలు చెప్పడం ద్వారా వచ్చిన కొద్దిపాటి డబ్బులే అందుకు ఆధారమయ్యాయి.

దేశ విదేశాల్లో...

మేరీ క్యూరీ పేరు విన్నారు కదా! ఆ శోధక, సాధకురాలే యోనత్ విద్యాసక్తికి ప్రేరకురాలు. రసాయన, భౌతికశాస్త్రాలు రెండింటిలోనూ తొలి నోబెల్ విజేత మేరీ క్యూరీ. ఫ్రెంచి శాస్త్రకారిణు లందరిలోనూ మణిదీపం. పారిస్, వార్సా ప్రాంతాల్లో ప్రయోగ సంస్థల వ్యవస్థాపకురాలు. అందుకే పోలెండ్ సైతం అప్పట్లో ఆమె పేరిట అంతర్జాతీయ రసాయన శాస్త్ర సంవత్సరాన్ని ప్రకటించింది. ఆ జీవితచరిత్రతో ప్రభావితురాలైన యోనత్, ఎంతగానో అంతర్మథనానికి లోనయ్యారు. అనంతరకాలంలో తాను తిరిగి జైరూసలేమ్ చేరడం, కళాశాల విద్యలో నిమగ్నం కావడం జరిగిపోయింది. అక్కడే రసాయనశాస్త్రంలో పట్టభద్రురాలయ్యారు. ఇంకొంత కాలానికే బయోకెమిస్ట్రీ పాఠ్యాంశంగా పీహెచ్‌డీ చేశారు. తదుపరి రోజుల్లో మెలాన్ వర్సిటీలో సేవలు. హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన విలియం ల్యాబ్‌రేటరీలో కూడా బాధ్యతలు నిర్వర్తించారు. తానే సొంతంగా ప్రయోగశాల స్థాపించి ఏళ్ల తరబడి పరిశోధనల పరంపర కొనసాగించారు. మార్పు చేర్పుల పర్యవ సానంగా నివాసం బెర్లిన్‌కు మారింది. అంతేకాదు, చికాగో విశ్వవిద్యాలయ అతిథి ఉపన్యాసకురాలిగా ఎంతో అనుభవం గడించారు. పనిలో పనిగా జర్మనీలోనే ప్రత్యేక సంస్థను నిర్వహించారు. దశాబ్దాల తరబడి కొనసాగిన ఆ సేవ అమూల్యం, అపురూపం, అపూర్వం. ఎక్కడ ఏ సంస్థను నెలకొల్పినా, ఎటు వంటి బాధ్యతలు వహించినా, సహాయక బాధ్యతలు నిర్వహించినా తనదంటూ ప్రత్యేక ముద్ర వేయగలిగారు. ప్రేరణ పొందడమే కాకుండా ఇవ్వడం కూడా ఆమెకు చాలా బాగా తెలుసు.

బహూకృతులన్నీ సొంతం

శాస్త్రం విజ్ఞానం- ఈ రెండింటి అంతస్సారాన్ని యోనత్ ఎంత గ్రహించారో అంతా గ్రహించారు. రసాయనాలతో పాటు ఇతర శాస్త్ర సంబంధ అంశాలనూ క్రోడీకరించి, అన్నింటికీ మూలాధారం సామాజిక పురోగమనమేనని చాటి చెప్పారు.

నీతికి దూరమైన అవినీతికి పాతరలైన ఏటికీ
యాతనలిన్ని శోధనలు యంత్రములున్ జ్వలితాగ్ని తంత్రముల్?
భీతిని ద్రోల, శాంతిమయ విశ్వమునేలగ నేడు శాస్త్ర సాం
కేతిక దేహచిత్రము లిఖింపుడు మానవతాముఖమ్ముతో (గరికిపాటి)

సింధువుకు ఆధారమైన బిందువును, దాని పుట్టుకను ఉదాహరించినప్పుడు...
ఓ దివ్యాత్మ విభూతి శక్తికణమా, యోగాత్మ సంకల్పమా?!
ఓ దుర్భాగ్ర నిశాత బుద్ధి మహిమా, హోమ ప్రభా ధూమమా!
నీ దైవాంశకు మొక్కి నిర్మలమనో నీరాజనంబిచ్చి, ఆ
పో దీర్ఘ ప్రతిభా చరిత్రను నవవ్యూహంబునన్ బల్కెదన్

అన్నట్లు యోనత్ తన ప్రతీ పరిశోధన అంశానికీ నేపథ్యాన్ని విశదీకరిస్తూ వచ్చారు. ప్రతిభా వ్యుత్పత్తులను సమరసంగా మేళవించిన ఫలితంగానే అమెరికాకు సంబంధించిన నేషనల్ అసెంబ్లీ ఆఫ్ సైన్స్ ప్రాతినిధ్యాన్ని అందుకు

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్



న్నారు. అదే దేశానికి చెందిన అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌లో కూడా ఆమె ఒక సభ్యురాలు. అంతేగాక, యూరోపియన్ మాలిక్యులర్ బయాలజీ సంస్థ పరంగానూ సభ్యత్వాన్ని పొందారామె. స్వదేశమైన ఇజ్రాయెల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హ్యూమనిటీస్ ప్రతినిధిగా అపార సేవాసహాయ సహకార సమన్వయాలు అందించారు. దాదాపు ప్రతీ సంవత్సరమూ వరస వెంబడి పురస్కారాలను సొంతం చేసుకున్నారు. 2002లో హార్వే బహూకృతి; 2004, 2006 సంవత్సరాల్లో పతకాలు; అదే 2006లో మరి మూడు పురస్కృతులూ ఆమె కీర్తిమకుటానికి కాంతిరేఖలై ప్రభవించాయి.

వైజ్ఞానిక ఆవిష్కరణల దిశ

బయాలజీ, లైఫ్ సైన్సెస్‌లతో పాటు కెమిస్ట్రీ అంశాల్లో అనేక బహుమానాలు ఆమెను వరించాయి. ప్రధానంగా 2009వ సంవత్సరం యోనత్ జీవితరంగంలో కీలకమైనది. రసాయనశాస్త్రంలో నోబెల్ ప్రైజ్‌ను మరో ఇద్దరు శాస్త్రవేత్తలతో కలిసి స్వీకరించారు. ఆ ఇద్దరిలో ఒకరు భారతీయ మూలాలున్న వెంకటరామన్ రామకృష్ణన్. మరో ఆరేళ్లకు విశేష ప్రాముఖ్యమున్న మెడికల్ యూనివర్సిటీ వారి టైటిల్ సైతం ఆమె వశమైంది. పలు దేశాలకు జతగా యునైటెడ్ కింగ్‌డమ్, ఫిలిప్పైన్స్, ఫ్రాన్స్ వర్సిటీలు గౌరవ డాక్టరేట్ డిగ్రీలను ఆమెకు సగౌరవంగా ప్రదానం చేశాయి. పురస్కృతులు అందుకున్న ప్రతిసారీ యోనత్ కీలకంగా ప్రస్తావించింది పర్యావరణ పరిరక్షణ గురించి కూడా. వైజ్ఞానిక ఆవిష్కరణలు విస్తృతం కావాల్సిన అవసరాన్నీ నొక్కి చెప్పారామె. దీని నేపథ్యాన్ని అవలోకిస్తే, మరో హృద్యపద్యం మన మనోమందిరాన్ని పులకితం చేస్తుంది.

ఆదృజ్యోతి యనుగ్రహించె కలలే ఆవిష్కరింపంబడెన్
ఉదృత్కాంతులెసంగె లండనుపురిన్, న్యూయార్కులో రాత్రులన్
సదృోజాత సుధాస్రవంతులెడిసన్ జ్ఞానప్రభా వీచికల్
విద్యుద్దేవత వీధులందు వెలసెన్ విజ్ఞాన మర్పింపగన్

ఈ సారాంశాన్ని అవగతం చేసుకుని, భవితవ్యం వైపు చూపు సారిస్తే మరెందరో శాస్త్రకోవిదులు వరసలో నిలుస్తారు. వారి పరంపరలో, ఆ జ్ఞాపకాల క్రమంలో మహిళా శాస్త్రవేత్తలు ఇప్పటివారూ స్ఫురణకు వస్తూనే ఉంటారు. వారందరిలో ఒకరిగా ఉన్న యోనత్ రసాయనశాస్త్ర సాంకేతికతల పరంగా పేరెన్నిక పొందినవారు, భావి పరిశోధక యువతీ లోకానికి అన్ని విధాలా మార్గదర్శకులు, ఆదర్శ చరితురాలు. ★

'చరిత్ర నుంచి గుణపాఠం నేర్వాలి!'

హైదరాబాద్: 'స్వాతంత్ర్యం నా జన్మహక్కు' అని బాలగంగాధర తిలక్ 1914లోనే నినదించారని, అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నట్లు ప్రకటించలేదని అఖిల భారతీయ ఇతిహాస సంకలన యోజన సంఘటనా కార్యదర్శి డాక్టర్ బాలముకుంద్ పాండే అన్నారు. అనేకమంది సమరయోధుల పోరాటం ఫలితంగానే మనకు స్వరాజ్యం వచ్చిందని పేర్కొన్నారు.

ఇతిహాస సంకలన సమితి, తెలంగాణ ప్రాంత సాధారణ సభ సమావేశం జూన్ 8న హైదరాబాద్‌లోని కేశవ మెమోరియల్ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ బాలముకుంద్ పాండే హాజరై మాట్లాడారు. 'చరిత్ర' అంటే తరగతి గదులకు మాత్రమే పరిమితమైందనీ, 'ఇతిహాసం' అంటే సమాజానికి స్ఫూర్తిని అందజేస్తూ వర్తమాన, భవిష్యత్ కాలాలకు మార్గదర్శనం చేసేదని అన్నారు. గత చరిత్ర నుంచి గుణపాఠం నేర్చుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పాండేజీ భావించారు. విదేశీ పాలకులపై పోరాటం కొనసాగించిన వివిధ రాజవంశాల చరిత్రను లిఖించే పని ప్రారంభమైందని తెలిపారు. తెలంగాణలో ప్రతి జిల్లాలో 'చరిత్ర దినోత్సవం' కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా స్థానిక చరిత్రను లిఖించే పనిని ప్రారంభించాలని పిలుపునిచ్చారు. 'నవయుగభారతి' సంపాదకులు రాంపల్లి మల్లికార్జునరావు మాట్లాడుతూ కాకతీయ సామ్రాజ్యం, ఆ తరువాత విజయనగర సామ్రాజ్యం, అనంతరం హైందవీ స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ సుపరిపాలను అందించారని పేర్కొన్నారు. ఇతిహాస సంకలన సమితి కార్యాధ్యక్షులు ప్రొఫెసర్ మనోహరరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సమితి ప్రధాన కార్యదర్శి ఎం. వీరేందర్, కార్యదర్శులు డా. అరవింద కుమార్, అనురాధా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 'ఇతిహాస సమాచార్' త్రైమాసిక పత్రిక తాజా సంచికను ఆవిష్కరించారు. ★

ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలి!

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులు, పాఠశాలల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. గతంలో ఒకటో తేదీనే ఉపాధ్యాయులకు జీతాలు వచ్చేవి. కానీ ప్రస్తుతం ఎప్పుడు వస్తాయో కూడా తెలినీ పరిస్థితి నెలకొంది. ఇక ఉపాధ్యాయులకు ప్రమోషన్స్, బదిలీల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ప్రభుత్వ పాఠశాలల్లో వర్కర్స్ లేనికారణంగా అవి పరిశుభ్రంగా ఉండటం లేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడులకు తమ పిల్లల్ని పంపడం లేదు. 'మన ఊరు-మనబడి' కార్యక్రమం ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం.. పాఠశాలల పరిశుభ్రతపై ఎందుకు దృష్టిపెట్టడం లేదో తెలీడం లేదు. ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగైతే పేదవాడికి నాణ్యమైన విద్య అందని ద్రాక్షే అవుతుంది. అందువలన ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి పాఠశాలకు ఒక వర్కర్‌ను నియమించాలి.

- తీకుళ్ల సాయిరెడ్డి, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, టీయూపీఎస్.

ప్రభుత్వాలు అంటే ప్రజాసంక్షేమానికి వారధులు. పాలకులు వాటికి ప్రతినిధులు. అయితే, తెలంగాణలో మాత్రం ఈ నిర్వచనం మారిపోయింది. సంక్షేమం, పథకాలు, పాలనతో పాటు మరో అంశం కూడా వచ్చి చేరింది. అదే రియల్ ఎస్టేట్. సర్కారు భూములు ఎక్కడున్నా ప్రభుత్వం యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తోంది. వేలం వేసి మరీ ప్రభుత్వ ఖజానాను నింపేస్తోంది. దీంతో భవిష్యత్తు అవసరాలు అనే అంశం వచ్చేసరికి అంతా శూన్యంగా మారిపోయే ప్రమాదం దాపురించింది. ప్రభుత్వం విలువైన భూములను వేలం వేసే ప్రక్రియ మొదలు పెట్టాక రాజధాని ప్రాంతంలో సర్కారు భూమి కావాలంటే భూతద్దం వేసి వెతకాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక, ఇప్పుడు రాజధాని ప్రాంతం పరిధి దాటి హైదరాబాద్ నీటి అవసరాల కోసం రూపొందించిన 111 జీవో పరిధిలోని భూములకు రెక్కలొస్తున్నాయి. అందనంత దూరం ఎగిరిపోతున్నాయి.

సర్కారు

రాష్ట్రంలో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రభుత్వ ప్రాజెక్టులతో పరోక్షంగా అనుసంధానమైపోయిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా సరే అంగుళం భూమి ధర పెరగాలన్నా, తగ్గాలన్నా అంతా సర్కారీ పెద్దల, అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే సాగుతోందంటున్నారు. వారి నియంత్రణలోనే అంతా జరుగుతోందంటున్నారు. ఆయా ప్రాంతాల్లోని భూములను తమ అధీనంలోకి తీసుకోవడం, తర్వాత వాటి విలువ పెరిగే విధంగా నిర్ణయాలను తీసుకోవడం, ఆ భూములకు సంబంధించిన వివాదాలేవైనా ఉంటే వాటిని సాకుగా చూపి కొంతమేర స్వాధీనం చేసుకోవడం సర్వసాధారణంగా మారిందన్న విమర్శలున్నాయి.

ఈ తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని విలువైన భూములన్నీ ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నేతల చేతుల్లోకి వెళ్లాయి. అప్పటివరకు సాధారణ స్థాయిలోనే ఉన్న భూముల ధరలు ఆ తర్వాత అమాంతం పెరిగిపోయాయి. భూముల ధరలు పెరిగే చోట బినామీలతో, కుదరకపోతే తమ వారితో కొనిపించడం లేదా ముందే భూములు కొనిపించి, ఆపై వాటి ధరలు పెరిగేలా నిర్ణయాలు తీసుకోవడం, లేదా రియల్ వ్యాపారులకు లబ్ధి చేకూర్చే నిర్ణయాలు తీసుకుని, అందుకు బదులుగా కొంత భూమిని వారి నుంచి తీసుకోవడం వంటివి జరుగుతున్నాయి. ఉదాహరణకు, హైదరాబాద్ నగరంతో పాటు, ఐటీ కంపెనీల కారణంగా అభివృద్ధి చెందిన చుట్టుపక్కల ప్రాంతాలు నానక్‌రాం గూడ, మణికొండ, పుప్పాలగూడ, నార్సింగ్, కోకాపేట వంటిచోట్ల 100 అడుగుల రోడ్డు ఉంటేనే భారీ భవంతులు, ఆకాశహర్మ్యాలు కట్టేందుకు అనుమతిస్తారు. అక్కడ 100 అడుగుల రోడ్డుకు అనుమతి రావడం అంత కష్టమేమీ కాదు. ప్రభుత్వంలోని కొంతమంది పెద్దలకు ఆ భూమిలో అర ఎకరం నుంచి ఎకరం మేర జాగా ఇస్తే చాలు. రోడ్డు మంజూరైపోతుంది. ఆపై ఆకాశహర్మ్యాలు కట్టుకుని సామాన్యులకు భారీ ధరలకు ఆయా ఫ్లాట్లను అంటగట్టొచ్చు. కొంతమంది పెద్దలైతే.. భూములు కాకుండా, సదరు ఆకాశహర్మ్యాల్లోని కొన్ని ఫ్లాట్లు డిమాండ్ చేసి మరీ తీసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఐటీ కారిడార్ ప్రాంతంగా పేరొందిన హైదరాబాద్‌కు పశ్చిమ ప్రాంతంలో ప్రభుత్వం ఇటీవలే కొంత మంది బడా రియల్ ఎస్టేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చేందుకు ప్రజాప్రయోజనాల పేరుతో ఇలా వంద అడుగుల రోడ్డు నిర్మాణానికి అనుమతు లిచ్చింది. ఈ రోడ్డు నిర్మాణంతో ఆ ప్రాంతంలోని రియల్టర్లకు భారీ ఎత్తున ప్రయోజనం కలుగుతోంది. నిజానికి అక్కడ 100 అడుగుల రోడ్డు వేయాలన్న ప్రతిపాదనలు గతంలో లేవు. కానీ రియల్ ఎస్టేట్ బూమ్ కోసమే ఆ రోడ్డును నిర్మిస్తున్నట్టు తెలుస్తోంది.

ఇక, భూముల ధరలు అసహజంగా పెరిగిపోయే ఈ దందాలో ప్రధానంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రియల్ ఎస్టేట్ సంస్థలు, రాజకీయ నేతలు, పారిశ్రామికవేత్తలు, సినీరంగ ప్రముఖులదే కీలకపాత్రగా చెప్పుకుంటున్నారు. వీరు ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై దృష్టి సారిస్తారు. ఆ భూములకు చుట్టూ ఉండే భూములను రైతుల నుంచి చాలా తక్కువ ధరకే కొనుగోలు చేస్తారు. భూములన్నీ వారి చేతుల్లోకి మారాక ఆ భూముల ధరలు అమాంతంగా పెంచేస్తారు. అప్పటికి పరిస్థితులు వారికి అనుకూలంగా లేకపోతే, అక్కడ భారీగా పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు, ఫార్మా కంపెనీలు, రింగురోడ్డు వంటివి వస్తాయని ప్రభుత్వ పెద్దల ద్వారా ప్రకటనలు చేయిస్తారు. ఉదాహరణకు.. హైదరాబాద్ శేరిలింగంపల్లి సమీపంలోని వట్టినాగులపల్లి పరిధిలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. రాష్ట్రంలోనే పేరొందిన కొన్ని నిర్మాణ సంస్థలు కొంతకాలం కిందట అక్కడ తక్కువ ధరకే వందల ఎకరాలు భూములు కొనుగోలు చేశాయి. ఆ తర్వాత.. శేరిలింగంపల్లి, శంకర్‌పల్లి, పటాన్‌చెరు మండలాల పరిధిలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను ప్రభుత్వం వేల సంఖ్యలో నిర్మించింది. వాటి నిర్మాణం పూర్తయి దాదాపు మూడేళ్లవుతున్నా, లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. అది వేరే విషయం. కానీ.. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూములు కొనేసిన ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థలు ఈ ప్రభుత్వ నిర్మాణాలను చూపి ఆకాశహర్మ్యాలు, అపార్ట్‌మెంట్లు భారీ సంఖ్యలో నిర్మిస్తున్నాయి.

శివారు ప్రాంతాలనూ వదలని వైనం

హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు అపార్ట్‌మెంట్లు.. ఆరు ఫ్లాట్లు మాదిరిగా డెవలప్ కావడంతో రాజధాని శివారు ప్రాంతాలపై సర్కారు దృష్టి సారించిందన్న ఆరోపణలున్నాయి. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న మొయినాబాద్, శంకర్‌పల్లి, చేవెళ్ల, గండిపేట, శంషాబాద్, షాద్‌నగర్, షాబాద్ మండలాల్లోని 84 గ్రామాలు 111 జీవో పరిధిలో ఉండడంతో ఇటీవలి దాకా అక్కడి భూములకు పెద్దగా ధరలు పలకలేదు. అక్కడ భూముల తక్కువ ధరకే వస్తుండడంతో సాధారణ రేట్లకే రాజకీయ నేతలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణాలు చేపట్టే సంస్థలు, సినీ ప్రముఖులు పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేశారు. క్యారెక్టర్ ఆర్టిస్టు నుంచి కమెడియన్ వరకూ, విలన్ పాత్రధారుల నుంచి హీరోల దాకా అక్కడ భూములు కొనుగోలు చేసిన వారి జాబితాలో ఉన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ తదితర ఉన్నతాధికారులకూ అక్కడ భూములున్నాయి. 111

'రియల్' వ్యాపారం

సుజాత గోపగోని, 6302164068

జీవో పరిధిలో ఉన్న గ్రామాల్లో దాదాపు 1.32 లక్షల ఎకరాల భూమి ఉండగా.. అందులో గ్రామకంఠం, ప్రభుత్వ భూములు, చిన్న, సన్న కారు రైతుల భూములు పోను, దాదాపు 70 వేల ఎకరాలు ఇలా పెద్దోళ్ల చేతుల్లోనే ఉన్నాయని అంచనా. 111 జీవో ఎత్తివేతపై ముందస్తు సమాచారం ఉన్న కొంత మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అక్కడ వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారు. అధికార, ప్రతిపక్షాలకు చెందిన ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్సీకి ఆ ప్రాంతంలో పెద్దఎత్తున భూములున్నాయి. గత ఏడాది ఒక ఎంపీ అక్కడ వందల ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ ఏడాదిలోను అధికార పార్టీకి చెందిన కొందరు ప్రజా ప్రతినిధులు పదుల ఎకరాల నుంచి వందల ఎకరాలు కొన్నారు. 111 జీవో ఎత్తివేతపై దాదాపు రెండేళ్ల క్రితమే వీరికి సమాచారం ఉన్నట్టు తెలుస్తోంది.

ట్రిపుల్ ఆర్ చుట్టూ రియల్ ఎస్టేట్ ఉచ్చు

మరోవైపు అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాల పరిసరాలను కూడా రాజకీయ నాయకులు వదిలిపెట్టడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బూమ్ రీజనల్ రింగ్ రోడ్డు చుట్టూ తిరుగుతోంది. త్వరలోనే ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు రెండు సంవత్సరాల కిందటే ప్రకటించాయి. ట్రిపుల్ ఆర్ (రీజినల్ రింగ్ రోడ్)ను మంజూరు చేయాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 ఆగస్టు 29న కేంద్ర మంత్రికి లేఖ రాశారు. అప్పటి నుంచి ఈ రోడ్డుకు ఇరువైపులా సంగారెడ్డి, మెదక్, తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్, కంది, శంకర్‌పల్లి, చేవెళ్ల, నవాబుపేట, షాబాద్, షాద్‌నగర్, అమన్‌గల్, కందుకూరు తదితర మండలాల పరిధిలోని వేల ఎకరాల భూములను బహుళ జాతి నిర్మాణ సంస్థలు కొనుగోలు చేశాయి. వీటితో పాటు రాజకీయ నేతలు కూడా సాధారణ రేట్లకు పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేశారు. ప్రస్తుతం ఆ భూములు కోట్లలో ధర పలుకుతున్నాయి. వీరి దందాలతో భూముల ధరలు చుక్కలనంటుతుండడంతో సామాన్యుడు జానెడు జాగా కూడా కొనలేక సతమతమవుతున్నాడు.

ఫార్మాసిటీ ప్రకటనకు ముందే పోటెత్తిన కొనుగోళ్లు

ఇటువైపు చూస్తే, రంగారెడ్డి జిల్లా పరిధిలోకి వచ్చే కందుకూరు, యాచారం, కడ్తాల్ మండలాల్లో 2016-17 ప్రాంతంలో దాదాపు 19 వేల ఎకరాల్లో ఫార్మాసిటీ నిర్మాణానికి భూసేకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాదాపు 14 వేల ఎకరాల వరకు భూమిని సేకరించింది. అయితే.. అంతకు ముందే ఓ మాజీ ఎమ్మెల్యే మరో ఇద్దరు కలిసి అక్కడ ఎకరా రూ.1.5 లక్షల చొప్పున 250 ఎకరాలు కొనుగోలు చేశారు. ఫార్మా సిటీ నిర్మాణం కోసం భూ సేకరణ సమయంలో వారు ఆ 250 ఎకరాలనూ ప్రభుత్వానికి అప్పగించారు. ఎకరాకు దాదాపు రూ.9 లక్షల వరకూ పరిహారం కింద తీసుకున్నారు. అలాగే.. ఈ ఫార్మా సిటీ నిర్మాణం చేపట్టక ముందే కొన్ని నిర్మాణ సంస్థలు కడ్తాల్, మక్తమాదారం, తాక్రాజ్‌గూడ గ్రామాల పరిధిలో వేల ఎకరాలు కొనుగోలు చేశాయి. వాటిలో విల్లాలు నిర్మించి విక్రయిస్తూ కోట్లాది రూపాయలు గడించాయి.

యాదాద్రిలో పడిపోయిన డిమాండ్

తెలంగాణ ఆధ్యాత్మిక భాండాగారం యాదాద్రి చుట్టూ కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం నిర్మాణం పేరుతో గత మూడేళ్లుగా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బాగా పుంజుకుంది. ఆలయ నిర్మాణం పనులు మొదలు పెట్టక ముందే అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక నేతలు పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేశారు. ఒక ఎమ్మెల్సీ కొంత మంది నాయకులతో కలిసి అక్కడ 1000 ఎకరాలకు పైగా భూములు కొన్నారు.

ఆలయ నిర్మాణం పూర్తయితే పెద్ద ఎత్తున భక్తులు, యాత్రికులు వస్తారని, ఆ ప్రాంతం అంతా మరో తిరుపతిగా మారుతుందని ఊదరగొట్టారు. దీంతో అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం కొంతకాలం పాటు ఆకాశానికి నిచ్చెనలు వేసేలా సాగింది. అదే అదనుగా రియల్టర్లు అవసరాలకు మించి లే అవుట్లు వేశారు. దీంతో, కొనేవాళ్లు తక్కువై వ్యాపారం ఢమాల్ అంది. దాదాపు ఏడాదిన్నర కిందట అక్కడ గజం విలువ రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు పలికితే ఇప్పుడు నేల చూపులు చూస్తున్నాయి. ప్రభుత్వ పెద్దలు తల్చుకుంటే... ఆ భూములు నగరానికి దూరంగా ఉన్నా, సాధారణ ప్రజలకు ప్రయోజనం లేకపోయినా, సాగుకు ఆమోదయోగ్యం కాకపోయినా ఆయా ప్రాంతాల్లో రియల్ బూమ్ సృష్టించి, సొమ్ములు దండుకుని మాయమైపోతారనడానికి నిదర్శనం ఈ ఉదాహరణ. అక్కడ ఏడాదిన్నర క్రితం భూములు కొన్న వాళ్లు, కొన్న ధరకన్నా తక్కువకు అమ్ము దామన్నా కొనడానికి ఎవరూ ముందుకు రావట్లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రియల్ ఎస్టేట్ దందా సాగిస్తున్న వాళ్లేమో మరింతగా సంపాదిస్తున్నారు. సామాన్యులు మాత్రం ఎప్పటిలాగే బిత్తరపోతున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

తెలంగాణ ఆధ్యాత్మిక భాండాగారం యాదాద్రి చుట్టూ కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం నిర్మాణం పేరుతో గత మూడేళ్లుగా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్‌ఎస్టేట్ బాగా పుంజుకుంది. ఆలయ నిర్మాణం పనులు మొదలు పెట్టక ముందే అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక నేతలు పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేశారు.

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంపై భారతీయ జనతా పార్టీ విమర్శలు గుప్పించింది. శ్రీకాళహస్తిని వేదికగా చేసుకుని పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, విశాఖను వేదికగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వైసీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. నాలుగేళ్ల వైసీపీ పాలన పూర్తిగా 'అవినీతిమయమై పోయింది. ఆ పార్టీ నాయకులు ప్రకృతి వనరులను యథేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం ధరలు, పన్నులు పెంచి సామాన్యులపై ఆర్థిక భారం మోపింది. సమస్యలు పరిష్కరించడంలేదు. అభివృద్ధి కార్యక్రమాలను పట్టించుకోవడం లేదు. అప్రజాస్వామిక విధానాలతో ప్రజలు ఇబ్బందిపెడుతోంది. రాజ్యహింసతో సమాజంలో శాంతిభద్రతలు క్షీణించాయి' అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, అధికారం పోయే రోజు ఆసన్నమైందని హెచ్చరించారు. 2024 ఎన్నికల్లో వైసీపీని గద్దె దించాలని ప్రజలు కోరుకుంటున్నారని, బీజేపీని ఆశీర్వదించనున్నారని పేర్కొన్నారు.



జగన్ పాలనంతా స్కాము

వైసీపీ పాలన అవినీతిమయమైపోయిందని, రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందని, అన్నదాతల ఆత్మహత్యలు ఆపలేని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సిగ్గుపడాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా వ్యాఖ్యానించారు. జగన్ పాలనలో అవినీతి, కుంభకోణాలు తప్ప ఎలాంటి అభివృద్ధి లేదని తెలిపారు. ప్రధానిగా నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల పాలన విజయోత్సవాల సందర్భంగా విశాఖలో జూన్ 11న జరిగిన 'మహాజన సంపర్క్' బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ, ముఖ్య మంత్రి తీరును దుయ్యబట్టారు. కేంద్రం ఇస్తున్న ఇళ్లకు జగన్ తన పేరు పెట్టుకున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఇస్తున్న ఉచిత బియ్యం పథకానికి కూడా జగన్ ఫొటోనా? అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక విశాఖ అరాచకశక్తులకు అడ్డాగా మారిందని, నగరంలో అధికారపార్టీ నేతల కనుసన్నల్లో భూమాఫియా, మైనింగ్ మాఫియా చెలరేగుతోందని అన్నారు. రాష్ట్రం మైనింగ్, మాఫియా, గంజాయికి చిరునామాగా మారిందని ధ్వజమెత్తారు.

వేల్లూరు జయప్రకాష్ నారాయణ
ఛైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు,
కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ

రైతులకు ఏటా రూ.6 వేలు సాయం అందిస్తున్నామని, అయిత కేంద్రం ఇచ్చే ఆ సహాయాన్ని జగన్ తన ఘనతగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. కరోనా మొదలైనప్పటినుంచి ప్రతి పేద వ్యక్తికి 5 కిలోల చొప్పున ఉచిత బియ్యం ఇస్తున్నామని, దేశవ్యాప్తంగా 230 కోట్ల కొవిడ్ వాక్సిన్ ఉచితంగా అందించామని వివరించారు. 2009 నుంచి 2014 వరకు యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి రూ.78 వేల కోట్లు ఇవ్వగా, 2014-2019 మధ్య కాలంలో బీజేపీ ప్రభుత్వం రూ. 2,70,000 కోట్లు ఇచ్చిందని తెలిపారు. ఈ తొమ్మిదేళ్లలో కేంద్రం ఇచ్చిన సుమారు రూ.5 లక్షల కోట్లు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చిన నిధుల మేర రాష్ట్రంలో అభివృద్ధి కనిపిస్తోందా? అని ప్రశ్నించారు.

బీజేపీ అధికారంలోకి వచ్చేటప్పటికీ 4 వేల కిలోమీటర్ల జాతీయరహదారులు ఉంటే, అది ఇప్పుడు 11వేల కిలోమీటర్లకు పెరిగిందని అమిత్ షా చెప్పారు. జాతీయ రహదారుల కోసం కేంద్రం రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రధాని మోదీ. సికింద్రాబాద్- విశాఖపట్నం, సికింద్రాబాద్-తిరుపతికి వందేభారత్ రైళ్లు ఇచ్చారని, విశాఖ రైల్వే స్టేషన్‌నురూ. 450కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అమరావతి, విశాఖ, కాకినాడ, తిరుపతిని స్మార్ట్ సిటీలు చేస్తున్నామని అమిత్ షా ప్రకటించారు. 70 కోట్ల మంది పేదలకు అనేక పథకాలు అమలు చేశామని తెలిపారు. యూపీఏ పాలనలో రూ.12 లక్షలకోట్ల అవినీతి జరిగిందని, మోదీ ఇన్నేళ్ల పాలనలో ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని చెప్పారు.

భారత్ ప్రతిష్ట పెరిగింది

ప్రధానిగా నరేంద్రమోదీ ప్రపంచ దేశాలలో భారత ప్రతిష్టను పెంచారని, ఆయన నాయ కత్వంలో దేశ రక్షణ వ్యవస్థ బలోపేతం అయిందని అమిత్ షా గుర్తు చేశారు. పుల్వామా దాడి ఘటన జరిగిన 10 రోజుల్లోనే పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పామని, చొర బాట్లను సర్జికల్ స్ట్రైక్‌తో ఎదుర్కొన్నామని తెలిపారు. మోదీ 300 సీట్లతో మరోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమని, ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ 20 లోక్‌సభ స్థానాలను గెలవాలని ఆయన అన్నారు.

వైసీపీ స్కాముల నిలయం: నడ్డా

దేశంలో అత్యంత అవినీతి ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలోని ఆంధ్రప్రదేశేనని బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా

ల మయం..

ఆరోపించారు. శ్రీకాళహస్తిలో జూన్ 10న జరిగిన 'మహాజన సంపర్క్'((బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ, ఏపీని అవినీతి రాష్ట్రంగా చెప్పుకోవచ్చని, ల్యాండ్, ఇసుక, మద్యం, విద్య, వైద్యం అన్ని రంగాల్లో ఈ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని ధ్వజమెత్తారు. మద్యంతో వచ్చే ఆదాయంతోనే ప్రభుత్వం నడుస్తోందంటే జగన్ దిగజారుడు పాలనకు ఇంత కన్నా ఏమి నిదర్శనం కావాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ప్రజలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు.

అమరావతి నిధులెక్కడ?

రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధాని అంటూ బీజేపీ ప్రభుత్వం స్పష్టం చేయడమే కాకుండా నిధులు కూడా మంజూరు చేసిందని, అయితే అమరావతిలో ఎక్కడా అభివృద్ధి జాడ లేదని నడ్డా అన్నారు. అసలు రాజధానే లేకుండా నాలుగేళ్లు పాలన సాగించారంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రాల అభ్యున్నతి కోరి కేంద్రం నిధులు మంజూరు చేస్తుంటే జగన్ సర్కార్ మాత్రం వాటిని దారి మళ్లించి దోచుకుంటోందని ఆరోపించారు. ఈ అవినీతి కార్యకలాపాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, నిర్ణయాత్మక మైన ప్రతిపక్ష పాత్ర పోషించి ఎండగడుతుందని స్పష్టం చేశారు. తిరుపతి రైల్వేస్టేషన్‌ను రూ.300 కోట్లతో ఆధునీకరిస్తున్నట్లు నడ్డా చెప్పారు. ఏర్పేడు వద్ద రూ.1,400 కోట్లతో ఐఐటీ, ఐజర్ సంస్థలు త్వరలోనే ప్రారంభానికి సోచుకోనున్నాయని అన్నారు.

మోదీ నేతృత్వంలో పురోగమనం

నరేంద్ర మోదీ పాలనలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందని, ఆర్థికంగా పదో స్థానంలో ఉన్న భారత్ మోదీ హయాంలో 7.6 శాతం వృద్ధి రేటుతో ఐదో స్థానానికి ఎగబాకిందని నడ్డా చెప్పారు. మొబైల్ ఫోన్ల తయారీ, ఎగుమతుల్లో స్థానం లేని భారత్ నేడు 97 శాతం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని, ఆపిల్ ఫోన్ల తయారీ నేడు దేశంలోనే జరుగుతుండటం ఇందుకు తార్కాణమన్నారు. 'దేశ పేదరికం స్థాయి 22.3 శాతం నుంచి 2.1 శాతానికి పడిపోయింది. దేశంలో అత్యంత పేదరికం కింద జీవిస్తున్నవారు కేవలం ఒక శాతం మాత్రమే. కొవిడ్-19 కాలంలో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు అండగా నిలిచింది. 80 కోట్ల మందికి పీఎం గరీబ్ అన్న యోజన ద్వారా ఉచితంగా బియ్యం, పప్పులు, ఉప్పు సరఫరా చేసింది' అని గుర్తు చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మూడు కోట్ల ఇళ్లు నిర్మించి పేదల సొంత ఇంటి కలను నిజం చేసిందని కొనియాడారు. జన్‌ధన్ పథకం ద్వారా 50 కోట్ల మంది ఖాతాల్లోకి నేరుగా నగదు జమ అవుతోందన్నారు.

ప్రాంతీయ పార్టీలతో ప్రయోజనం లేదన్న కిరణ్‌కుమార్‌రెడ్డి

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నాయకుడు కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, దేశానికి ప్రాంతీయ పార్టీలతో ప్రయోజనం లేదని, ప్రజా జీవితంలో ఉండాలంటే జాతీయ పార్టీ అనుకూల మనే భావనతో తాను బీజేపీలో చేరానన్నారు. ప్రాంతీయ పార్టీలు రాష్ట్ర నిధులతో తమ ఖజానా నింపుకుంటున్నాయని, వీటితో రాష్ట్రానికి ఏ ప్రయోజనం లేదని తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చిత్తూరు జిల్లాలో ప్రతి కుగ్రామానికీ నీరు ఇచ్చేలా రూ.7400 కోట్లతో ప్రాజెక్టు కేటాయించానని, అయితే విభజన తర్వాత సొంత జిల్లాకు చెందిన చంద్రబాబే దాన్ని అడ్డుకున్నారని ఆరోపించారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ఇప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పార్టీల ప్రభుత్వాలు అవసరమా? అని ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. తిరుమల కొండ కింద అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కోసం భూమి కేటాయించామని, రూ.120కోట్లు భరించేందుకు బీసీసీఐ, ఏసీఏ ముందుకొచ్చాయని తెలిపారు. అయినా చిన్న భూమి సమస్యతో దాన్ని రద్దుచేశారన్నారు. హైటెక్స్ తరహాలో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ పెడతా మంటే దాన్నీ అడుకున్నారని కిరణ్‌కుమార్ రెడ్డి ఆ రెండు పార్టీలను, ప్రభుత్వాలను తప్పుపట్టారు.

తాను సీఎంగా ఉన్నప్పుడు విశాఖ ఉక్కు కర్మాగారానికి బయ్యారం గనులు ఇవ్వజూపామని, అయితే అది పెల్లెట్ల తయారీకే ఉపయోగపడుతుందని, ఓబుళాపురం కావాలని వారు అడిగారని, అది కోర్టు కేసుల్లో ఉండటంతో ఇవ్వలేకపోయామని కిరణకుమార్ వివరించారు. దక్షిణాదిలోనూ బీజేపీ పుంజుకుంటోందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. మోదీ ప్రభుత్వం ఇప్పటికే అవినీతిపరుల్ని ఏరిపారేస్తోందని చెప్పారు.

అప్పుల కుప్పగా ఏపీ

నరేంద్రమోదీ ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతూ ముందుకు దూసుకుపోతుంటే దానికి భిన్నంగా వైసీపీ ప్రభుత్వం వెనుకకు నడుస్తోందని రెండు సభల్లోను మాట్లాడిన బీజేపీ నేతలు అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోక, సంక్షేమం పేరుతో నగదును పంచుతూ ఓట్ల కోనుగోలు కార్యక్రమం చేపట్టారని, నిధులు సరిపోక అప్పులు చేస్తూ, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని దుయ్యబట్టారు.

కేంద్రం ఇచ్చిన నిధులను వైసీపీ సర్కారు దుర్వినియోగం చేస్తోందని, అన్ని రంగాల్లో అవినీతి పెరిగిపోయిందని, చివరికి జీతాలు ఇవ్వలేని స్థితికి ప్రభుత్వం చేరడం సిగ్గుచేటన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు క్లియర్ చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 25లక్షల ఇళ్లను కేంద్రం ఇస్తే, వైసీపీ ప్రభుత్వం ఎన్ని పూర్తి చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారం కోసం అన్నివర్గాలకు హామీలిచ్చేసి తీరా గెలిచాక వాటిని చెత్తబుట్టలో వేశారని విమర్శించారు. మద్యం విక్రయాల పేరుతో ప్రభుత్వం చేసే వ్యవహారం అధికార పార్టీ నాయకుల జేబులు నింపుతోందని ఆరోపించారు. రాజధాని కోసం అమరావతి ప్రాంత రైతులు 26వేల ఎకరాలు ఇస్తే, వారిని జగన్ దగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఊపుతెచ్చిన సభలు

బీజేపీ అగ్రనేతల పర్యటనలతో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం వచ్చింది. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయమే ఉండటంతో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. ఈ దశలో బీజేపీ కూడా ఛార్జిషీట్ల పేరుతో చేపట్టిన కార్యక్రమం ఈ నెలాఖరు వరకు కొనసాగుతుండగా, ఈ నెలలో పార్టీకి చెందిన ఎంపీలు, కేంద్రమంత్రులు రాష్ట్రంలో పర్యటించి మోదీ 9ఏళ్ల పాలనపై ప్రచారం చేస్తూ, వైసీపీ ప్రభుత్వ అవినీతిపాలనను ఎండగడుతున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని ఓడించి, కనీసం 20 పార్లమెంటు స్థానాలు దక్కేలా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయి. 'ఒక్క అవకాశం ఇవ్వండి. అభివృద్ధి ఏంటో చూపిస్తాం. దశాబ్దాలుగా వెనుకబడిఉన్న రాయలసీమ ప్రగతి పథంవైపు మళ్లిస్తాం"అన్న జేపీ నడ్డా వాక్కుల్ని గుర్తుచేసుకుంటూ కార్యకర్తలు ప్రజలను అభ్యర్థించనున్నారు. ★

సార్థకనామధేయుడు రామానుజుడు

రామాయణం అనగానే జగదభిరాముడైన శ్రీరాముని చరితమే గుర్తుకు వస్తుంది. అయితే ఆయనకు అడుగడుగునా అండగా నిలిచి, కర్తవ్యపాలనలో అన్నింటా తానే అయి సహకరించిన లక్ష్మణుడి పాత్రా తక్కువేమీ కాదు. అందుకే సీతారాములతోపాటుగా రాముని నిరంతరం తల్చుకునే హనుమంతుడు, సతతం అన్న వెన్నంటి ఉండే లక్ష్మణుడు యుగయుగాలుగా పూజలందుకుంటున్నారు.

రాముడు విష్ణుమూర్తి అవతారం అయితే లక్ష్మణుడు ఆదిశేషుని అవతారం. దశరథుని ఇంట కౌసల్యకు రాముడు. సుమిత్రకు లక్ష్మణుడు జన్మించారు. బాల్యం నుంచి రామలక్ష్మణులు ఒకరిని విడిచి ఒకరు ఉండేవారు కాదు. రాక్షస సంహారం కోసం విశ్వామిత్రుని వెంట వెళ్లినా, సీతాస్వయంవరంలో శివధనుస్సును చేపట్టినా రాముని వెంటే ఉన్నాడు లక్ష్మణుడు. స్వయంవరంలో సీతమ్మ రామునికి చేతిని అందిస్తే, ఆమె పినతండ్రి కుమార్తె ఊర్మిళను లక్ష్మణుడికి ఇచ్చి వివాహం చేశారు. అలా రామునికి లక్ష్మణుడు తమ్ముడే కాదు తోడల్లుడు కూడా!

చెప్పుడు మాటలు విన్న రాముని సవతి తల్లి కైకేయి, ఆయనను అడవులకు పంపే వరాన్ని దశరథుని నుంచి అందుకుంటుంది. తండ్రి మాటను జవదాటని కుమారుడుగా రాముడు, భర్తను అనుసరించే భార్యగా సీతాదేవి వనవాసానికి బయల్దేరతారు. తన సంసారాన్ని వదిలి లక్ష్మణుడు వారి వెంట సాగడం అసాధారణం. అడవులకు వెళ్లడమే కాదు, అక్కడ అన్నవదినలను నిరంతరం కాచుకుని ఉండేందుకు 14 ఏళ్ల పాటు నిద్రలేకుండా ఉండాలన్న వరాన్ని కోరుకుంటాడు లక్ష్మణుడు. అందుకోసం తన భార్య ఊర్మిళ ఆ 14 ఏళ్లపాటు లక్ష్మణుడి నిద్రను కూడా తానే అనుభవిస్తుంది. ఇక వనవాసంలో ఉన్న రాముని పట్ల మోహితురాలైన శూర్పణఖ ముక్కుని లక్ష్మణుడు ఖండించడంతో, రామరావణ యుద్ధానికి బీజం పడుతుంది. ఆ తరువాత లక్ష్మణుడు గీసిన గీత (లక్ష్మణరేఖ)ను జవదాటటం వల్లే సీతను రావణుడు అపహరించే అవకాశం చిక్కుతుంది. ఇలా

ఆధ్యాత్మికం

❋ 'మొక్క'బడి ❋

బహుళ ప్రయోజనాల మరుల 'మాతంగి'

నిత్యం చుట్టూ ప్రక్కల ఎన్నో మొక్కలను చూస్తూనే ఉంటాం. అయితే కొన్ని మొక్కలలోని హానికరమైన ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. అటువంటి మొక్కే మరుల మాతంగి మొక్క. ఈ మొక్కను మరుగు మందు చెట్టు అని కూడా పిలుస్తారు. దీని వల్ల కలిగే ప్రయోజనాలు గురించి తెలుసుకుందాం..!!

మరుల మాతంగి మొక్క ను పూర్వకాలం నుంచి ఆయుర్వేద

రామాయణంలో అడుగడుగునా లక్ష్మణుని పాత్ర కథను ముందుకు నడిపిస్తుంది.

రామరావణ యుద్ధంలోనూ లక్ష్మణుడిది ముఖ్యపాత్రే! అమిత పరాక్రమ వంతుడైన రావణకుమారుడు ఇంద్రజిత్తును సంహరించింది లక్ష్మణుడే. వారివురి మధ్య జరిగిన యుద్ధంలో లక్ష్మణుడు ప్రాణాపాయ స్థితిని చేరుకుంటాడు. అప్పుడు శ్రీరాముడు సీతాపహరణ సమయంలో కలిగిన దుఃఖాన్ని మించిన బాధను అనుభవిస్తాడు. తన సోదురుడి వంటి వారు చాలా అరుదని, అతడే లేకుంటే తాను జీవించి ఉండటం కూడా నిరర్థకమని అంటాడు. హనుమంతుడు అందించిన సంజీవనితో లక్ష్మణుని ప్రాణం నిలబడటంతో అమితానంద పడతాడు రాముడు.

రామున్ని అన్నలా కాక కన్నతండ్రికన్నా మిన్నగా భావిస్తాడు లక్ష్మణుడు. రావణ సంహారం, వనవాసం ముగిసి రామరాజ్యం మొదలైన తరువాత కూడా, లక్ష్మణుడు ఏమీ ఆశించక రాముని సేవకునిగానే ఉండిపోయాడు. అలాంటి ఒక సందర్భంలో రాముడు యమునితో ఏకాంతంగా సంభాషించాలనుకున్నారు. కాలజ్ఞానానికి సంబంధించిన ఆ చర్చని ఎవరూ భంగపరచరాదని, అలా చేసిన వారికి మరణదండన తప్పదని హెచ్చరించాడు రాముడు. ఆ బాధ్యతను నిర్వర్తించేందుకు స్వయంగా లక్ష్మణుని ద్వారంవద్ద నిలిపారు. ఇంతలో దుర్వాసమహర్షి రామదర్శనానికి రావడంతో లక్ష్మణుడికి ఎటూ పాలుపోలేదు. ఆ ముని ఆగ్రహం గురించి తెలిసినప్పటికీ, లోపలికి వెళ్లేందుకు ఎవరికీ అనుమతి లేదంటూ ఆయనను నివారించేందుకు ప్రయత్నించాడు. ఆ మాటలకు ఆగ్రహించిన దుర్వాసుడు, తనను లోపలికి అనుమతించక పోతే ఏకంగా అయోధ్యనే శపిస్తానంటాడు. దాంతో అయోధ్య బదులుగా తాను ఒక్కడే బలవ్వడం మేలు అనుకున్నాడు లక్ష్మణుడు. దుర్వాసులవారి రాకను తెలియ పరిచేందుకు లోపలికి వెళ్లడంతో అక్కడ చర్చలకు భంగం కలిగింది. అందుకు మరణదండన తప్పదన్న అన్నగారి మాటని నిలబెట్టేందుకు, సరయూ నదీతీరానికి వెళ్లి తన అవతారాన్ని సమాప్తి చేసుకున్నాడు. నిరంతరం తన వెన్నంటి నిలిచి, తన ఆజ్ఞలను పాలించిన లక్ష్మణుడి రుణం ఎలాగైనా తీర్చుకోవాలనుకున్నాడట రాముడు. అందుకే శ్రీకృష్ణావతారంలో, లక్ష్మణుడు బలరామునిగా జన్మించగా, ఆయన ఆజ్ఞలను పాటిస్తూ, ఆయనను గౌరవించే తమ్ముడు కృష్ణునిగా రాముడు అవతరించాడు! ★

వైద్యంలో ఉపయోగిస్తున్నారు. ఈ మొక్కలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇది క్యాన్సర్, క్షయ, మలేరియా, తలనొప్పి కీళ్ల నొప్పులతో పోరాడే లక్షణాలను కలిగి ఉంది. ఈ మొక్క వేరు కషాయాన్ని నిద్రలేమికి చికిత్సగా వాడుతారు. ఈ వేరు నుండి తీసిన రసం థైరాయిడ్ గ్రంథి వాపును తగ్గిస్తుంది. దీని గింజల నుంచి తీసిన నూనెను నొప్పులకు వాడతారు. ఈ చెట్టు వేరు కషాయం తాగితే అధిక జ్వరం తగ్గుతుంది.

మరుల మాతంగి చెట్టు విషపూరితం. అందువలన వీటిని పశువులు కూడా తినవు. ఈ చెట్టు ఆకులు, విత్తనాలు కూడా విషమయం. ఈ విత్తనాలలో ఎక్కువ శాతం విషపదార్థం ఉంటుంది. వీటిలో గ్లైకోసైడ్, కార్బాక్స్ ఉంటాయి. వీటిని తినడం ప్రాణాపాయం. అందుకే ఈ మొక్క పెరిగిన వెంటనే పీకేస్తారు. ఈ మొక్కకు సంబంధించిన ఏమైనా రెమెడీస్ వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే చేయడం మంచిది.

కొన్ని ప్రాంతాలలో దీని విత్తనాలను వశీకరణ కి ఉపయోగిస్తారు. ఈ చెట్టు కాయలు పెనవేసుకొని ఉంటాయి. అంతే ప్రేమగా ఉండాలని చెట్టు కాయలు గింజలతో వశీకరణ చేస్తారు. దీని ఆకుల వల్ల దోమలు పారిపోతాయి. ★

జీవన గమ్యం

ఒక ఆదివారం ఉదయం, ఒక ధనవంతుడు తన బాల్కనీలో సూర్యరశ్మిని, కాఫీని ఆస్వాదిస్తూ కూర్చున్నాడు. బాల్కనీలో ఒక వైపు నుండి మరొక వైపు వెళుతున్న ఒక చిన్న చీమ దాని పరిమాణం కంటే అనేక రెట్లు పెద్దదైన ఆకును మోసుకెళ్లుతుంటుంది. ఆ వ్యక్తి గంటకు పైగా దానిని చూశాడు. చీమ తన ప్రయాణంలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటూ, ఆగి, దారి మళ్లించి గమ్యం వైపు వెళ్ళింది.

ఒకానొక సమయంలో ఆ చిన్నజీవికి నేలలో పగుళ్లు కనిపించాయి. కాసేపు ఆగి, విశ్లేషించి, ఆ తర్వాత పెద్ద ఆకును ఆ పగులుమీదఉంచి, ఆకుమీద నడిచి,అవతలి వైపుకు వెళ్లి, ఆకును తీసుకొని మళ్లీ తన ప్రయాణాన్ని కొనసాగించింది.

దేవుని సృష్టిలో చిన్న జీవులలో ఒకటైన చీమ తెలివితేటలకు ఆ వ్యక్తి ఆకర్షితుడయ్యాడు. ఈ సంఘటన అతనిని విస్మయ పరిచింది. సృష్టి అద్భుతం గురించి ఆలోచించేలా చేసింది. అది సృష్టికర్త గొప్పతనాన్ని చూపించింది. ఈ చిన్న జీవి పరిమాణం తక్కువగా ఉంది. కానీ విశ్లేషించడానికి, ఆలోచించడానికి, తర్కించడానికి, అన్వేషించడానికి, కనుగొనడానికి , అధిగమించడానికి మెదడును కలిగిఉంది. కొద్దిసేపటి తరువాత ఆ జీవి తన గమ్యాన్ని చేరుకున్నట్లు ఆ వ్యక్తి చూశాడు – అదే దాని భూగర్భ నివాసానికి ప్రవేశ ద్వారం ఉన్న నేలలో ఒక చిన్న రంధ్రం. ఈ సమయంలోనే చీమ లోపం ఆ వ్యక్తికి తెలియ వచ్చింది.

చీమ తాను జాగ్రత్తగా గమ్యస్థానానికి తీసుకు వచ్చిన పెద్ద ఆకును చిన్న రంధ్రంలోకి ఎలా తీసుకెళ్లగలదు..? దానికి అది సాధ్యం కాలేదు..! అందుకని ఆ చిన్న ప్రాణి ఎంతో శ్రమించి, మార్గమధ్యంలో అన్ని కష్టాలను అధిగమించి తెచ్చిన ఆ పెద్ద ఆకును వదిలేసి ఇంటికి (రంధ్రంలోకి) వెళ్లిపోయింది.

చీమ సవాళ్లతో కూడిన తన ప్రయాణాన్ని ప్రారంభించే ముందు ముగింపు గురించి ఆలోచించలేదు. చివరికి ఆ పెద్ద ఆకు దానికి భారంగా మారింది తప్ప ఉపయోగపడలేదు. ఆ జీవి తన గమ్యాన్ని చేరుకోవడానికి దానిని విడిచి పెట్టడం తప్ప వేరే మార్గం లేదు. ఆ రోజు ఆ వ్యక్తి గొప్ప పాఠం నేర్చుకున్నాడు.

మన జీవితాలకు సంబంధించిన సత్యం కూడా అదే. మనము మన కుటుంబం గురించి, ఉద్యోగం గురించి చింతిస్తాము, ఎక్కువ డబ్బు ఎలా సంపాదించాలి?ఎక్కడ నివసించాలి? ఎటువంటి వాహనం కొనాలి? ఎటువంటి దుస్తులు ధరించాలి? ఏ ఉపకరణాలను మేలైనవి కొనాలి? అని ఆలోచించి మన గమ్యం (సమాధి) చేరుకోగానే వీటన్నిటినీ వదిలేస్తాం.

మన జీవిత ప్రయాణంలో వాటిని కోల్పోతామనే భయంతో, ఎంతో శ్రద్ధతో మోస్తున్న భారాలు మాత్రమేనని, చివరికి అవి నిరుపయోగంగా పడి ఉంటాయని, వాటిని మనతో తీసుకెళ్లలేమని మాత్రం గ్రహించలేము!

అందుకే ఒకసారి ఆలోచించండి...!! ★

పది నిమిషాల తర్వాత టీ వచ్చింది. నిజంగా అద్భుతంగా వుంది.

"మీ ఆరోగ్యం ఎలా వుంది?"

ఆయన నవ్వాడు.

"మూడు పూట్లా షుగర్ టెస్ట్ చేసుకుంటున్నాను. అందులోనూ మనం తయారు చేసింది అదే కదా".

"కంట్రోల్‌లో వుందా సర్".

ఆయన అదోలా భుజాలు వూపాడు.

"థర్టీ యియర్స్ నుండి నాతోనే వుంది బుద్ధా... మధ్యలో అందరూ వెళ్లిపోయారు. నన్ను అంటి పెట్టుకుంది ఇదీ, రాజన్ మాత్రమే" అన్నాడాయన నిర్లిప్తంగా...

"మనం విజయవాడ వెళ్లిపోదాం రామకృష్ణ గారూ" అన్నాడు గోవింద్.

"అక్కడికా!" అన్నాడు.

"ఎంతయినా ఆ ప్రాంతాలన్నీ మీరు తిరిగారు. కొద్దిరోజులు నా దగ్గర వుంటే బాగుంటుంది".

"ఇక్కడ ఓ ఎగ్జయిల్‌లా బతుకుతున్నాను. నాతో రాజన్ వున్నాడు. మనం అప్పుడప్పుడు ఫోన్‌లో మాట్లాడుకుందాం బుద్ధా".

"అక్కడ మీరు వుంటారని ఎవరికీ తెలియదు. మీరు మన గెస్ట్ హౌస్‌లో వుంటారు. నేను అందుబాటులో వుంటాను. అలాగే మీ పక్కన రిత్విక్ వుంటాడు. మీ పనులు చూడటానికి రాజన్ మీతోనే వుంటాడు".

ఆయన ఆలోచిస్తున్నాడు.

కొద్దిసేపటి తర్వాత అడిగాడు.

"మనం ఈ రోజు బయలుదేరాలా?"

"మీరు ఎప్పుడంటే అప్పుడు సర్".

"నాకోసారి నెక్లెస్ రోడ్‌ని చూడాలనుంది" అన్నాడాయన.

"నేను ఆ ఏర్పాట్లు చూస్తాను" అన్నాడు బుద్ధ.

ఇద్దరూ హాల్లోకి వచ్చారు.

"రిత్విక్.... నువ్వు ఇక్కడ వుంటావా? నేను వారిని తీసుకుని బయటకి వెళ్లివస్తాను. అంతగా అయితే ఏదన్నా బుక్ చదువుకో... బయటకి వెళ్లి వస్తానంటే కారు ఎరేంజ్ చేస్తాను".

"వద్దుసార్. ఇక్కడ రాజన్ వుంటాడా?"

"ఊ ఉ...."

"మీరు వెళ్లిరండి సార్. నేను ఇక్కడ వుంటాను" అన్నాడు.

సరిగ్గా గంట తర్వాత ఆయన చేతి కర్రతో బయటకు వచ్చాడు. డ్రెస్ ఛేంజ్ చేసుకున్నాడు. షూస్ మెరుస్తున్నాయి. కోటు మరీ కొత్తది కాకపోయినా అదీ హుందాగా వుంది. టై కూడా కట్టుకున్నాడు. ఈ వయసులోనూ ఆయనకు తన బట్టల మీద వున్న ఇంట్రెస్ట్‌కి ముచ్చటగా వుంది.

"రాజన్... వంట చేయవలసిన అవసరం లేదు. నేను బయట నుండి ఆర్డర్ చేస్తాను" అన్నాడు గోవింద్.

అతను తలూపాడు.

ఎండివై రామమూర్తి స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

ఇద్దరూ కిందకు వెళ్తున్నప్పుడు రామకృష్ణ వెనక్కి తిరిగి చిన్నగా నవ్వి తలూపి వెళ్లాడు.

ఎందుకో సంతోషం కలిగింది రిత్విక్‌కి.

"తాతగారు" అనుకున్నాడు అప్రయత్నంగా.

రాజన్ వెళ్లి ఆ గదిని శుభ్రం చేసాడు. బెడ్ మీద చెదిరిన బెడ్‌షీట్‌ని సర్దాడు. దిండు గలీబుని మార్చాడు. రిత్విక్ దగ్గరకు వచ్చి "ఉల్లిపాయ పకోడి చేయమంటావా బాబూ...." అన్నాడు.

"మీరు వంట కూడా చేస్తారా?"

"నేను చేస్తేనే అయ్యగారికి నచ్చుతుంది".

"మీరు యిచ్చిన టీ చాలా బాగుంది".

"ఉల్లిపాయ పకోడి అంటే పెద్దయ్య గారికి చాలా ఇష్టం. ఇంతకు ముందు అతిథులు ఎవరు వచ్చినా నాతో చేయించేవారు. ఇప్పటికీ అలాంటివి తినవద్దని డాక్టర్లు చెబుతారు. అయినా ఆయన పట్టించుకోరు".

"మీది ఏ ఊరు రాజన్ గారూ?"

"రాయఘడ్" అనగానే ఆశ్చర్యంగా చూస్తూ...

"నిజమా... ఇంత చక్కగా తెలుగు మాట్లాడుతున్నారు. మీది ఒడియా భాష అంటే నమ్మలేకపోతున్నాను".

"పెద్దయ్యగారు నాకు అక్కడే పరిచయం అయ్యారు. అక్కడ తెలుగు వారు ఎక్కువగా వుండటానికి కారణం ఈ అయ్యగారే. ముప్పై ఏళ్లకి పైగా అయింది నేను అయ్యగారి దగ్గర కొచ్చి... అప్పట్నుంచి ఆయనతోనే వుంటున్నాను".

"మీ కుటుంబం?"

"ఒకప్పుడు వుండేది. ఇప్పుడు అయ్యగారే నా కుటుంబం" అని రాజన్ వంటగదికి వెళ్లాడు.

ఒకప్పుడు వుండేది అని మాత్రం అన్నాడు. ఇప్పుడు లేదా? అంటే రాజన్ వెనకాల కూడా ఓ కథ వుందన్న మాట. ఇంకా వివరాలు అడగటం బాగుండదను కున్నాడు. అప్పుడు హారికకు ఫోన్ చేసాడు.

"ముంబయ్ చేరుకున్నారా?"

"ఇంతకుముందే చేరాం. లెటర్స్ ఏమన్నా వచ్చాయా?"

"ఇప్పటిదాకా అడగలేదేమిటా అనుకున్నాను. ఓ ఉత్తరం వచ్చింది. అది కూడా ఎవరో అభిమాని రాసింది. మీరు ఏ అడ్రస్‌కి పంపమంటే అక్కడికి పంపిస్తాను".

"అవసరం లేదు. మేం ఎప్పుడు ఎక్కడ వుంటామో మాకే తెలియదు".

"అదే అంటున్నాను. మీరు కొంత కాలం ఇలాంటివన్నీ మరిచిపోవాలి. ఇంకా విశేషాలు ఏంటి?"

"చెబుతాను. ముందు పాస్‌పోర్ట్ వచ్చిందా?"

"ఇంకా రాలేదు".

"సరే. మేం వచ్చి రెండు గంటలలోపు అవుతుంది. గోవింద్ గారు ఓ పెద్దాయనని తీసుకుని బయటకు వెళ్లారు. నేను ఒక్కడ్నే వున్నాను. అయితే నాతో రాజన్ గారు వున్నారు".

"వారు ఎవరు?"

"అన్నీ తీరిగ్గా చెబుతాను హారికా... ఉంటాను" అని ఫోన్ కట్ చేసాడు. అరగంట తర్వాత రాజన్ పకోడి తీసుకు వచ్చాడు. చూడటానికే బాగున్నాయి. నోరూరింది. నోట్లో పెట్టగానే కరిగిపోయింది. ఇలాంటి రుచి చిన్నప్పుడు ఓ షాపు దగ్గర వుండేది. అప్పుడు కొనుక్కోవటానికి చేతిలో పది పైసలు కూడా వుండేవి కావు.

"చాలా బాగున్నాయి రాజన్ గారూ..."

"నీ పేరు ఏంటి బాబూ?"

"రిత్విక్"

"మొహమాటపడకుండా తినండి. కావాలంటే ఇంకా చేసుకుందాం" అన్నాడు. "ఇంకానా భలేవారే. మీరూ తీసుకోండి" అన్నాడు.

.....

మార్నింగ్ వాక్‌కి ఓ పార్క్ దగ్గరకు తీసుకు వెళ్లాడు గోవింద్.

"రామకృష్ణ గారు నాకు ఇన్సిఫిరేషన్. ఆయన ప్రముఖ ఇండస్ట్రియలిస్ట్. ఇప్పుడు ఆయన వుంటున్న ఫ్లాట్ ఒకప్పుడు వారిదే. నాకు ముంబయ్‌లో పరిచయం. వారిని నేను

పి. చంద్రశేఖర ఆజాద్
9246573575

ఇంటర్వ్యూ చేయటానికి వచ్చాను. తెలుగు వారికి అప్పట్లో ఆయనంటే ఓ అభిమానం. ఆయనకూ అంతే. తెలుగు వారు కనిపిస్తే చిన్న పిల్లవాడిలా సంతోష పడేవారు. నేను మాసపత్రిక నుండి వార పత్రికనూ మొదలు పెట్టాలనుకున్నప్పుడూ రామకృష్ణ గారిని కలిసాను".

రిత్విక్‌కి ఇవన్నీ కొత్త విషయాలు.

"అప్పుడు ఆయన నన్ను అన్ని విషయాలూ అడిగారు. ఇప్పుడు తెలుగులో ఎన్ని వారపత్రికలు వస్తున్నాయి. వాటి సర్కులేషన్ ఎంత? నువ్వు వాటికంటే భిన్నంగా ఏం ఇవ్వగలుగుతావు అని. మన మాస పత్రికని ఆయనకు రెగ్యులర్‌గా పంపించే వాడిని. ఎన్ని పనులున్నా పూర్తిగా చదివేవారు. అప్పుడప్పుడు చిన్న సూచనలు చేసేవారు. నేను తయారు చేసుకున్న ప్రాజెక్ట్ రిపోర్ట్ వారికి చూపించాను. అది చదివారు. కంటెంట్ విషయంలో నా అభిప్రాయాలు చెప్పాను. ప్రశాంతంగా విన్నారు. వారి దగ్గరికి విదేశాల నుండి పత్రికలు వచ్చేవి. నిరంతరం ఆయన దేశాలు తిరుగుతుండేవారు. టెక్నాలజీ అంటే ప్రాణం. నాకు బ్యాంక్ లోన్ విషయంలో ఆయన చాలా హెల్ప్ చేసారు" అని ఓ బెంచ్ దగ్గర ఆయన కూర్చున్నాడు.

"మన పత్రిక ప్రారంభంలో ఎన్ని కాపీల్తో మొదలయిందో నీకు తెలుసు అనుకుంటాను".

"అవన్నీ చదివాను. నాకు గుర్తున్నాయి సర్".

"ఆయనకున్న నాలెడ్జ్ అద్భుతం. పది సంవత్సరాలు గడిచాక ఓసారి నన్ను పిలిపించుకున్నారు. నువ్వు ముంబయ్‌లో ఆఫీస్ తెరిస్తే బాగుంటుంది అన్నారు. ఎక్కడన్నా ఓ రూమ్ తీసుకుంటానన్నాను. అలాకాదు మన ఫ్లాట్ వుంది. అది నువ్వు ఉపయోగించుకో... లోకల్ యాడ్స్ కంటే కార్పొరేట్ యాడ్స్ మీద దృష్టి పెట్టు అన్నారు. తర్వాత నెల రోజులకు నాకు డాక్యుమెంట్స్ పంపించారు. ఈ ఫ్లాట్ నా పేరున రిజిస్టర్ అయింది"

రిత్విక్ ఆశ్చర్యంగా వింటున్నాడు.

"నేను మళ్లీ రామకృష్ణగారిని కలుసుకున్నాను. ఇదేంటి సర్ అన్నాను. మనకి విజన్ వుండాలి. రేపు రాబోయే సమస్యలని ఈ రోజు గుర్తించిన వాళ్లు విజయం సాధిస్తారు. నేను ఏ పని చేసినా ఆలోచించే చేస్తాను అన్నారు. నేను డబ్బులు ఇస్తానన్నాను. ఆయన ఒప్పుకోలేదు. కాదని బలవంతం చేస్తే నామమాత్రంగా తీసుకున్నారు. అప్పుడు నాకు ఇవ్వటంలోని ఆనందం ఇంకోసారి తెలిసింది".

ఆయన మళ్లీ లేచి నడుస్తున్నాడు.

"మొదటిసారి అది మా అమ్మలో చూసాను. నాన్నలో చూసాను. పది మంది పచ్చగా వుంటే ఇద్దరూ సంతోషపడే వారు రిత్విక్! తమ దగ్గరున్న దాంట్లోనే అందరికీ సహాయం చేసేవారు. 'అందరూ బతకాలి గోవిందా' అని మా నాన్న అనేవాడు. అఫ్‌కోర్స్ ముందు నాన్న వెళ్లిపోయాడు. ఒకటే బాధ ఆయనకి... మన వంశానికి వారసుడు లేడు అని".

"మొదటిసారి అది మా అమ్మలో చూసాను. నాన్నలో చూసాను. పది మంది పచ్చగా వుంటే ఇద్దరూ సంతోషపడే వారు రిత్విక్! తమ దగ్గరున్న దాంట్లోనే అందరికీ సహాయం చేసేవారు. 'అందరూ బతకాలి గోవిందా' అని మా నాన్న అనేవాడు. అఫ్‌కోర్స్ ముందు నాన్న వెళ్లిపోయాడు. ఒకటే బాధ ఆయనకి... మన వంశానికి వారసుడు లేడు అని". ఇద్దరూ నడుస్తున్నారు నిశ్శబ్దంగా.

ఇద్దరూ నడుస్తున్నారు నిశ్శబ్దంగా.

"నీకు తెలుసు. నాకు ఇద్దరు అమ్మాయిలు" అన్నాడు కొద్ది సేపటి తర్వాత.

"అవును సర్".

"అక్కడ చిన్న ఆఫీస్ వుండేది. అప్పుడప్పుడు రామకృష్ణ గారు ఈ ఫ్లాట్‌కి వచ్చేవారు. తర్వాత తెలిసింది. ఇది ఆయన ముంబయ్‌లో కొనుక్కున్న మొదటి ఫ్లాట్ అని".

"వండర్‌ఫుల్ సర్" అన్నాడు రిత్విక్.

"రెండు సంవత్సరాల తర్వాత స్వయంగా విజయవాడ వచ్చారు. అప్పటికే నేను పీక్‌లో వున్నాను. దేశంలోనే ఓ ప్రాంతీయ పత్రిక మొదటి అయిదు స్థానాల్లో వుంది. అందుకు అభినందించటానికి వచ్చి ఓ ప్రపోజల్ పెట్టారు. నువ్వు ఎందుకు డెయిలీ పెట్టకూడదు అంటూ!"

అప్పట్లో ఈ సంస్థ నుండి డెయిలీ రాబోతుందన్న వార్తను చదివి వున్నాడు రిత్విక్. చాలామంది అలా జరిగితే బాగుండును అనుకున్నారు. అందులో రిత్విక్ ఒకడు.

"ఇంతకు ముందు నేను ఓ పిల్లల పత్రిక పెట్టాలనుకున్నాను. కొన్ని ప్రయత్నాలు జరిగాయి. అప్పుడు నన్ను నేను ప్రశ్నించుకున్నాను. రామకృష్ణ గారు అడిగిన ప్రశ్న నేను నన్నే అడిగాను. ఇప్పటికే చాలా పిల్లల పుస్తకాలు, ఐమీన్ పత్రికలు వున్నాయి. చందమామకి మించి నేను ఏం ఇవ్వగలను అని. అంతే డ్రాప్ అయ్యాను".

"మన సంస్థ నుండి డెయిలీ రాకపోవటానికి కారణం ఏంటి సర్?" అన్నాడు రిత్విక్...

"మా అమ్మ నాకు తృప్తి పడటం గురించి చిన్నప్పటి నుంచి చెప్పింది. అలెగ్జాండర్ ఓ రాజ్యాన్ని జయించాడు. సంతోషపడ్డాడు. ప్రపంచాన్ని జయిం చాలనుకున్నాడు. ఏం జరిగిందో చరిత్ర చెప్పింది".

ఇంతకు ముందు విజయం మరిన్ని విజయాల కోసం పరుగులు తీయిస్తుంది అన్న గోవింద్‌జీ మాటలు రిత్విక్‌కి గుర్తు వచ్చాయి.

"రామకృష్ణ బాగా ఒత్తిడి కూడా చేసారు. ఇలా అనుకుంటే నేను ఇన్ని ఫ్యాక్టరీలు ఎలా పెట్టగలను అన్నారు. నాలో ఓ బలమో,

బలహీనతో వుంది రిత్విక్. అన్నీ నేను స్వయంగా చూసుకోవాలి. సంస్థ పెరుగుతున్నకొద్దీ మన కంట్రోల్ వుండదు. మనం ఎవరో ఒకరి మీద ఆధారపడాలి. ఎవరో ఒకరిని నమ్మాలి. ఈ దేశంలో వంద సంవత్సరాలకు పైగా వస్తున్న పత్రికలు వున్నాయి. ఓ సంస్థను నిర్మించి ఇప్పటికీ విజయవంతంగా నడుపుతున్న వారున్నారు...” అని ఆగి...

“చాలా గొప్ప సంస్థలు ఇప్పుడు నిన్నటి జ్ఞాపకాలుగా మిగిలాయి. ఫ్యాక్టరీలను నిర్వహించలేక అమ్ముకున్నవారున్నారు. అప్పటి స్థలాలను హోటళ్లుగానో, మాల్స్ గానో మార్చుకున్న వారున్నారు. విజయం ఎప్పుడూ ఒకరి చేతుల్లో వుండదు రిత్విక్... అది ప్రకృతి ధర్మం కూడా కాదు”.

రిత్విక్‌కి గోవింద్ బుద్ధ గురించి తెలుసు. ఆయనలో ఇన్ని కోణాల గురించి తెలియదు. పాపులర్ రచనలు ప్రచురించే ఈ వ్యక్తిలో ఇంత విశ్లేషకుడు వున్నాడని ఇప్పుడు తెలుస్తూంది.

ఓ రచనను రెండు పేరాలు చదివి తన నాడిని పట్టుకోగల గొప్ప వైద్యుడిలా ఆ క్షణం బుద్ధ కనిపించాడు.

“అందుకే డెయిలీ పెట్టలేదు” అని...

“మాటల్లో సమయం తెలియలేదు. మన

“చాలా గొప్ప సంస్థలు ఇప్పుడు నిన్నటి జ్ఞాపకాలుగా మిగిలాయి. ఫ్యాక్టరీలను నిర్వహించలేక అమ్ముకున్నవారున్నారు. అప్పటి స్థలాలను హోటళ్లుగానో, మాల్స్ గానో మార్చుకున్న వారున్నారు. విజయం ఎప్పుడూ ఒకరి చేతుల్లో వుండదు రిత్విక్... అది ప్రకృతి ధర్మం కూడా కాదు”.

కోసం పెద్దాయన ఎదురు చూస్తుంటారు” అన్నాడు.

* * *

రామకృష్ణ, గోవింద్, రాజన్, రిత్విక్‌లు విజయవాడ చేరుకున్నారు.

ఇద్దరు విజయవంతమైన, రెండు మహాపర్వతాల మధ్య తను ఉక్కిరి బిక్కిరి అవుతున్న భావన కలిగింది-రిత్విక్‌కి.

ఈ ప్రయాణం నిజంగా బాగుంది. ఇప్పటి వరకూ తనది మధ్య తరగతి కోణం. ఇప్పుడు పూర్తిగా భిన్నమైన ప్రపంచం. కార్పొరేట్ కుటుంబాల గురించి, వారి సక్సెస్ స్టోరీలు ఎన్నో వస్తుంటాయి. అలాంటివి చదివాడు రిత్విక్.

తనది చిన్న ప్రపంచం. అందులో ఇద్దరు పిల్లలు, హారిక, ఇద్దరు కోడళ్లు, ఓ మనవరాలు, ఓ మనవడు.

“నాకు మనవడు పుట్టాడు. మీ బ్లెస్సింగ్స్ కావాలి” అని ఓ సారి గోవింద్‌కి లేఖ రాసినప్పుడు ఆయన నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. తర్వాత ఓసారి ఫోన్‌లో మాట్లాడే అవకాశం వచ్చింది.

“నీ మనవడు ఎలా వున్నాడు రిత్విక్?” అన్నారు ముందుగా...

“నీవి రెండు నవలలు నా దగ్గర వున్నాయి కదూ” అన్నప్పుడు ఆశ్చర్యం కలిగింది. ఈ మధ్య కాలంలో గోవింద్ పత్రిక గురించి అంత సీరియస్‌గా పట్టించుకోవటం లేదు. ఇది వరకంతటి స్పీడ్ లేదు అని ఓ రచయిత మిత్రుడు అన్నాడు.

ఈ మధ్య ఆయన తరుచూ ప్రయాణాలు చేస్తున్నారు అనే టాక్ వచ్చింది. అందుకు కారణం గోవింద్ ఆఫీస్‌లో కనిపించకపోవటం. ఎప్పుడు వెళ్లినా “సర్ లేరు. ఊరు వెళ్లారు” అని చెప్పటం. “ఎప్పుడు వస్తారు?” అంటే “మాకు తెలియదు. మీరు వచ్చారని సర్‌కి చెబుతాం” అని వారి సమాధానం.

(సశేషం)

1936-2022

జాగృతి ఆధ్వర్యంలో ఏపీయూఎస్ వ్యవస్థాపక కార్యదర్శి

స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక

'నవలల పోటీ- 2023'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం..

ప్రథమ బహుమతి రూ. 25,000

ద్వితీయ బహుమతి రూ. 20,000

సూచనలు :

- ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు. వ్యావహారిక భాషలోనే ఉండాలి.
- నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు.
- సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే, పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు.
- నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి.
- ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- నవలలు పంపవలసిన చిరునామా : 3-4-228/4/1, జాగృతిభవన్, లిగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.

నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 21 జూన్, 2023

ఒడిశా ఘోర ఉదంతం జరిగి రెండు వారాలు గడుస్తోంది. హౌరా నుంచి చెన్నై వెళ్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ లూప్ లైన్‌లోకి ప్రవేశించి అక్కడున్న గుడ్స్ రైలును ఢీ కొట్టడం, ఆ ట్రాక్‌పై వెళ్లే బెంగళూరు –హౌరా యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ సైతం ప్రమాదంలో చిక్కుకోవడం ఊహకందని ఉత్పాతం. తాజా సమాచారం ప్రకారం మరణించిన వారి సంఖ్య 289. 1100వరకూ గాయపడ్డారు. ప్రస్తుతం 800 మందికిపైగా కాళ్లు, చేతులు విరిగి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. 88 మృతదేహాలను ఇంకా గుర్తించాలి.

ఇంత పెద్ద ప్రమాదం ఎలా జరిగింది? అనే ప్రశ్నకు పూర్తి సమాధానం దొరకాలంటే రైల్వేశాఖ అంతర్గత దర్యాప్తుతో పాటు సీబీఐ విచారణ పూర్తయ్యే వరకూ ఆగాల్సిందే. ఈ కేసులో బహనగ బజార్ స్టేషన్ మాస్టర్ సహా ఐదుగురు రైల్వో ఉద్యోగులను విచారిస్తున్నారు.

ప్రస్తుతం సిగ్నలింగ్‌లో పని చేస్తున్న ఓ ఉద్యోగి ప్రమాదం జరిగిన సమయంలో విధుల్లో ఉన్నాడు. ఐదుగురు ఉద్యోగులు ప్రస్తుతం తమ విధులను నిర్వర్తిస్తున్నారని, రైల్వే సేఫ్టీ కమిషన్ రూపొందించిన ప్రమాద దర్యాప్తు నివేదికపై భవిష్యత్ కార్యాచరణ ఆధారపడి ఉంటుంది. సిస్టమ్ మాన్యువల్ ట్యాంపరింగ్, ఆటోమేటెడ్ సిగ్నలింగ్ సిస్టమ్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లో లోపమే ప్రధాన కారణమని భావిస్తున్నారు. ప్రమాద బాధితుల్లో 709 మందికి ఇప్పటికే పరిహారం అందింది. సీబీఐ బాహనగా రైల్వే స్టేషన్‌ను సీల్ చేసి, లాగ్ బుక్, రిలే ప్యానెల్, ఇతర పరికరాలను స్వాధీనం చేసుకుంది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ స్టేషన్‌లో ఎలాంటి ప్యాసింజర్, గుడ్స్ రైళ్లు ఆగవని వెల్లడించింది. ఆ స్టేషన్ మీదుగా రోజూ దాదాపు 170 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి.

ప్రమాద కారణమిదేనా?

ప్రాథమిక సమాచారం ప్రకారం రైలు ప్రమాద ఘటనకు దారి తీసిన మూల కారణం 'ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్'లో మార్పులు చేయడం.. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రమాదం జరిగిన రెండో రోజునే ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. దీనికి బాధ్యులను కూడా గుర్తించామన్నారు. రైల్వే భద్రతా విభాగ కమిషనర్ దుర్ఘటనకు దారి తీసిన పరిస్థితులపై విచారణ జరిపారని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇంటర్‌లాకింగ్ అంటే, ఒకే రైలు మార్గం మీద ఏకకాలంలో రెండు రైళ్లు రాకుండా చూస్తూ పట్టాలను కేటాయించే సమగ్రమైన సిగ్నల్ వ్యవస్థ. రైలు ప్రయాణాలు సురక్షితంగా జరిగేలా చేయడం. ఒక్క ముక్కలో చెప్పాలంటే ప్రయాణించే మార్గం పూర్తిగా సురక్షితం అని తనిఖీల్లో తేలేవరకు రైలుకు సిగ్నల్స్ ఇవ్వకుండా ఆపి ఉంచుతుంది. ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ వినియోగంలోకి వచ్చాక రైళ్లు ఢీ కొనడాలు, ప్రమాదాలు గణనీయంగా తగ్గాయి. దీంతోపాటు రైల్వే ఆపరేషన్లలో భద్రత మరింత బలోపేతం అయింది. రైళ్ల కదలికల పర్యవేక్షణ, నియంత్రణకు ఈ వ్యవస్థ ఎలక్ట్రానిక్ కంట్రోల్ వ్యవస్థ. కంప్యూటర్లను వినియోగించుకొంటుంది. గతంలో మాన్యువల్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థను ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థతో భర్తీ చేశారు.

అశ్విని వైష్ణవ్‌కి ప్రశంసలు

ప్రమాదం జరిగిన 51 గంటల్లోనే మొత్తం సహాయక కార్యక్రమాలు ముగించి మళ్లీ ట్రాక్ మీద రైళ్లను పరుగెత్తించారు. ఇది రైల్వే మంత్రిగా అశ్విని వైష్ణవ్ ఉన్నారు కాబట్టే సాధ్యమైంది. రైలు ప్రమాదాలు జరిగినప్పుడల్లా రైల్వే మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్ వినిపించడం సర్వసాధారణం. బాలాసోర్ ఘటన జరగగానే అదే జరిగింది. కానీ వైష్ణవ్ తీరు విమర్శకుల నోళ్లు మూయించింది. ప్రమాదం జరిగిన కొద్ది సమయంలోనే వైష్ణవ్ ఘటనా స్థలికి చేరుకున్నారు. అప్పటికి ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ కూడా చేరుకోలేదు. తెల్లవారు ఝామునే చేరుకుని ప్రమాద తీవ్రతను గమనించి సహాయక చర్యలను పర్యవేక్షించడం మొదలుపెట్టారు.

వైష్ణవ్ ప్రధానంగా మూడు అంశాల మీద దృష్టి పెట్టారు. సాధ్యమైనంత మేర మరణాలను తగ్గించడం, బాధితులకు మెరుగైన చికిత్స అందించడం, వేగంగా పునరుద్ధరణ పనులు చేపట్టడం. 51 గంటల్లోనే మంత్రి నాయకత్వంలో రైలు సేవలు పునఃప్రారంభమయ్యాయి. ఇక్కడ విపత్తుల నిర్వహణపై వైష్ణవ్‌కు ఉన్న అవగాహన, అనుభవం ఉపయోగపడినాయి. వైష్ణవ్ గతంలో బాలాసోర్ జిల్లాకు కలెక్టర్‌గా పనిచేశారు. 1999 నాటి భారీ తుపాను విపత్తును సమర్థంగా ఎదుర్కొన్న అనుభవం అయనకు ఉంది.

బాధితులను వేగంగా ఆసుపత్రులకు తరలించి, మెరుగైన చికిత్స అందేలా చూసేందుకు మంత్రి గట్టి ఆదేశాలు ఇచ్చారు. రైల్వే బోర్డు చైర్మన్‌ను కటక్ హాస్పిటల్‌కు, డైరెక్టర్ జనరల్ హెల్త్‌ను భువనేశ్వర్ హాస్పిటల్‌కు పంపించారు. నాలుగు కెమెరాలను క్షేత్రస్థాయి సిబ్బందికి అందించారు. సహాయక కార్యక్రమాల తీరును ఆ కెమెరాల సాయంతో సీనియర్ అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. ఎప్పటికప్పుడు పురోగతిని మంత్రికి అందించారు. 2,300 మంది సిబ్బంది, రైల్వే శాఖ నుంచి ఎనిమిది బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి.

విపత్తుల వేళ వేగంగా స్పందించి సాయపడేవారు ఉంటారు. సాయం చేయకపోగా ఎత్తిపొడుపులతో ఆనందించే వారూ ఉంటారు. ఒడిశా బాలాసోర్ రైలు ప్రమాద ఘటన సందర్భంగా ఈ రెండింటినీ దేశ ప్రజలు గమనించారు. ప్రమాద సమాచారం అందినప్పటి నుంచి 51 గంటల్లో సహాయక కార్యక్రమాలు పూర్తి చేసి, ఆ

ప్రమాదం

మార్గంలో రైళ్లను తిరిగి పట్టాలెక్కించి ప్రశంస లందుకున్నారు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్. ఆ స్పీడుకు ఆయన రాజీనామా చేయాలన్న డిమాండ్ చతికిలపడింది. అలాగే సేవ కోసం అందరికన్నా తామే ముందున్నామని స్వయం సేవకులు మరోసారి రుజువు చేశారు. ఘటనపై రైల్వే శాఖ దర్యాప్తును వేగవంతం చేసింది.

తర్వాత...

సేవలో స్వయంసేవకులు

దేశంలో ఎక్కడ విపత్కర పరిస్థితులు వచ్చినా సేవ, సాయం అందించడంలో ముందుండేది స్వయంసేవకులే. బాలాసోర్ రైలు ప్రమాద ఘటన లోనూ స్వయంసేవకులు వేగంగా స్పందించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌కు చెందిన వెయ్యి మందికి పైగా కార్యకర్తలు రాత్రింబవళ్లు పనిచేశారు. సంఘటన జరిగినప్పటి నుంచి ఒక్క ప్రాణం కూడా పోకుండా రక్షించడమే లక్ష్యంగా కొద్ది గంటల్లోనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

కొంతమంది కార్యకర్తలు బాలాసోర్ ఆస్పత్రిలో ఉండి, మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు పంపించడంలో అంబులెన్స్ డ్రైవర్లకు, ఆస్పత్రి సిబ్బందికి సహాయం చేస్తున్నారు. పట్టణంలోని ఇతర ఆస్పత్రుల్లో మృతదేహాలను మార్చురీకి తరలిస్తున్నారు. బస్టాండ్లలో, చౌక్‌లలో, ఆహారం, నీరు, ప్రథమ చికిత్స, ఫోన్ సౌకర్యం కల్పించేలా కార్యకర్తలు చూశారు. సంఘ, ఏబీవీపీ అధికారిక సోషల్ మీడియా ఖాతాల నుండి హెల్ప్‌లైన్ నంబర్‌లను జారీ చేశారు. వారు బ్లడ్ బ్యాంక్, రక్త సేకరణ కోసం నంబర్లను కూడా జారీ చేశారు. ఘటన జరిగినప్పటి నుంచి వారికి రక్తదానం కోసం 2000 కాల్స్ వచ్చాయి. ప్రస్తుతం ఆసుపత్రిలో వెయ్యి యూనిట్ల రక్తాన్ని అందించామని, 700 యూనిట్ల రక్తం తదుపరి ఉపయోగం కోసం సురక్షితంగా ఉందని వారు తెలిపారు.

బాలాసోర్ ఆసుపత్రిలో తమ బంధువులు, కుటుంబ సభ్యులను గుర్తించడంలో 600మంది కార్యకర్తలు ప్రజలకు సహాయం చేస్తున్నారనీ, బాధితులు తమ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసుకునేందుకు వీలుగా టెలిఫోన్ సౌకర్యం, మొబైల్ సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా ఏబీవీపీ సీనియర్ కార్యకర్త లక్ష్మి చెప్పారు.

సరిద్దిద్దు కోవాల్సిన లోపాలెన్నో..

'వందలాదిమంది ప్రయాణికుల దుర్మరణానికి దారి తీసిన ఒడిశా రైలు ప్రమాదానికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. ఈ దశాబ్దంలోనే ఇది అతి పెద్ద ప్రమాదం.' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. బాలాసోర్ ప్రమాద ఘటనా స్థలాన్ని సందర్శించడంతో పాటు ఆస్పత్రితో చికిత్స పొందుతున్న ప్రయాణీకులను పరామర్శించారు ప్రధాని.

ఇంటర్ లాకింగ్‌లోని సాఫ్ట్ వేర్ లేదా హార్డ్ వేర్ పనిచేయడంలో సంభవించే లోపం వల్ల కూడా రైళ్లకు సూచించవలసిన లూప్‌లైన్, మెయిన్ లైన్ ఎంపికలో గందరగోళానికి అవకాశం ఉంది. అంటే సిగ్నల్ ఒకటై, స్విచ్ ఆపరేషన్ వేరైతే ఈ ప్రమాదానికి ఆస్కారం ఉంది. సిగ్నలింగ్ వ్యవస్థ నిర్వహణలో ఉన్న తీవ్రమైన లోపాల గురించి, వైఫల్యాల గురించీ, రైళ్ల రాకపోకలను తెలియజేసే గుర్తులను సూచించే సరైన పద్ధతుల గురించి రైలు బయలుదేరిన తరువాత, రైలు వెళ్లే దిశను మార్చవలసి వస్తే ఆ మార్పును సూచించే గుర్తును తెలిపే విధానం గురించీ స్పష్టంగా ఉంది. కానీ నిర్దిష్టమైన సిగ్నల్స్‌ను అనుసరిస్తూ లోపాల్ని తక్షణం సవరించకపోతే దుర్ఘటనలు అనివార్యమవుతాయి.

రైల్వే సిగ్నల్స్ నిర్వహణ వ్యవస్థపై నిరంతరం కన్నువేసి, సరిదిద్దుకుంటూ ఉండకపోతే రైలు ప్రమాదాలు తరచూ సంభవించే అవకాశం ఉందని ఆ ఉన్నతాధికారి హెచ్చరించారు. అలాగే, రైలు ప్రయాణికుల భద్రత గురించి 'కాగ్', పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికలు ఇప్పటికే హెచ్చరించాయి. రైల్వే సిగ్నల్స్ నిర్వహణ వ్యవస్థపై నిరంతరం కన్నువేసి, ఎప్పటికప్పుడు సరిదిద్దుకుంటూ ఉండక పోతే రైలు ప్రమాదాలు తరచూ సంభవించే అవకాశం ఉంది.

దారుణ ప్రమాదాలు

1995 ఆగస్టు 20: ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రాకు సమీపంలోని ఫిరోజాబాద్‌లో పురుషోత్తం ఎక్స్‌ప్రెస్-కాళింది ఎక్స్‌ప్రెస్‌లు ఢీకొని 350 మంది చనిపోయారు.

1999 ఆగస్టు 2: పశ్చిమ బెంగాల్‌లోని గైసాల్ వద్ద అవధ్-అస్సాం ఎక్స్‌ప్రెస్‌ను బ్రహ్మపుత్ర మెయిల్ ఢీకొని 285 మంది మరణించారు.

1998 నవంబరు 26: పంజాబ్‌లోని ఖన్నాలో కాళింది ఎక్స్‌ప్రెస్‌ను జమ్ముతావి-సియాల్దా ఎక్స్‌ప్రెస్ ఢీ కొట్టింది. 212 మంది మరణించారు.

2016 నవంబరు 20: ఉత్తర్‌ప్రదేశ్ కాన్పుర్ సమీపంలోని పుఖరాయన్ వద్ద ఇందోర్-రాజేంద్రనగర్ రైలు పట్టాలు తప్పింది. 152 మంది చనిపోయారు.

(ఇవి కొన్ని మాత్రమే..)

రైళ్లు ఢీకొనకుండా 'కవచ్' రక్షణ వ్యవస్థను రూపొందించినా, బ్రాడ్‌గేజ్ మార్గాల్లో కాపలా లేని లెవెల్ క్రాసింగ్స్‌ను కూడా తొలగించినా రైలు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ లోపాల్ని పరిష్కరించడానికి ప్రయత్నించే బదులు.. మంత్రులు రాజీనామాలు చేయాలని, కాదు కాదు... కింది తరగతి రైల్వే ఉద్యోగుల్ని, కార్మికుల్ని శిక్షించాలని వాదోపవాదాలకు దిగడం కూడా విషాదమే! సిగ్నలింగ్ వ్యవస్థ పకడ్బందీగా లేనందున జరుగుతున్న ఈ వరస రైలు దుర్ఘటనల నివారణకు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కూడా అక్కరకు రావడం లేదు. సిబ్బందికి ఇచ్చే శిక్షణలో కూడా లోపం ఉందని పలువురు రైల్వే అధికారులు అంటున్నారు. ఈలోపాల్ని పరిష్కరించడానికి ప్రయత్నించే బదులు కింది తరగతి రైల్వే ఉద్యోగుల్నీ, కార్మికుల్నీ శిక్షించే మార్గాలను వెతకడానికి ప్రయత్నించడం సమంజసం కాదు.

కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చేనాటికి ఉన్న కేటాయింపులతో పోలిస్తే ఇప్పుడు రైల్వే కేటాయింపులు అయిదు రెట్ల వరకూ పెరిగిన మాట వాస్తవమే అయినా... దానికి తగినట్టు సదుపాయాలు పెరుగు తున్న దాఖలా గానీ, మెరుగైన బోగీలు తెస్తున్న తీరు గానీ కనబడటం లేదు. రైళ్లను ఎక్కువగా వినియోగించేది సామాన్యులు, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి పౌరులు. ఇప్పుడు ప్రమాదంలో చిక్కుకున్న కోరమండల్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ల మృతుల్లో ఎక్కువ మంది వలస వెళ్లక తప్పని బడుగుజీవులే కావటం యాదృచ్ఛికం కాదు ★

జూన్ 20 జగన్నాథ రథయాత్ర

జగన్నాథుడు అంటే విశ్వరక్షకుడు. ఆయన కొలువుదీరిన పుణ్యస్థలి పూరిని శ్రీ క్షేత్రం, నీలాచలం, నీలాద్రి, జగన్నాథపురి, పురుషోత్తమ ధామం అంటారు. ఈ క్షేత్రంలోని దేవదేవతా విగ్రహాలనుంచి ఉత్సవాలు, ఊరేగింపులు, ప్రసాద వితరణ వరకు ఎన్నో అంశాలలో ఎన్నో ప్రత్యేకతలు. తాళ్లపాక అన్నమాచార్యులు తిరుమ లేశుని కీర్తిస్తూ, 'ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన అంత మాత్రమే నీవు...' అన్నారు. అది పూరీనాథుడికీ అన్వయిస్తుంది. ఆయనను శైవులు శివుడిగా, శాక్తేయులు భైరవుడిగా, బౌద్ధులు బుద్ధునిగా, జైనులు 'తీర్థం'గా అర్చిస్తారు. శంకర భగవత్పాదులు, రామానుజ యతీంద్రులు, మధ్వాచార్యులు తదితర ఎందరో మహనీయులు ఈ క్షేత్రాన్ని సందర్శించారు. దేశంలో ప్రధాన ఆలయం చుట్టూ పార్శ్వదేవతల ఆలయాలు, వంట శాల, ఆనంద బజార్ (ప్రసాదాల విక్రయ శాల) ఉండి వీటన్నిటిని ఒక గీత(రేఖ)తో కలిపితే శంఖాకారం వస్తుంది. అందుకే దీనికి 'శంఖక్షేత్రం'మని పేరు.

మోక్షదాయక క్షేత్రాలలో పూరి ఒకటి. విష్ణు, మత్స్య, వామన, స్కందపురాణాలలో దీని ప్రస్తావన కనిపిస్తుంది. ఇక్కడి దేవతామూర్తులు బలభద్ర, సుభద్ర జగన్నాథుడు 'దైవం చెక్కిన దారుశిల్పాలు'. కలపతో రూపొందే మూర్తులు కనుక 'ప్రకృతి దేవుళ్లు' అనీ వ్యవహరిస్తారు. వారి విగ్రహాలు మొండి చేతులతో, నడుం వరకే దర్శనమిస్తాయి.

ఇందుకు సంబంధించి వాడుకలో ఉన్న కథనం ప్రకారం, పూరీనాథుడికి నీల మాధవుడు అనీ పేరు. విశ్వావసు అనే శబర నాయకుడు ఈ స్వామికి తొలి పూజలు చేసినట్లు చరిత్ర చెబుతోంది. గంగ వంశీయులు స్వామికి ఆలయం నిర్మించారు. నీలమణితో తయారైన నీలమాధవుని విగ్రహం కాలగర్భంలో కలసిపోగా దానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు ప్రయత్నాలు సాగాయి. 'సముద్రంలో కొట్టుకు వచ్చే కలపదుంగతో తన మూర్తిని చెక్కించవలసింది'గా ఇంద్రద్యుమ్నుడనే రాజును శ్రీమహావిష్ణువు స్వప్నంలో ఆదేశిస్తారు. ఈ కార్యభారాన్ని స్వీకరించిన ఒక వృద్ధ బ్రాహ్మణుడు '21 రోజులు వరకు తన పనికి ఆటంకం కలిగించవద్ద'ని సూచిస్తారు. అయితే రాజదంపతులు ఉత్సుకతతో పక్షం రోజులకే తలుపులు తెరిపించగా, మూడు ప్రతిమలు అసంపూర్ణంగా కనిపించాయట. శిల్పి జాడలేదు. దాంతో ఆ శిల్పిని సాక్షాత్ శ్రీమన్నారాయణుడిగా భావించిన రాజు తమ పొరపాటునకు చింతించి, ఆ మూర్తులను యథాతథంగా ప్రతిష్ఠించి మందిరం కట్టించారట.

డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి

రథత్రయం

ఇతర క్షేత్రాలలో ఊరేగింపుసేవలో దేవ దేవేరులకు ఒక రథాన్ని ఉపయోగించడం సాధారణం. కానీ పూరిలో అందుకు భిన్నంగా ఏటికేడాది విడివిడిగా కొత్త రథాలు చేయిస్తారు. వీటి తయారీని ఒక యజ్ఞంలా భావిస్తారు. రథయాత్రకు అరవై రోజుల ముందు (వైశాఖ బహుళ విదియ నాడు) వీటి తయారీని ప్రారంభిస్తారు. సేకరించిన కలపను ముక్కలుగా కోసి జగన్నాథ రథం (నందిఘోష్)ను 832 ముక్కలతో, బలభద్రుడి రథం (తాళధ్వజం)ను 763 ఖండాలు, సుభద్ర రథం (దర్పదళన్) 593 ముక్కలతో తయారు చేస్తారు. ఆ మూడు రథాలకు వరుసగా పసుపు, ఆకుపచ్చ, నలుపు ఎరుపు రంగు వస్త్రాలు చుడతారు.

రథయాత్ర వైశిష్ట్యం

సమస్త విశ్వాన్ని గుప్తగతిన బొజ్జలో దాచుకున్న జగన్నాథుడిని విశ్వంలో భాగమైన జీవుడు ప్రత్యక్షంగా చూడలేడట. ప్రతీకగా మాత్రమే దర్శించాలి. ఆ ప్రతీకే జగన్నాథ రథం. ద్వాపరంలోని శ్రీకృష్ణభగనుడి ఆత్మచైతన్యం జగన్నాథుడి దారుశిల్పంలో నిక్షిప్తమై ఉంటుందని భక్తుల విశ్వాసం.

భక్తకోటిని విశేషంగా ఆకర్షించే ఘోషయాత్ర (రథయాత్ర)లో రథం పగ్గాలు పట్టడానికి భక్తులు పోటీ పడతారు. ఆ పగ్గాలను తాకితేనే జన్మ పునీతమవుతుందని వారి విశ్వాసం.

ఈ రథయాత్రను సోదరి సుభద్రపట్ల కల ప్రేమకు గుర్తుగా చెబుతారు. ఆమెను ఆనంద పరచడమే ఈ రథయాత్ర లక్ష్యమని కథనం. కంస వధకు బలరామకృష్ణులు బయలుదేరిన ఘట్టానికి ఈ యాత్రను చిహ్నంగా పేర్కొంటారు. వారితో పాటు వెళ్లాలనుకున్న సుభద్రాదేవి అభిలాషను ఆ తరువాతే తీర్చే ముచ్చటే ఈ రథయాత్రని కూడా చెబుతారు.

ఇక, దేవదేవుడికి చేసే సేవలు మానవ జీవిత చక్రాన్ని పోలి ఉంటాయి. ఆయనలోనూ మానవుడిలా ఆకలిదప్పులు, అనారోగ్యం, మమతలు, అభిమానాలు, అలకలు తదితర లౌకిక జీవన ఘట్టాలు కనిపిస్తాయి. రథయాత్రకు పక్షం రోజుల ముందు (జ్యేష్ఠ పూర్ణిమ) చతుర్థ మూర్తులను (జగన్నాథ, బలభద్ర, సుభద్ర, సుదర్శనులు) 108 కలశాల పవిత్రజలంతో అభిషేకిస్తారు. దీనిని 'దేవస్నానం'గా పేర్కొంటారు. ఈ 'సుదీర్ఘ స్నానం'తో జ్వరం బారిన వారు అదే నాటి రాత్రి 'చీకటి మందిరానికి చేరగా,అక్కడ దైతాపతులనే సేవాయత్‌లు గోప్యంగా చికిత్స,సేవలు చేస్తారు. పరిమళభరిత పుష్పాలు, ఇతర సుగంధ ద్రవ్యాలతో ఏడాది పాటు భూమిలో

గన్నాథ

నిక్షిప్తం చేసిన నువ్వుల నూనె వెలికి తీసి స్వామికి లేపనంగా నియోగిస్తారు. దీనిని 'పుల్లరి తెల్లా' అంటారు. రాజవైద్యుడి సూచనమేరకు 11వ రోజున పురుషోత్తముడికి దశమూలికా గుళికలను అర్పించడంతో ఆయన కోలుకుంటాడు. ఆషాఢ శుద్ధపాడ్యమి నాడు ఆసనాన్ని అధిరోహించి భక్తులను విప్పారిన కళ్లతో వీక్షించి కటాక్షిస్తాడని నమ్మకం. దానినే 'నేత్రోత్సవం' అంటారు. ఆ మరునాడు శోభాయాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్ర శ్రీక్షేత్రం నుంచి 'గుడించా'మందిరానికి చేరి, పెంచిన తల్లి సన్నిధిలో తొమ్మిది రోజులు విడిది చేస్తాడు. ఇంద్రద్యుమ్న మహా రాజు భార్య గుడించాదేవి ప్రధానాలయానికి కొంత దూరంలో మందిరం నిర్మించారు. బలభద్ర, సుభద్ర, జగన్నాథులు వార్షిక రథయాత్ర సందర్భంగా ఆ మందిరంలో ఆతిథ్యం తీసుకోవాలన్నది ఆమె అభిమతంగా చెబుతారు. నాటినుంచి ఆ సంప్రదాయం కొనసాగుతోంది. ఆ సంద ర్భంగా నిర్వహించే 'హేరాపంచమి' మరో ముఖ్య ఘట్టం ఆలు మగల అలకలు, ప్రేమానురాగాలకు ఇది ప్రతీకగా నిలుస్తుంది. తానూ యాత్రకు వస్తానన్న మహాలక్ష్మి కోరికను స్వామి మృదువుగా తోసి పుచ్చుతాడు. 'అన్నా చెల్లెళ్ల యాత్రకు భార్యను తీసుకు వెళ్లడం సాధ్యం కాదంటూ, ఆషాఢ శుద్ధ పంచమి నాటికి శ్రీక్షేత్రం చేరుకుంటానని మాటిస్తాడు. అయితే గడువు దాటిపోవడంలో కినుక వహించిన అమ్మ వారు, ఆ రాత్రికి గుడించా మందిరానికి చేరుకుని, స్వామివారిని తన వెంట రమ్మంటుంది. దశమి వరకు వచ్చేందుకు అవకాశం లేదన్న ఆయన జవాబుతో ఆగ్రహించిన ఆమె జగన్నాథుడితో జగడ మాడి రథాన్ని ధ్వంసం చేస్తుంది. అర్చకులే అమ్మవారి పేరు మీద పాటలతో అభినయించడం అకట్టుకునే దృశ్యం. దశమి నాడు స్వామి శ్రీక్షేత్రానికి తిరిగి రావడాన్నే 'బహుడా' యాత్ర అంటారు. అలిగిన అమ్మవారిని ప్రసన్నం చేసుకు నేందుకు మధుర పదార్థం (రసగుల్లాలు) తినిపిస్తాడని చెబుతారు.

ప్రసాదం తయారీలోనూ ప్రత్యేకత

జగన్నాథుడు నైవేద్య ప్రియుడు. నిత్యం 64 రకాల పిండివంటలను కట్టెలపొయ్యిల మీద మట్టి కుండలలోనే తయారు చేస్తారు. ఒకసారి వాడిని పాత్రను మరోసారి ఉపయోగించరు. ఆ కుండలను కుంభారు గ్రామస్థులే తయారు చేస్తారు. కుండమీద కుండపెట్టి వండినా అన్ని పాత్రలలోని పదార్థం ఒకేలా ఉడకడం విశేషమే. ప్రసాదాల తయారీని శ్రీ మహాలక్ష్మీదేవి స్వయంగా పర్యవేక్షిస్తుందని భక్తుల విశ్వాసం. స్వామి వారికి నివేదనకు ముందు సాదాసీదాగా ఉంటే ప్రసాదం, ఆరగింపు తరువాత సువాసన భరితంగా ఉండడం విశేషంగా చెబుతుంటారు. ఆయనకు సమర్పించే అన్న ప్రసాదాన్ని 'ఓబడా' అంటారు. ఎందరు భక్తులు ఎప్పుడు వచ్చినా కాదనకుండా, లేదను కుండా అన్నం దొరికేది జగన్నాథధామం. ఆంగ్లేయులు దీనిని 'వరల్డ్స్ బిగ్గెస్ట్ హోటల్'గా అభివర్ణించారు.

సమత జగన్నాథతత్వం

సర్వ మానవ సమానత్వం, లౌకికతత్వం జగన్నాథుని సిద్ధాంతం. ఆయన సన్నిధిలో దర్శనం, అర్చనాదులలో హెచ్చుతగ్గులు, 'మహాప్రసాద' స్వీకరణలో తేడాలు, అంటూసొంటూ ఉండవు. ఎంగిలి అంటదు. కనుకనే 'సర్వం శ్రీ జగన్నాథం' అనేది వాడుకలోకి వచ్చింది.

జగతి నాలుగు వర్ణముల్ సమముచేసి
కుడువ చేసితివో!భళా! కుడుచువేళ
యేహ్య మిసుమంతయును లేక సహ్యముగను
శ్రీజగన్నాథ చేసితే చిత్రముగను'

అని వద్దిపర్తి కోనమరాజు కవి కీర్తించారు.

శ్రీక్షేత్రం విశిష్టతలు.

ఈ క్షేత్రాన్ని మహిమలకు, రహస్యాలకు నిలయంగా చెబుతారు. ఆలయ శిఖరంపై 'పతిత పావన' పతాకాన్ని ప్రతి నిత్యం మారుస్తారు. ఇది గాలికి వ్యతిరేక దిశలో కదులుతుంటుంది. గోపురంపై నీలచక్రాన్ని (సుదర్శనం) ఎటునుంచి చూచినా అది మనవైపే చూస్తున్నట్లు అనిపిస్తుంది. గోపురంపై పక్షి సంచారం కనిపించదు. పగటివేళ సముద్రంపై నుంచి భూమికి, సాయంత్రాలు భూమి నుంచి సముద్రానికి గాలి వీచడం సహజం కాగా, ఈ క్షేత్రంలో వాతావరణం అందుకు భిన్నంగా ఉంటుంది. ఆలయానికి అత్యంత సమీపంలోనే సముద్రం ఉన్నా ఆలయం లోపలికి సాగరఘోష వినిపించదు.

మూలవిరాట్ ఆలయంలో ఉంటే ఉత్సవ మూర్తులు తిరువీధులకు వెళ్లడం ఇతర క్షేత్రాల సంప్రదాయం కాగా, మూలమూర్తులనే ఊరేగించడం ఈ క్షేత్రంలో అసాధారణాంశం. ఇతర క్షేత్రాలలో తిరువీధులకు వెళ్లిన దేవదేవేరులు వెంటనే ఆలయానికి చేరుకుంటే, సోదరి, సోదరద్వయం రోజుల తరబడి ఆలయం వెలుపల 'గుడించా' అతిథి గృహం'లో సేదదీరడం మరో ప్రత్యేకత.

గర్భాలయాన్ని విమాన మండపం, భక్తులు దర్శనానికి నిలిచే చోటును జగమోహ మండపం అనీ అంటారు. దేవదాసీ విధానాన్ని తెలిపే దానిని నాట్యమండపం, స్వామికి హారతినిచ్చే ప్రదేశాన్ని భోగ మండపం అంటారు. శిఖరం మీది ధ్వజాన్ని పతిత పావన పతాకం అంటారు. ★

అలంకరణలు - దివ్యదర్శనం

జగన్నాథుడిని నిత్యం పట్టువస్త్రాలు,పుష్పాలతో, ఒక్కొక్క వారం ఒక్కొక్క రంగు వస్త్రంతో అలంక రిస్తారు. ఆదివారం ఎరుపు రంగు, సోమవారం తెలుపు,మంగళవారం పంచరంగుల వస్త్రాలు, బుధవారం పచ్చ,గురువారం పసుపు, శుక్రవారం తెలుపు, శనివారం నలుపు వస్త్రాలతో అలంకరిస్తారు. స్వామికి వివిధ రకాల ఆభరణాలతో నిత్యోత్సవం నిర్వహించినా, ఏటా నాలుగు సందర్భాలలో మాత్రమే (రథయాత్ర–ఆషాఢ శుద్ధ విదియ, విజయదశమి, కార్తిక పౌర్ణమి, ఫాల్గుణ పౌర్ణమి) నిండుగా ఆభరణాలు అలంకరిస్తారు. ఆ ఉత్సవాన్ని 'సునావేష' అంటారు. ఏడాదిలో దాదాపు 34 అలంకారాలలో స్వామి కనువిందు చేస్తారు. శ్రీమహావిష్ణువు అవతారాలు దాల్చిన తిథులలో ఆయా అవతారాలలో స్వామి దర్శనం ఇస్తారు. జ్యేష్ఠ పూర్ణిమనాడు స్నానోత్సవం అనంతరం బలరామ జగన్నాథులను గణపతి రూపాలలో అలంకరించడాన్ని 'గజవేష' అని,రథయాత్రకు రెండు రోజుల ముందు భక్తులను అనుగ్రహించే దర్శనాన్ని 'నవ యవ్వన వేష'అని, రథయాత్ర నాటి అలంకరణను 'సునావేష'అని అంటారు. భాద్రపద బహుళ దశమి నాడు వనభోజి అలంకరణలో (అగ్రజుడు బల దేవునితో గోప బాలునిగా వనభోజనానికి వెళ్లినట్లు), ఆ మరునాడు కాళీయమర్దనుడి అలంకారంలో, కార్తిక సోమవారాలలో హరిహర ఏకతత్వానికి ప్రతీకంగా శివకేశవ రూపంలో దర్శనమిస్తారు. ★

కథ

"హలో... హలో... పెద్దోడా... హలో..."

మా ఆవిడ సెల్ఫోన్లో కుస్తీ పడుతోంది... అవతల నుండి సమాధానం రావడం లేదు.

"హలో... హలో... చిన్నోడా... హలో..."

మా రెండవ వాడితోనైనా మాట్లాడాలని తాపత్రయ పడుతోంది.

"ఇద్దరి ఫోన్లూ ఎంగేజ్లో ఉన్నాయి గదూ!"

పేపర్ చదువుతున్న వాడినల్లా ... తల ఎత్తి చూచాను!

"అవునండీ! ఇద్దరి ఫోన్లూ పలకడం లేదు..." దిగులుగా అంది.

"ఇద్దరూ బిజీగా ఉండి ఉంటార్లే... అమ్మ 'మిస్సింగ్ కాల్స్' చూచి వాళ్లే ఫోన్ చేస్తారులే! స్పీకర్ ఆన్ చేసి ఉంచు".

''ఇద్దరితో మాట్లాడి రెండు రోజులైంది. ఆదివారం గదా!" ఆశగా అంది.

"ఆదివారం నాడయినా... ఇద్దరికీ తీరిక దొరకాలిగా... భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్థులే! ఆదివారం నాడే ఆటవిడుపు... వాళ్లే ఫోన్ చేస్తారులే! దిగులు పడకు...." సముదాయించాను.

''నాన్నగారూ...." స్పీకర్లోంచి వాయిస్ వినిపించింది.

"పెద్దవాడి గొంతులా ఉందండీ..." ఆలోచనగా అంది.

''వాడు ఎప్పుడైనా... 'నాన్నగారూ' అని పిలిచాడా! 'డాడీ' అనడం తప్ప..." ''నేను నాన్నగారూ! నతీష్‌ను. ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నా!" "బాగున్నావురా!" ఆప్యాయంగా అడిగాను. నతీష్ క్షణంలో జ్ఞాపకమొచ్చాడు. "జ్యోతి కూడా ఇక్కడే వుంది నాన్నగారూ!"

"నాన్నగారూ! బాగున్నారా!" జ్యోతి కంఠం వెంటనే వినిపించింది.

''ఇక్కడ నేను, అమ్మగారూ బాగున్నాముర! మీరెలా ఉన్నారు? అన్నట్లు... కరుణ, విమల, రాజేష్, నవీన్, మహేష్ వగైరా... వగైరా...

నాన్నగారూ.. నాన్నగారూ...

యం. సూర్యప్రసాదరావు

''మాస్టారూ! మేం తలపెట్టిన ఈ మహాయజ్ఞంలో మీరు పాల్గొనాలి! మూడు నెలల పాటు మీరు మాతో ఉండాలి! మీ సహాయ సహకారాలు కావాలి. ఇందుకు వేడవ్ గారు అంగీకరించాలి!'' కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ మాధవరావు రిక్వెస్ట్ చేశాడు.

''తప్పకుండా పాల్గొంటాను మాధవ్! రిటైర్మెంట్‌కు ఆరు నెలల టైమ్ ఉంది. ఈ సమయంలో ఇటువంటి సామాజిక కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టమనుకుంటాను'' నా భార్య వైపు చూచాను.

"మా పిల్లలంతా సెటిలయ్యారు. మాస్టారికి ఈ ముప్పై అయిదేళ్ల సర్వీసులో ఎందరో ఆఫీసర్లు పరిచయమున్నారు. వారి సేవలను వినియోగించుకో మాధవ్!" నా శ్రీమతి ఉచిత సలహా ఇచ్చింది!

మాధవరావుతో మా పరిచయం ఈనాటిది కాదు. అతడు మా పెద్ద అబ్బాయి క్లాస్‌మేట్.

"ఏమిటి కార్యక్రమం?" శ్రీమతి అంగీకారం మన వారంతా.... నాకు ఉత్సాహం వచ్చేసింది.

"అంతా బాగానే ఉన్నాం నాన్నగారూ...మీ చలువ వల్లే'' ఆనందం వాళ్ల గొంతుల్లో తాండవమాడుతోంది.

''నాదేముందర్రా! మేమంతా కలిసి ప్రయత్నించాం. మీరూ సహకరించారు... ఓ ఆధారం చూపించాం! అది అందుకొని మల్లెతీగలా అల్లుకొని, ఎగబాకి ఇంత వారయ్యారు. నేను నిమిత్త మాత్రుడనే" .

"మీవల్లనే కదా... నాన్నగారూ! మేం బాలకార్మిక వ్యవస్థ నుంచి బయటవడిందీ.. నిర్బంధ విద్యాపథకం ద్వారా విద్యావంతులమైందీ...."

వాళ్లు ఫోన్లో ఒకరి తరువాత ఒకరు చెప్పుకుపోతూనే ఉన్నారు.

"నిజమేనండీ.... మీరు మమేకమై నిజాయతీగా ఆ యజ్ఞాన్ని నిర్వహించబట్టే గదండీ ఇన్ని మంచి ఫలితాలు వచ్చాయి..." నా భార్య ఆరాధనా పూర్వకంగా అంటోంది.

'మాఊళ్లో బాలకార్మికులు లేరు' అనే బోర్డు ఆ ఊరు ముందు స్థాపించడంతో మా మూడు నెలల బృహత్తర కార్యక్రమం ప్రారంభమైంది.

అన్ని సమస్యలే! సమాధానం ఇవ్వలేని ప్రశ్నలే!

అక్షరాస్యత గురించి ప్రచారం చేశాం. వయోజన విద్య అవసరాన్ని వివరించాం. పిల్లల్ని పనిలో పెట్టుకొంటే ఎంత పెద్ద తప్పో, చట్టరీత్యా ఎటువంటి శిక్ష వేయవచ్చునో పోస్టర్ల ద్వారా ప్రచారం చేయించాం. దండోరాలు వేయించాం. గ్రామసభలు పెట్టించాం. హరికథలు, బుర్రకథలు, ఒగ్గు కథలు మొదలైన కళా రూపాల ద్వారా, సాంస్కృతిక కార్యక్రమాలతో వారి దృష్టిని ఆకర్షించాం. చెప్పాల్సిన విషయాలను గుండెలకు హత్తుకునేలా ప్రదర్శించాం.

అయినా మా ప్రచారం బూడిదలో పోసిన పన్నీరైంది.

"అమ్మా! మమ్మల్ని చదివించరూ! అయ్యా! మమ్మల్ని చదివించరూ!' అంటూ

కొందరు బాలకార్మికుల చేత వీధివీధినా ప్రదర్శనలు ఇప్పించాం.

మా కష్టానికి తగిన స్పందన రాలేదు. మమ్మల్ని చూడగానే జనం పారిపోయే వారు. ఎదురుపడి నోటికొచ్చినట్లు తిట్టేవారు.

లభించిన తరువాత అడిగాను.

"మనం ఓ గ్రామాన్ని దత్తత తీసుకోవాలి! బాల కార్మిక వ్యవస్థ నుంచి గ్రామానికి విముక్తి కలిగించాలి! విద్యాహక్కు చట్టాన్ని విజయవంతం చేయాలి! ఆరు నుండి పధ్నాలుగేళ్లలోపు బాలకార్మికుల్ని బడిబాట పట్టించాలి! వాళ్లను విద్యా వంతులను చేయాలి!" ఇంకా అనేక సామాజిక కార్యక్రమాలున్నాయి" మాధవరావు వివరించాడు.

ఇంటికి కావలసిన మూడు నెలల సరంజామా అంతా సమకూర్చి మాధవరావు వెంట సూట్‌కేసుతో బయలుదేరాను. మాతో మరో ముగ్గురు ఔత్సాహికులు ఒకరు తరువాత వచ్చి కలిసిపోయారు.

"మీ పిల్లల్ని బడిలో చేర్పించండి' అర్థించాము!

"మాకు తిండి ఎవరు పెడతారు?" ప్రశ్న ఎదురైంది.

"మీ పిల్లల్ని బాలకార్మికులుగా మార్చకండి" ప్రార్థించాము!

"ఈ అవిటోళ్లకి అన్నం ఎవరు ఇస్తారు?"

"మీ పిల్లల్ని విద్యావంతుల్ని చేస్తాం!" హామీ ఇచ్చాము.

"మాకు గంజినీళ్లు ఎవరు పోస్తారు?"

పిల్లల్ని పని మానిపించమంటే కొట్టడానికి వచ్చేవారు.

''కిం కర్తవ్యమ్?'' మాధవరావు తల పట్టుకున్నాడు.

"మాధవ్! ఈ సమస్యలకన్నింటికీ మూలం ఆర్థిక స్థితిగతులు. రెక్కాడితే గాని డొక్కాడని జనం. పిల్లల్ని బడికి పంపించే స్థితిమతం లేదు. తలకు మించిన అప్పులున్నట్లున్నాయి! వాళ్లను ఆర్థికంగా ఆదుకోగలిగితే..మనం అనుకున్న వని సాధించగలుగుతాం" సాలోచనగా అన్నాను.

"కానీ... సమస్యలు చాలా ఉన్నాయి మాస్టారూ!" బ్యాంక్ ఉద్యోగి రాజేష్ అంటే...

''అన్ని సమస్యలను మనం పరిష్కరించగలుగుతామా!" పంచాయతీ ఉద్యోగి పరమేశం అన్నాడు. "కొన్నయినా పరిష్కరిస్తేనే గమ్యం చేరగలుగుతాం" యూత్ కో ఆర్డినేటర్ యుగంధర్ అన్నాడు. ''ఇది ఒక బహుముఖ వ్యూహం!'' ఇంతలో నా ఆలోచనలు ఓ రూపుదిద్దుకున్నాయి.

''ఎలా మాస్టారూ?'' టీచర్ పురుషోత్తమ్ అడిగాడు.

"ఎక్కువ మంది బాలకార్మికులను బడికి పంపిన వాళ్లకు ఉచితంగా కుళాయి కనెక్షన్ ఇప్పిస్తామందాం"

''బావుంది మాస్టారూ!'' మాధవ్ సంతోషం వ్యక్తం చేశాడు.

"ఇంకా చెబుతాను. వృద్ధాప్యపు పెన్షన్లు ఇప్పించుదాం. బడికి వెళ్లే పిల్లలకు ప్రోత్సాహకాలు ఇప్పిద్దాం! ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంచుదాం! గ్రామ సభలలో ప్రతిజ్ఞలు చేయించుదాం!"... చేయవలసిన కార్యక్రమాలను వివరించా. మరునాడే ఆరుగురం త్రికరణ శుద్ధిగా కార్యాచరణ ప్రారంభించాం.

రాళ్లను కొట్టే వడ్డెర కుటుంబాలలో వయసుకు మించిన పనిచేసే పిల్లల కష్టనష్టాలను వివరించాం. బడిలో చేర్పిస్తే...వాళ్ల బతుకులు ఎలా బాగుపడుతాయో గ్రామాభివృద్ధి కమిటీ సమావేశాల్లో వివరించాం. పిల్లలను బడికి పం పిన వారికి పావలా వడ్డీకి రుణం ఇప్పిస్తామని ప్రతిపాదన పెట్టాం.

శుక్రవారం మత ప్రార్థనల తరువాత మత పెద్దలనందరినీ సమావేశ పరచి వారితో చర్చించి పిల్లలను బడికి పంపుతామని 'అల్లా' సాక్షిగా ప్రమాణం చేయించాం.

బీడీ ఫ్యాక్టరీలో పనిచేసే అమ్మాయిలను బడికి పంపుతామని ప్రమాణం చేయించాం. రైతులతో నేలతల్లి సాక్షిగా ప్రమాణం చేయించాం.

"ఇంతటితో సరిపోదు. పిల్లల్ని బడికి పంపించే వాళ్లకు రచ్చబండ సాక్షిగా సన్మానం చేద్దాము" ప్రపోజల్ పెట్టాను.

మరునాడే గ్రామసభలో సైకిల్ షాపు యజమాని తన కొడుకును పని మాని పిస్తానని ప్రకటించాడు.

వెంటనే పూలమాలతో సన్మానించాం.

ఆ పాజిటివ్ దృక్పథం పని చేసింది.

సన్మానం అందుకుంటున్న వారి సంఖ్య దినదిన ప్రవర్ధమానంగా పెరిగి పోయింది.

అనాథలు నివాసముంటున్న ఓ గుడిసె ముందు మా కార్యక్రమం ఆగిపోయింది. "వీరిని దత్తత తీసుకొని ఎవరైనా చదివిస్తే బావుంటుంది" ప్రపోజల్ పెట్టాను.

మేం వీళ్లకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పిస్తాం. కావలసిన పుస్తకాలు యిచ్చి మీరు చదివిస్తారా!" గ్రామసభలో గ్రామపెద్దలు ప్రతిపాదించారు.

వాళ్లు పదిహేనుమంది అనాథలు...

సతీష్, జ్యోతి, కరుణ, విమల, రాజేష్, నవీన్, మహేష్ వగైరా... వగైరా...

పుట్టకతోనే తల్లి వదలి వేసిన కొందరు...

యాక్సిడెంట్‌లో అయిన వాళ్లంతా పోగా.. మిగిలిన వాళ్లు కొందరు...

తల్లిని తండ్రి చంపి జైలుకెళ్తే మిగిలిన వాళ్లు మరి కొందరు...

అక్రమ సంబంధం కలిగిన తండ్రిని చంపించి తల్లి జైలు కెళ్లగా అనాథలైన వాళ్లు కొందరు...

తుఫాను భీభత్సం తరువాత మిగిలిన వాళ్లు మరి కొందరు...

అందరూ అందంగా, ఆరోగ్యంగా చింపిరి చింపిరి గుడ్డల్లో ముత్యాల వంటి బిడ్డల్లా... శాపవశాత్తు గంధర్వలోకం నుండి భూలోకానికి వచ్చి పడిన దేవదూతల్లా ఉన్నారు... పరిశీలిస్తుంటే...!

"వీళ్లను ఎన్రోల్ చేసుకోవాలంటే... ఒక ప్రాబ్లెమ్ వస్తుంది మాస్టారూ!"

మాధవరావు సాలోచనగా అన్నాడు.

ఏమిటన్నట్లుగా ప్రశ్నార్థకంగా చూచాను.

"వీళ్ల దరఖాస్తు ఫారాలను పూర్తి చేస్తాము. వీళ్లకు తండ్రిగా, సంరక్షకుడిగా ఒకరిపేరు రాయాలి...! వారు సంతకం పెట్టాలి.. అడ్రస్ వివరాలు ఇవ్వాలి"

"ఎవరి పేరయినా రాయవచ్చునా?" నేను అడిగాను.

''రాయవచ్చనుకోండి..వాళ్లు సంతకం పెట్టాలిగా.." అందరి వైపూ పరిశీలనగా చూచాను! నిశ్శబ్దంగా ఉన్నారు. భావరహితంగా చూస్తున్నారు.

"అందరికీ తండ్రిగా నాపేరు, అడ్రస్ రాయి. నేనే సంతకాలు చేస్తాను.." నిశ్చయంగా అన్నాను.

"మాస్టారూ!" మాధవరావు ఆశ్చర్యపోయాడు.

"నిజమే మాధవరావ్! నాపిల్లలు ముగ్గురు కాదు. వీళ్ళతో కలిపి పద్దెనిమిది మంది!" సంతోషంగా అన్నాను. అక్కడితో నాబాధ్యత పెంచుకున్నాను. తెలిసిన అధికారులందరి సహాయ సహకారాలతో పిల్లల్ని బడిలో చేర్పించి, బడిబాట పట్టించాం. బాలకార్మిక వ్యవస్థను రూపుమాప గలిగాం.

మా మూడు నెలల ప్రాజెక్ట్ పూర్తయింది.

విజయోత్సవ సభ ప్రారంభమైంది. ప్రాజెక్ట్ డైరెక్టర్ అధ్యక్షతన జిల్లా, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

"ఇది ప్రభుత్వ పథకం కాదు. ఇది ప్రజల పథకం. ఈ పథకంలో డ్వాక్రా గ్రూపుల సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలూ చురుకుగా పాల్గొన్నారు. యువజన సంఘాలు, యూత్ సర్వీస్ సభ్యులూ, అనేక స్వచ్ఛంద సంస్థలూ తోడ్పాటు వల్లనే ఈ పథకం విజయవంత మైంది. ఇది మా గొప్పతనం కాదు." ఒక్కొక్కరం అనుభవాలు వివరించాం.

"ప్రజలే ఇన్ఫార్మర్ వ్యవస్థ ఏర్పరచుకున్నారు. బాలకార్మికులు ఎవరైనా కనిపిస్తే అధికారులకు క్షణాల్లో సమాచారం అందించే వారు. అవసర మైనప్పుడు పోలీసు వ్యవస్థ ఎంతో ఉపయోగ పడింది."

"రైతులు పొలాల్లో బోరుబావులు వేయించుకోవ డాని ఇక బ్యాంకుల నుండి సకాలంలో రుణాలు ఇప్పించాం."

"చిన్నగూడు కట్టుకోవడానికి ఇంటిల్లిపాదీ రెక్కలు ముక్కలు చేసుకునే తరుణం లో కొందరికి గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు కట్టించి ఇప్పించాం"

"పి.హెచ్.సి కేంద్రాన్ని నెలకొల్పి అనారోగ్యం బారిన పడిన గ్రామస్థులందరికీ 'బీమా' పథకంతో అరోగ్యప్రదానం చేయించాం."

"వడ్డీ వ్యాపారస్తులకు నయాన్నో, భయాన్నో నచ్చచెప్పి, అధిక వడ్డీ తగ్గించి అప్పులను తగ్గించి, రద్దు చేయించి అప్పులపాలైన కుటుంబాలకు ధైర్యం కల్పించాం. ఇవన్నీ ఈ ప్రాజెక్ట్ విజయసాధనలో ఉయోగపడ్డాయని మనవి చేస్తున్నాం" ప్రాజెక్ట్ సఫల మైనందులకు మాధవరావు సంతోషం ప్రకటించాడు.

"ఇదొక మహాయజ్ఞం! ఈ మహాయజ్ఞంలో పాల్గొన్న వారంతా మహానీయులే! ఈ మహా యజ్ఞంలోని రుత్విక్కులందరికీ అభినందనలు చెబుతున్నాను.'' అధ్యక్షుల వారు ఆనందం వ్యక్తపరచారు.

''ఇందులో వడ్డీ వ్యాపారస్తులపైనగానీ, భూస్వాములపైన గానీ ఒక కేసు పెట్టలేదు. ఒక్క పైసా జరిమానా విధించలేదు..." జీపీడీవో వివరణ ఇచ్చారు.

"రవాణాలేని ఈ ప్రాంతానికి రహదారులు వేయించాం. మంచినీటి సదు పాయం కల్పించాం!" తహసిల్దార్ చెప్పారు.

"ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి హైస్కూలు స్థాయి వరకు విద్యావ్యవస్థను ఈ ఊరికి రప్పించాము!" యం.ఇ.వో ఉన్నత చదువు కోసం ఏర్పరచిన సదుపాయాలు వివరించారు.

"వ్యాపారుల ఇళ్ల ముందు ధర్నాలు చేశాము. వారిని సామాజికంగా బహి ష్కరించాం! విముక్తి చెందిన బాలకార్మికుల చేత యజమానులకు దండలు వేయించాం.." జ్ఞాపకాల సుడులు తిరుగుతూనే ఉన్నాయి.

"అన్నీ ఒక ఎత్తైతే.. మనం వచ్చే ముందు ఆ అనాథ పిల్లలంతా మీ కాళ్లను చుట్టేసి 'నాన్నగారూ.. నాన్నగారూ..'' అంటూ బావురుమనడం నా జీవితంలో మరచిపోలేని కలచి వేసే సంఘటన.." శ్రీమతి మాటల్తో ఇహంలోకి వచ్చేశాను.. "డాడీ.. డాడీ.. డాడీ..!" ఓ ఫోన్లోంచి మావాడి గొంతు వినిపించింది.

"డాడీ.. డాడీ.. కంటే.. నాన్నగారూ! బాగుంది గదండీ!!"

శ్రీమతి ఆత్మీయంగా అంటుంటే.. ఔనని తన్మయంగా తలూపాను. ★



ఆపరేషన్ 'పోలో'.. ఆద్యంతాలు...

హైదరాబాద్ సంస్థానంలో ఉద్యమ తీవ్రత పెరిగింది. అదే స్థాయిలో రజాకారుల దౌర్జన్యాలూ పెచ్చుమీరాయి. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకై పోరాడిన ప్రజలపై మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అండదండలతో నిజాం దమనకాండ సాగింది. గత్యంతరంలేని విపత్కర పరిస్థితుల్లో ప్రత్యక్ష చర్యకు పూనుకోవలసి వచ్చింది. పోరాట దళాలు, సరిహద్దు శిబిరాలు ఏర్పాటయ్యాయి. ఆర్య సమాజనేతలు వినాయకరావు, బస్సీలాల్‌జీ వ్యాస్, బి.కిషన్‌లాల్ వంటివారు ఆయుధాలు సేకరించి ఆత్మ రక్షణార్థం ప్రజలకు ఇవ్వాల్సి వచ్చింది. అనితర సాధ్యమైన త్యాగాలు చేసిన మన స్వాతంత్ర్య యోధుల కల సాకారమయ్యే తరుణం ఆసన్నమైంది. జూన్ 3, 1947న బ్రిటిష్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. ఆగస్టు 15, 1947 కల్లా భారతీయులకు అధికార బదలీ జరుగుతుందన్నదే దాని సారాంశం.

అయితే, భారత్‌లోని సుమారు 565 సంస్థానాలు భారత్‌లో కాని, పాకిస్తాన్‌లోకాని చేరవచ్చని; రక్షణ, విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్లకు సంబంధించి ఒక ఒప్పందం చేసుకుంటే సరిపోతుందనీ, తతిమ్మా విషయాల్లో స్వతంత్రంగా కూడా ఉండవచ్చునని మౌంట్‌బాటన్ ఒక దుర్మార్గపు

కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

మెలిక పెట్టాడు. ఈ ప్రకటనను సాకుగా తీసుకుని నిజాం భారత్ యూనియన్‌లో చేర నిరాకరించాడు. ఆగస్టు 27,1947న ఒక ఫర్మానా జారీ చేశాడు. 'భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత తలెత్తిన సమస్యల పట్ల నా వైఖరిని జూన్, 1947లో విడుదల చేసిన నా ఫర్మానాలోనూ, ఆగస్టు 14,1947న నేను చేసిన ప్రసంగంలోనూ వెల్లడించాను. నా సంస్థానానికి సంబంధించినంతవరకు బ్రిటిష్‌వారు వైదొలగడంతోనే నేను స్వతంత్రుడనవుతాను. ఆ విధంగానే ఆగస్టు, 15,1947నే ఆ స్వయంప్రతిపత్తి నాకు వచ్చింది' అని పేర్కొన్నాడు.

1947 ప్రారంభంలో మహమ్మదాలీ జిన్నా హైదరాబాదులో ప్రసంగిస్తూ, 'కోడి మెడను విరిచినట్లుగా హిందువుల మెడలను విరిచేస్తాం. ముల్లంగి కాడల్లా తుంచేస్తాం' అని రెచ్చగొడుతూ మాట్లాడాడు. ఒక రాజ్యం సాధించడానికి జిన్నా మతాన్ని ఆశ్రయించాడు. ఉన్న సంస్థానాన్ని రక్షించుకోవడానికి నిజాం నవాబు కూడా మతాన్ని ఆశ్రయించాడు. తన పాత 'అనల్ మాలిక్' సిద్ధాంతానికి మెరుగులు దిద్దాడు.

రజాకార్ నాయకుడు ఖాశిం రజ్వీ క్రూరుడు, నీచుడు, మత దురహంకారి. అతని సభలకు వేలమంది వచ్చి గంటల తరబడి వినేవారు. 'అతడి భాషా ప్రయోగం అత్యంత రమణీయం' అని దాశరథి కూడా ఒప్పుకున్నారు. 'లాల్ ఖిలేపర్ అసఫ్‌జాహీ జండా లహెరాయెగా. ఔర్ హమారీ తల్వారే మఛీ బందర్‌కే ఖలీజె బంగాల్‌మే దోయెంగె' (లాల్‌ఖిలా మీద అసఫ్‌జాహీ పతాకం రెపరెపలాడుతుంది. మన కరవాలాలు బందర్ బంగాళాఖాతంలో కడుగుతాం). రజ్వీ ఉపన్యాసాలు ఉర్దూలో చదవడానికి 'రహన్మా-ఏ-దక్కన్' దినపత్రిక తెప్పించుకునేవారు కొందరు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎదురైన పెద్ద సమస్య హైదరాబాద్ సంస్థానం. పెద్ద బెడద నిజాం నవాబు. ఇతడు కొంప కాలేటప్పుడు వాసం

వీక్కోవాలనుకున్నాడు. మరిన్ని సమస్యలు సృష్టించాడు. భారత ప్రభుత్వమనే మత్తగజం చెవిలో నిజాం మశకం దూరి బాధించింది.

నిజాం నవాబు సైన్యాలు పెరుగుతున్నాయని పుకార్లు బయలుదేరాయి. పాకిస్తాన్ నుంచి అయిదు లక్షల మందిని నిజాం నియమించుకున్నాడని మద్రాసు ప్రెసిడెన్సీ ప్రధాని రెడ్డియార్ ప్రకటించాడు. నిజాంసేన దాడి చేస్తే తన రాష్ట్రానికే ప్రమాదం వాటిల్ల వచ్చునని భయపడ్డాడు. దొంగచాటుగా సిడ్నీ కాటన్ ఆయుధాలు చేరవేస్తున్నాడు. వీటన్నింటితో భీతావహ వాతావరణం ఏర్పడింది. వీటన్నింటి దృష్ట్యా 1948 జనవరిలోనే సైన్యాన్ని భారత ప్రభుత్వం హెచ్చరించింది. 'హైదరాబాదు సైన్యాలు భారతదేశం మీద దండెత్తే వీలు లేకుండా చూడాలి.

అందుకు ప్రణాళిక సిద్ధం చేయాలి' అని జనవరి 20, 1948న సైనిక ప్రధాన కార్యాలయం సదరన్ కమాండ్‌ను ఆదేశించింది. హైదరాబాదు సైన్యానికి దాడి చేసేశక్తి లేదని సదరన్ కమాండ్ నివేదిక ఇచ్చింది.ఈ ప్రణాళికకు 'పోలో' అని (1948 ఫిబ్రవరిలో) పేరు పెట్టారు. హైదరాబాద్ పోలో ఆటకు ప్రసిద్ధి. అందుకే ఆ పేరు ఖరారు చేశారు.

ఆపరేషన్ పోలో సన్నాహాలు పూర్తి అయినాయి. ఏప్రిల్ 6, 1948న జనరల్ అటల్ అంచనా ప్రకారం సైన్యం రోజుకు 30 మైళ్లు పురోగమించగలదు. నిజాం వైపు నుండి గట్టి ప్రతిఘటన ఉన్నా ఆ పురోగమనం సాధ్యమే. షోలాపూర్ –హైదరాబాద్ మధ్య దూరం 186 మైళ్లు. చొచ్చుకుపోవడానికి 15 రోజులు పడుతుంది. పోలో వ్యూహాన్ని గవర్నర్ జనరల్‌కు సైతం తెలియనంత రహస్యంగా ఉంచారు. తన పదవీకాలంలో హైదరాబాద్ మీద సాయుధ చర్య తీసుకోబోమని గవర్నర్ జనరల్‌కు నెహ్రూ మాట ఇచ్చారు కాబట్టి మౌంట్‌బాటన్ ఉండగా సైనిక చర్య సాధ్యపడదు. అందుకే జూలై చివరికి ప్రణాళిక సిద్ధమయింది. 22 వేల మంది సైన్యానికి 22 రోజులు సరిపడా ఆహారం సిద్ధంచేసి మేజర్ జనరల్ జయంత్‌నాథ్ చౌదరి సైనిక చర్య నిర్వహణకు నియమించారు. అయితే ఒక చిక్కు వచ్చిపడింది. గూఢాచారి దళం పటిష్టంగా లేదు. ఆ లోటును కె.ఎమ్.మున్షీ నుగమం చేశాడు. ఆయన హైదరాబాద్ సైన్యంలోని ఓ అధికారిని లోబరచుకొని సైనిక వివరాలు రాబట్టగలిగాడు. దానితో జె.ఎన్.చౌదరికి హైదరాబాదును సునాయాసంగా జయించగలమనే నమ్మకం కలిగింది.

భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబరు 12,1948 అర్ధరాత్రి దాడి ప్రారంభమైంది. సిక్కుసేన 13 సెప్టెంబర్ ఉదయానికి 'జల్కోట' గ్రామాన్ని స్వాధీనం చేసుకుంది. సాయంత్రానికి 61 మైళ్లు లోపలికి చొచ్చుకువచ్చి 'ఉమర్‌గా'ను పట్టుకున్నారు. తూర్పున గూర్ఖాసైన్యం 13 ఉదయం దాడి ప్రారంభించి 'మునగాల'ను సునాయాసంగా ఆక్రమించింది. దక్షిణంలో రాయచూర్ ప్రాంతంలో తుంగభద్ర వంతెన ఆక్రమించుకుని 'జింగెరా' చేరుకున్నారు. ఉత్తరంలో మాత్రం రజాకార్లు మిడతల దండులా భారత సైన్యం మీద పడ్డారు. అయినా సాయంత్రానికి భారతసైన్యం 'హింగోలీ' చేరుకుంది.

హైదరాబాద్ వాయుదళం పటిష్టమైనదన్న ఊహను భగ్నం చేస్తూ, తొలి కొన్ని గంటలలోనే గగనతలం వశపరుచుకున్నారు. మహా వాయుదళానికి వరంగల్‌లో ఒకటి, బీదర్‌లో రెండు విమానాలున్నాయి. సిడ్నీ కాటన్ తెచ్చిన విమాన విధ్వంసానికి డ్రైవర్ లేదు. ప్రజలు నిద్రలేవక ముందే వాయుసేన లొంగిపోయింది.

మేజర్ ప్రెడ్డీప్రీ మాంటల్ నాయకత్వంలోని జాల్నా ఔరంగాబాద్ సెక్టర్‌లో నిరాటంకంగా గూర్ఖాసేన సాగిపోతుండగా, తోవలో ఓ గ్రామంలోని దుస్థితి ఆయన కంటపడింది. పూరిళ్లు, మట్టిమిద్దెలు, ఆకలితో ఉన్న జనం, ముక్కు కారుతున్న పిల్లలు కనిపించారు. అతనికి జాలి కలిగింది. తుపాకీ పక్కన పెట్టి గ్రామసేవ, సమాజసేవ ప్రారంభించాడు. అప్పటి నుండి దానిపేరు "ప్రెడ్డీనగర్" అయ్యింది.

నిజాం సైన్యాల ప్రధానాధికారి మేజర్ జనరల్ ఎద్రోస్‌ను మున్షీ పిలిపించాడు. లొంగుబాటుకు సంబంధించిన పత్రం నిజాం దక్కన్ రేడియోలో చదివి వినిపిం చాడు. నిజాం తన పదవీచ్యుత శాసనాన్ని తానే చదివాడు. సెప్టెంబరు 17, 1948న హైదరాబాద్‌కు స్వాతంత్ర్యం వచ్చింది. ★

చవుదరి చెవ్వు పట్టి గుంజ్కు పోయి పటేల్ ముం

సన్నాసాయన ఢిల్లీకి ఉరికిండు. సన్నాసాయన ఎవరయా అంటే రామానంద తీర్థ. మల్లగాయన ఢిల్లీకెందుకు ఉరికె? అరె ఎరకయిత లేదా? నైజామోడు మందిని నరకబట్టె – ఆడోళ్లను చెరచబట్టె –కొంపలు దోచబట్టె తగల పెట్టబట్టె–అవు ఎరకయి తాంది! ఢిల్లీల యాడికి పోయిండా మల్ల! యాడికి పోతాడే – పటేల్ తానికి పోయిండు. ఓర్యవ్వ ఊళ్లల్లనీ తెల్వి దొంగల్తోల మన పటేళ్లు కారే–సర్దార్ వల్లభాయ్ పటేల్! ఈ కొత్త పటేల్ యాడికెల్లొచ్చె? నీ యవ్వ నీ దిమాక్ సరిగ్గా లేదు! వల్లభాయ్ గారే కద. భారత సైనికులను నడిపిచ్చేటి మంత్రి. అట్లు చెప్పరాదు మల్ల పటేలంటే నాకు ఎర్కలేదు. సర్లే సన్నాసాయన పటేల్ కాడికి పోయిండు. అటెన్క కథ చెప్పు.

సన్నాసాయన పోయేటార్కల్ల పటేల్ పండి ఉన్నడు. ఏమన్నా భీమారేమో పాపం! ఎహే పటేలంటే ఉక్కు మనిషి. బీమార్ గీమార్‌రేం లేదు. ఆరాం చేస్తాండు, పెద్దోండ్లు ఆరామ్ చేయక పని చేస్తారే? చెప్పనిస్తవా అడ్డపుల్ల లేస్తుంటావా? ఎర్క లేక అడుగుతున్నా–కోపమెందు కయితవు జర సమ్జాయించి చెప్పు. సన్నాసాయన పటేల్‌కాడికి పోయిండు. పటేల్ పన్నడు, అటెన్క కథ చెప్పు.

సన్నాసాయన పన్న పటేల్ను చూసిండు, మండి పడ్డడు. సన్నాసోడికి సతకోపం వస్తదా? మల్ల లగాయించినవ్! నోర్మూస్తవా! అట్లెందుకంటవే ఎర్కలేక అడిగిన ఇడమర్చి చెప్పరాదు. ఇక అడగన్లే సన్నాసాయనకు కోపం వచ్చింది. అటెన్క కథ చెప్పు.

సన్నాసాయన పటేల్ను దులిపి పెట్టిండు. పటేలూరకున్నాడా?

మల్ల అడ్డ మొస్తున్నావు. ఊరుకోక ఏం చేస్తాడు? ఈడ రాజ్యం తగల బడ్తాంది. ఆడనేమో ఆయన నిద్రపోతాండు. వచ్చినాయన సన్నాసాయన. శాపం పెడ్తాడేమోనని బుగులు పడ్డాడు.

గది పర్లేదే! ఏమని దులిపిందో చెప్పక పోతివి. చెప్పమంటావా? ఇను, ఆడ నైజామోడు రక్కసుడయిండు. ఆడోల్లును చెరుస్తాండు, మునులను బందిస్తాండు, యాగ గుండాలల్లా సారా పోస్తాండు. కల్లు పోస్తాండు, నువ్వేమో ఆ సామి పామ్మీద పన్నట్టు పన్నవ్. ఏమనుకుంటున్నావ్ అన్నాడు. దోసిల్ల నీళ్లు పట్టిండు శపించెటందుకు. ఎర్క లేక అడుగత, ఇంక శపించే టోల్లున్నారె కలిఝంల! మల్ల అడ్డ మోస్తున్నావ్, చెపుతే ఇంటలేవు. అరె ఆయన తాన అన్ని శక్తులుండ బట్టె పటేల్ను గన్ని మాటలన్నాడు. ఇంకొకలకు అంత తడాక ఉంటాదా? నరె సన్నాసాయన దులిపిండయా – పటేలాయన ఏం చేసిండు?

పటేలాయన దిగ్గున లేచి కూచున్నాడు. కాల్పొక్త కొప్పదకుండి అన్నాడు. సన్నాసాయన్ను కూకుండ పెట్టిండు. ఇంతకు నన్నెం చేయమంటారు అనిడిగిండు. అంత గమ్మత్తుగున్నది. సన్నాసాయన దులుపుడు– పటేల్ కాల్పట్టుకొనుడు. కోప్పడకే అన్న అటెన్క చెప్పు. సన్నాసాయన అన్నాడు, పటేల! ఇంక నన్నే అడుగుతవ్. జల్ది చౌదరిని పిలిపిచ్చు. పట్నం పంపిచ్చు. నిజాంను పట్టి తెప్పిచ్చు. సన్నాసి హుకుం జారీ చేసిండు. నోర్మూసుకుంట ముంగలికత చెప్పు.

"గట్లనే బాంచెన్" అన్నాడు పటేల్. చవుదరిని పిలిపించాడు. చవుదరి బీడీ తాగుతున్నాడు, పారేసిండు, వచ్చిండు, చవుదరీ నీ డ్రస్సు యాడున్నది అంట అడిగిండు పటేల్. చిలుకొయ్యకు తగిలించి వచ్చిన అంటన్నడు. చవుదరి జల్ది దిరీస్సేసుకుని రమ్మంట చవుదరిని పంపిండు.

ఒక్క మాటడుగుత ఏమనుకోకన్న? అంత పటేల్ ముంగలికి చవుదరి దిరస్స లేకుండా ఎట్లు వచ్చె? బీడీ తాక్కుంట ఎట్లకూకునే?

ఫకీరు ముందే చెప్పాడు తెలుసా?

అసఫ్ జాహీ రాజవంశ స్థాపకుడు అసఫ్‌జాహీ ఖ్రుద్దీన్ నిజాం ఉల్ ముల్క్. ఔరంగాబాద్‌ను రాజధానిగా పరిపాలన ప్రారంభించాడు. కానీ మహారాష్ట్రులను ఎదుర్కోలేక రాజధానిని హైదరాబాదుకు మార్చుకున్నాడు. తన భుజబలం, బుద్ధిబలం, సామర్థ్యంతో దక్కన్ సామ్రాజ్యాన్ని నిర్మించాడు.

అయితే ఖ్రుద్దీన్ గురించి ఓ కథ ప్రచారంలో ఉంది. అతడు ఒకసారి వేటకు వెళ్లాడు. అనేక జంతువులను వేటాడాడు కానీ ఒక మృగం తప్పించుకుంది. దాని వెంటే పరిగెత్తాడు. తన శిబిరానికి దూరమయ్యాడు. డస్సిపోయాడు. దూరంగా ఓ కుటీరం కనిపించింది. అది ఒక ఫకీరుది. ఫకీరును నీళ్ల కోసం అర్థించాడు సమ్రాట్టు. ఖ్రుద్దీన్ నీళ్లు తాగి నీడలో కూర్చున్నాడు. ఆకలి మండిపోతుంది.

"ఆకలిగా ఉందా నాయనా?" అడిగాడు ఫకీరు.

"అవునన్నాడు, ఆకలి ముందు సామ్రాజ్యాలు ఎందుకూ కొరగావని అర్థమైంది. అన్నం పెట్టండి! బడా జాగీరు ఇస్తాను" అన్నాడు నవాబు.

"ఆకలి ముందు సామ్రాజ్యాలు కొరగావన్నావు. ఒక జాగీరు ఇచ్చి అన్నం కొనాలనుకుంటున్నావు. మేము ఫకీరులం. అన్నం అమ్ముకోం, ఆకలి తీరుస్తాం, రొట్టెలు తెస్తాను, నిలువు" అని ఆ ఫకీరు ఒక పళ్లెంలో రొట్టెలు తెచ్చి ఖ్రుద్దీన్ కు ఒక్కొక్కటీ ఇచ్చాడు. ఆకలితో ఏడు రొట్టెలు తిన్నాడు. మరొకటి తినమని బలవంతం చేసినా ఖ్రుద్దీన్ తినలేక పోయాడు.

అప్పుడు ఖ్రుద్దీన్ తాను సుల్తానుని తెలియపరిచాడు. కావలసింది కోరుకొమ్మన్నాడు.

"ఇచ్చేవాడు భగవంతుడు నాయనా! నీకు సామ్రాజ్యాన్నిచ్చాడు. నాకు ఈ కుటీరాన్నిచ్చాడు. నాకు ఇంతవరకే అర్హత. ఇంతకుమించి కోరే అధికారం నాకు లేదు. నాయనా! అసఫ్‌జాహీ వంశం ఎంతకాలం ఏలుతుందని అనుకుంటున్నావు?" అడిగాడు ఫకీరు.

"సూర్యచంద్రులున్నంత వరకూ" అన్నాడు సుల్తాన్.

"పిచ్చివాడా! ఈ విశ్వంలో భగవంతుడు తప్ప ఏదీ శాశ్వతం కాదు. అసఫ్ జాహీ వంశం ఏడుతరాలు మాత్రమే ఏలగలదు" అన్నాడు ఫకీరు.

"జనాబ్! అలా అనకండి! నా వంశం కలకాలం నిలవాలని దీవించండి!".

"వెర్రివాడా! నీవు ఏడు రొట్టెలే తిన్నావు! బలవంతం చేసినా మరొకటి తినకపోతివి. నీవు ఏడు తరాలు అడుక్కున్నావ్. భగవంతుడు అంతే ఇచ్చాడు. తృప్తిపడు. వెళ్లిరా" అన్నాడు ఫకీరు. ★

గల నిలబెట్టిండు!

అన్న! నీ భేజల పెండ ఉన్నదే! పటేల్ పండిండు గద! గందుకే చవుదరి దిరస్సు ఇడిచిండు– బీడీ తాగుతున్నాడు. ఇంకేమన్న అడిగెడిదుంటె గిప్పుడే అడుగు. అటెన్క చెప్ప. ఇప్పుడు ఎట్ల అడుగుతలేగని చవుదరి ముచ్చట చెప్పు.

చవుదరి దిరస్సు ఏసుకొని వచ్చిండు. పటేలుకు సలాం పెట్టిండు. నిక్కి నిల బడ్డడు, పటేల్ చవుదరితోని అన్నాడు–చెప్పెడిది బాగా ఇను. దిమాగ్లా ఎక్కించుకో. తీర ఆడ్కిపోయి గప్లత్ల ఇంకొకన్ని పట్టుకొచ్చెవు! పీరన్ హైదరాబాద్ షోగా నైజాముు ఈడికి గుంజ్కరా. ఈడ ఉన్నట్లు రావెలె. మేము చాయ్ తాగుతుంటాం. నీ యవ్వగా చవుదరి నా సోంటోడున్నట్లున్నాడు. ఇంతకు వానికి దిమాగ్‌కు ఎక్కిందంటావ్?

అరె నీ అఖల్ల మన్నువడ! చవుదర సామాన్నుడనుకున్నావా? పట్నం వచ్చిండు, నిజాంగల్ల పట్టిండు. వాడు ఉచ్చ పోసుకున్నాడు. చెప్పినట్టు ఇంటనన్నడు. అట్ల యితే ముంగల పోయి పైజమా బద్దాయించ్కరమ్మన్నడు. చవుదరి వాసన పట్టలేక పోయిండు.

నైజామోడేమన్నడు ఇన్నవ? చెప్పకనే పోతివి, ఎట్టింట! నైజామన్నడంటే నాకు ఒక్కటే పైజమున్నది. ఇట్లనే వస్తనన్నడు! ఓర్యవ్వవీన్ని ఇట్లెట్ల పట్క పోదును అంట పాత పైజమా తెప్పిచ్చిచ్చిండు చవుదరి.

చవుదరి పదహారు బండ్లు కట్టిండు, ఎనక బండిలో నైజాముు కూకుండ బెట్టిండు. చవుదరి ముంగలి బండ్ల కూకున్నాడు, అంతదూరం గంటె నిజామోడు పారిపోకుండటడా అని. మల్ల ఏం చేస్తడయ్యాగా నిజామోని శ్వేర్వాణీ వానన పట్టలేకపోయింది. గదేంటే గమ్మతు గంటవు. గంత వాసనుంటాదే! నీ యవ్వ నీకేమెర్క. వాడు గద్దె కెక్కిన్నాడు తొడిగిండు, ఇడ్వలేదు. ఉత్కలేదు సరెగని నిజామోడు డిల్లీ చేరెనే. చవుదరి చెవ్వు పట్టి గుంజ్కపోయి పటేల్ ముంగల నిలబెట్టాడు. నిజామోడు పటేల్‌ను చూచిండు రొండు మూసుకున్నాడు. చలిజరం వచ్చినట్లు వణికిండు నిలబడ్డాడు.

"ఏమ్రా! ఏమో నఖ్రాలు చేస్తున్నవట" అన్నాడు పటేల్ అట్ల వంగనే నిజాం పటేల్ కాల్ల మీద పడ్డాడు. బాంచెను, కాల్మొక్త – గులాపొన్నయిత మానం పోయింది, పానం దక్కించు" అని బతిమాలాడిండు.

అరె భడివే మేం కూరగాయలు తినేటోల్లం, నిన్ను చంపి ఏం చేస్తం బేగే చవుదరి చెప్పినట్లు ఇనుకో. నువ్వు డిల్లీలవద్ద, లత్తు కొద్దది. పట్నం పొమ్మన్నడు చవుదరి "తిరంగ" అందించాడు చార్‌మినార్ మీద ఎగరెయ్యమన్నడు. పంపించిండు.

ఇంతకు నిజామోన్ని ఏం చేసెనో చెప్పక పోతివి. గది ఎర్కలేకనే చవుదరి మల్ల పటేల్ తానికి వచ్చిండు. సలాం పెట్టిండు అడిగిండు.

"భాద్‌ఖావ్ గాన్ని గద్దె మీద కూకుండపెట్టు మెసిత్తే నీతో చెప్పు" అన్నాడు. పటేల్, సన్యాసాయన ఇరగబడి నవ్వినసుకో!

అన్న కత బలె బాగా చెప్పినావ్, కల్లీలు తాగుదం పా. అట్లనే నైజామోడు దిగిపాయె మల్ల మనం కల్లన్న తాగొద్దా?

నిజాం దాసోహం అన్నాడు.

అంతకు ముందే సేనలు లొంగాయి

లొంగి పోవలసిందని నిజాం ఫర్మాను జారీ చేశాడు.

అది అతని చరమ ఫర్మాను. ★

యహుది మెనుహిన్, క్లిఫర్డ్ కర్జన్, జిడ్డు కృష్ణమూర్తి, జయప్రకాశ్ నారాయణ్ వంటి ప్రముఖులకు ఆయన యోగా బోధించారు. దేశ విదేశాలనుంచి అందిన విరాళాల సహాయంతో పూనాలో అత్యాధునిక యోగా ఫౌండేషన్‌ను బి.కె.ఎస్. అయ్యంగార్ దివంగత సతీమణి రామామణి పేరిట నెలకొల్పారు. ప్రస్తుతం ఈ యోగా ఫౌండేషన్ ప్రపంచ వ్యాప్తంగా యోగాభ్యాసకులను పెద్దఎత్తున ఆకర్షిస్తోంది. అయ్యంగార్ ఇచ్చిన ఇంటర్వ్యూ.

ప్రశాంతతకు

మీలో యోగా పట్ల ఎప్పటినుంచి ఆసక్తి పెరిగింది?

టీనేజ్ వయసులో నేను చాలా బలహీనంగా ఉండేవాడిని. ఛాతీ 20సెంటీమీటర్లు, లావైన తల కలిగి కేవలం 32 కిలోల బరువుతో ఒక క్షయ రోగిమాదిరిగా కుటుంబానికి భారంగా ఉండేవాడిని. నా పరిస్థితి నన్ను తీవ్ర నైరాశ్యంలోకి నెట్టేసింది. ఆ స్థితిలో నేను బెంగళూరునుంచి బయలుదేరి మైసూరులో ఉన్న మా బావగారు శ్రీ కృష్ణమాచార్య వద్దకు వెళ్లాను. అప్పట్లో ఆయన మైసూరు మహారాజు పోషకత్వంలో నిర్వహిస్తున్న ఒక యోగశాలకు అధిపతిగా ఉండేవారు. అక్కడ నేను మా బావగారి మార్గదర్శకత్వంలో యోగాసనాలు నేర్చుకున్నా.

మీ భౌతిక శరీర స్థితిలో మార్పునకు యోగా ఎంతమేర సహాయపడింది?

నిజం చెప్పాలంటే అదొక సుదీర్ఘ పోరాటం. నాకు యోగామీద పెద్దగా నమ్మకం ఉండేదికాదు. అయితే నేను యోగాభ్యాసం చేయడానికి రెండు ప్రధాన కారణాలున్నాయి. యోగా టీచర్‌గా కెరీర్ ప్రారంభిస్తే కొద్దోగొప్పో ఆర్థికంగా వెసులుబాటుంటుందనేది మొదటి కారణం. ఇందుకు నా భౌతిక శరీరం సహకరించాలి కదా. అందుకు దాన్ని మెరుగుపరచుకోవడం రెండో కారణం. చివరకు నా ప్రయత్నం ఫలించి యోగాభ్యాసం వల్ల నా శరీరం క్రమంగా మామూలు స్థితికి చేరుకుంది.

మీరు మీ కార్యకలాపాలకు పూనా నగరాన్నే ఎందుకు ఎంచుకున్నారు?

ఇది యాదృచ్ఛికంగా జరిగింది. 1936లో నేను, మా గురువుగారు బెల్గామ్‌లో యోగా ప్రదర్శన ఇస్తున్నాం. ఎం.కె. గోఖలే అనే ఒక సివిల్ సర్జన్ మా ప్రదర్శనచూసి ముగ్ధుడయ్యారు. అప్పుడాయన మమ్మల్ని కలిసి, పూనా కళాశాలకు చెందిన విద్యార్థులకు దక్కన్ జిమ్‌ఖానాలో యోగాభ్యాసాన్ని నేర్పించాలని కోరారు. ఇందుకోసం మొదటగా ఆరునెలల కాంట్రాక్టు కుదిరింది. క్రమంగా దీన్ని మూడేళ్ల వరకు పొడిగించారు. ఆ తర్వాత నేను నా సొంతంగా యోగాను బోధించడం మొదలుపెట్టా.

ఇతర రకాల భౌతిక వ్యాయామాల కంటే యోగా ఎందుకు ఉన్నతమైంది?

ముఖ్యంగా ఇది మొత్తం శరీరానికి సంబంధించింది. యోగా అంటే సర్వాంగసాధన. శరీరంలోని కండరాలు, ఎముకలు, గ్రంధులు, నాడీవ్యవస్థ, రక్తప్రసరణ మరియు శ్వాసవ్యవస్థలను ఇది ఆరోగ్యంగా ఉంచుతుంది. మిగతా వ్యాయామాలు కేవలం భౌతిక అభివృద్ధికి మాత్రమే ఉపకరిస్తాయి. ఉదాహరణకు బరువులెత్తడం (వెయిట్ లిఫ్టింగ్) కేవలం కండరాల అభివృద్ధికి మాత్రమే సహాయపడుతుంది.

భారతీయులకంటే పశ్చిమదేశాలవారు యోగా పట్ల ఆసక్తి ప్రదర్శించడానికి ప్రధాన కారణం?

యోగుల పట్ల మనదేశంలో ఒక తప్పుడు అభిప్రాయం ఉండటమే. ముఖ్యంగా యోగులంటే సర్వసంగ పరిత్యాగులని (సన్యాసులని) కొండ గుహల్లో లేదా నదీ తీరాల్లో పద్మాసనం వేసుకొని కూర్చొని ఉండేవారన్న భావన మనదేశవాసుల మనసుల్లో బలీయంగా నాటుకుపోయింది. నిజానికి యోగా అంటే లంపటాలనుంచి బయట పడేసే మార్గం కాదు. యోగా నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలపై పోరాడే సామర్థ్యాన్ని మీలో కలుగజేస్తుంది. అయితే పశ్చిమదేశాల్లో యోగాపట్ల తప్పుడు అభిప్రాయాలు లేవని కాదు. ఒకసారి లండన్‌లో కస్టమ్స్ అధికార్లు నన్ను, 'మీరు పౌండ్స్‌ను మింగేయగలరా? నిప్పులపై నడవగలరా?' అంటూ ప్రశ్నించడమే ఇందుకు ఉదాహరణ. ఇప్పుడిప్పుడే వారిలో యోగాపట్ల సానుకూల అభిప్రాయం ఏర్పడుతోంది. ముఖ్యంగా జీవనశైలిలో కలిగే ఒత్తిడిని ఎదుర్కొనే సాధనంగా వారు గుర్తిస్తున్నారు.

ఆధునిక జీవనం వల్ల కలిగే ఒత్తిళ్లకు యోగా సమాధానమా?

తప్పకుండా ఇది సమాధానమే. మనోశరీరాలను ఏవిధమైన అలజడి లేకుండా ప్రశాంతంగా ఉంచేందుకు, శవాసనం వంటి వివిధ రకాల

చిరునామా...

యోగాసనాలు ఉపయోగపడతాయి. హృద్రోగులకు డాక్టర్లు ఇప్పుడు శవాసనాన్ని సూచించడం మొదలు పెట్టడం నిజంగా నాకు ఆనందాన్ని కలిగించింది.

అన్ని రకాల వైద్యవిధానాలు విఫలమైన దశలో, చిట్టచివరి యత్నంగా మీవద్దకు ఆయా రోగులు వస్తున్నారా?

అటువంటి రోగులు చాలా కొద్దిమంది నా దగ్గరకు వచ్చారు. భౌతికంగా, మానసికంగా దెబ్బతిని అన్నిరకాలుగా నిష్ఫలమైన దశలో వారు వచ్చిన మాట నిజం. ఇటువంటి స్థితిలో వచ్చిన రోగుల్లో ముందుగా ఆత్మవిశ్వాసాన్ని నింపడం చాలా ముఖ్యం. తద్వారా వారు తమ సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పొందుతారు.

మద్యాన్ని, మాంసాహారాన్ని మానివేసి శాఖాహారాన్ని మాత్రమే తీసుకోవా లని విద్యార్థులకు మీరు నిర్దేశిస్తారా?

నేనెప్పుడూ అలా చెప్పలేదు. కానీ వారికై వారే శాఖాహారులుగా మారిపోతుంటారు.

కొంతమంది తమ గుండె కొట్టుకోవడాన్ని ఆపేస్తారు. కొంతమంది తమకు తామే తమ గుండె గదులను మూసివేస్తారు. అటువంటి ప్రయోగాల్లో ఉన్న అంతరార్థం ఏమిటి?



ఇది 'యోగ' కాదు! ఈ శాస్త్రానికి ఇది చెడ్డపేరు తెస్తుంది. ఇటువంటి ట్రిక్కులు కేవలం అమాయకులైన ప్రజలను మోసం చేయడానికి తప్ప మరోటి కాదు. కొంతమంది బాబాలు, స్వాములు తమ వెంట్రుకలనుంచి బూడిదను సృష్టించడం వంటిదే తప్ప ఇది మరోటికాదు. ముంబయిలో నీటిపై నడక ప్రయోగ ఫలితం ఏమైందో మీకు బాగా తెలుసు. ఇక్కడ నా లక్ష్యం ఒక్కటే. ఒక సాధారణ మనిషిని శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా రూపొందేలా చేయడం.

మత్తుమందులకు బానిసైనవారు మీ విద్యార్థుల్లో ఉన్నారా?

అటువంటివారి సంఖ్య చాలా స్వల్పం. యోగ మిమ్మల్ని ఎంతటి ప్రశాంత స్థితికి తీసుకెళుతుందంటే, ఆ దశలో ఇక ఎల్ఎస్డి అవసరమే ఉండదు. దీనికి సంబంధించి ఇంగ్లండ్లో యోగాను బోధిస్తున్న నా విద్యార్థి కుమారి అంజెలా ఫార్మర్ అనుభవాన్ని మనం పరిశీలించాలి. ఆమె ఇంగ్లండ్లోని ఒక స్కూల్లో విద్యార్థులకు యోగా పాఠాలను బోధించేది. పాఠశాల యాజమాన్యం ఆమెకు కొంతమంది మత్తుమందులకు అలవాటుపడిన విద్యార్థులను బాగుచేసే బాధ్యత అప్పగించింది. ఆవిషయంలో ఆమె విజయం సాధించింది. అయితే స్కూలు యాజమాన్యంతో కాంట్రాక్టు విషయంలో విభేదాలు రావడంతో ఆమెను ఉద్యోగంనుంచి తొలగించారు. ఆమె వెళ్లిపోయిన తర్వాత మళ్లీ ఆయా విద్యార్థులు మత్తుమందులు తీసుకోవడం మొదలు పెట్టారు. దీన్ని గమనించిన యాజమాన్యం, మళ్లీ ఆమెను ఉద్యోగం లోకి తీసుకుని, ఆయా విద్యార్థుల బాధ్యతలను అప్పగించింది.

యోగా ఫౌండేషన్ ద్వారా మీరు ఏం సాధించాలనుకుంటున్నారు?

ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులు ఇక్కడకు వచ్చి యోగాను నేర్చుకుంటున్నారు. ఆసక్తి కనబరచిన వారికి యోగాను ఎలా బోధించాలో కూడా నేర్పిస్తున్నాం. యోగశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేయడమే నా లక్ష్యం.

రాజకీయనాయకులు యోగాభ్యాసం చేయడం వల్ల మనదేశానికి ప్రయోజనం చేకూరుతుందా?

కేవలం రాజకీయవేత్తలు మాత్రమేనా? ప్రపంచం మొత్తం ఉన్నతంగా రూపొందుతుంది. యోగా అంటే శాంతి మరియు ప్రసన్నతను కలిగించేదని గుర్తించాలి.

– 'ది ఇలస్ట్రేటెడ్ వీక్లీ'
మే 25, 1975 నుంచి
అను: విఠల్ రావు



ఒంటికి ఆరోగ్యం..

ఆయుర్వేద, యోగ, ఇతర సాంప్రదాయ వైద్య విధానాలను ఆరోగ్యసేవలతో అనుసంధానం చేయాలనే ఉద్దేశ్యంతో ఆయుష్ మంత్రిత్వశాఖను 2014లో ఏర్పాటు చేశారు. జూన్ 21, 2015న అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ప్రకటించడంతో, ప్రపంచ వ్యాప్తంగా యోగకు ప్రాధాన్యం ఇవ్వడానికి భారత్ చేస్తోన్న ప్రయత్నాలు ఫలించాయి. కరోనా మహమ్మారి సమయంలో, యోగ సమర్థవంతమైన నివారణ విధానాల ద్వారా ఈ వ్యాధిని అరికట్టడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి ఊరటనిచ్చింది.

శారీరక, మానసిక శ్రేయస్సును పెంపొందించటంలో అత్యంత విశ్వసనీయమైన సాధనంగా ఉన్న యోగను ప్రస్తుతం ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో అనుసరిస్తున్నారు. యోగ మన దేశ సరిహద్దులను దాటేసి, విదేశాలకు చేరుకుని అక్కడ మరింత ప్రాచుర్యం సంపాదించుకుంది. శతాబ్దాల క్రితం అత్యంత ప్రాచుర్యం పొందిన సంస్కృత కవులలో ఒకరైన భర్తృహరి యోగ ప్రాధాన్యం గురించి ఇలా చెప్పారు :

ధైర్యే యస్య పితా క్షమా చ జననీ శాంతిరిచర్ గోహినీ
సత్యం సునరయం దయా చ భగినీ భ్రాతా మనః సంమయః।
శయ్య భూమితల్ దిశోపి వసన్ జ్ఞానామృతం భోజనం
ఐతే యస్య కుటింబినః వద సఖే కరసాద్ భయం యోగినః

రోజూ యోగ సాధనం చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు కలుగుతాయి. యోగా తండ్రిలా ధైర్యాన్నిస్తుంది. యోగతో తల్లిలో ఉండే క్షమాగుణం అలవడుతుంది. ఇది మనకి నిత్య స్నేహితుడిగా మారి, మానసిక ప్రశాంతతను కల్పిస్తుంది. భర్తృహరి ఏం చెప్పారంటే, యోగను సాధన చేయడంవల్ల సత్యం మన బిడ్డ, కరుణ మన సోదరి, ఆత్మ స్థైర్యం మన సోదరుడిగా, భూమి మనం పరుండే శయ్యగా, యోగవల్ల పొందే జ్ఞానం మనకు ఆహారంగా మారుతుంది. ఎప్పుడైతే యోగ సాధకుడికి ఇన్ని లక్షణాలు అలవడతాయో, అప్పుడు అతను తనలో ఉన్న భయాలన్నింటినీ అధిగమిస్తాడు. యోగ విధానాల కోసం నేటికి డబ్బును వెచ్చించాల్సినవసరం లేదు. కరోనా మహమ్మారి సమయంలో యోగ ప్రాధాన్యతను తెలుపుతూ మాట్లాడిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, "ఈ శతాబ్దంలో యోగ ప్రపంచాన్ని ఏకంచేసింది. వత్తిడి, వ్యాధుల నుంచి బయటపడాలన్నా, సంతోషకరమైన జీవితాన్ని ఆస్వాదించాలన్నా అది యోగను అనుసరించడం ద్వారానే సాధ్యమవుతుంది" అని తెలిపారు. శరీరానికి మంచి ఆరోగ్యాన్ని అందించడమేగాక, మన మనస్సులో, ఆలోచనల్లో స్వచ్ఛతను ఇవ్వడం ద్వారా యోగ మన జీవిత పయనంలో సమతుల్యతను తీసుకు వస్తుంది.

యోగ సహజంగా ఏర్పడే మార్పులను మన శరీరం స్వీకరించేలా మన జీవనశైలిని మారుస్తుంది. నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయిన నాలుగు నెలల (2014) తరువాత యోగకు అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నించారు. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సభ (యుఎన్‌జిఎ)లో ప్రసంగించిన మోదీ, అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రతిపాదించారు. కరోనా మహమ్మారి సమయంలో, ఈ వ్యాధి ప్రభావాన్ని తగ్గించడంలో యోగ నిర్వహిస్తోన్న పాత్రపై పలు దేశాల ప్రతినిధులు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించారు. గత ఏడాది అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి, "యోగ మనందర్నీ ఏకంచేసి, ఒక తాటిపైకి తీసుకొస్తుంది" అన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా యోగ శక్తి గుర్తింపునకు వచ్చిందంటే, అది నరేంద్రమోదీ తీసుకున్న నిరంతర కార్యక్రమాల వల్లనే సాధ్యమైంది.

ప్రపంచం ఎప్పుడు గుర్తించిందంటే

నరేంద్రమోదీ ప్రభుత్వ అవిశ్రాంత కృషితో, యుఎన్‌జిఎ జూన్ 21ను అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ప్రకటించింది. జూన్ 21ను "అంతర్జాతీయ యోగ దినోత్సవం"గా నిర్వహించాలనే తీర్మానానికి 193 మంది ప్రతినిధులు కలిగిన యుఎన్‌జిఏ 177 దేశాల మద్దతుతో డిసెంబర్ 11, 2014న ఆమోదం తెలిపింది. ఈ తీర్మానంలో "యోగ జీవితంలో అన్ని అంశాలలో సమతుల్యతను తీసుకురావడమే కాకుండా, ఆరోగ్యానికి, సంక్షేమానికి సంపూర్ణ విధానాన్ని అందిస్తుంది. యోగ సాధనం చేయడం ద్వారా పొందే ప్రయోజనాలను తెలియజేయడం కూడా ప్రపంచ జనాభా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం" అని యుఎన్‌జిఏ అంగీకరించింది. చికిత్స కంటే నివారణే మరింత ముఖ్యమని తెలియజెప్పింది.

తొలిసారి అంతర్జాతీయ యోగ దినోత్సవానికి చెందిన ప్రధాన కార్యక్రమాన్ని దేశ రాజధానిలోని రాజ్‌పథ్‌లో జూన్ 21, 2015న నిర్వహించారు. ఈ కార్యక్రమం రెండు గిన్నిస్ ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. మొదటిది 35, 985 మంది యోగ సాధకులతో ప్రపంచంలోనే అతిపెద్ద యోగ సెషన్‌ను నిర్వహించడం. రెండోది అదే రోజు 84 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులతో యోగ సెషన్ జరుగడం. ఈ ఏడాది 9వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జూన్ 21న నిర్వహిస్తున్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన రెండు దశాబ్దాల తరువాత 1970లో ఆయుర్వేద, యునాని, సిద్ధ వంటి సంప్రదాయ వైద్య చికిత్సలకు చట్టపరమైన రక్షణ కల్పించారు. మొట్టమొదటిసారి, 1995లో దీనికోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశారు. 2003లో అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కింద, దీనికి ఆయుష్‌గా నామకరణం చేశారు. ఆయుర్వేద, యోగకు ప్రపంచ వ్యాప్తంగా



మనసుకు ఆహ్లాదం

గుర్తింపు తెచ్చేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం 2014లో ప్రత్యేకంగా ఆయుష్ మంత్రిత్వశాఖను ఏర్పాటుచేసింది. యుఎన్‌జిఏ సెప్టెంబర్ 27, 2014న యూఎన్‌జీఏ సదస్సులో ప్రసంగిస్తూ యోగ ప్రాముఖ్యాన్ని ఇతర దేశాలతో పంచుకోవడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ దీనికి మరింత ప్రాచుర్యాన్ని తెచ్చే కార్యక్రమానికి స్వీకారం చుట్టారు. ఆ తర్వాత కొద్దికాలానికే, యుఎన్‌జిఏ జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవంగా నిర్వహించే తీర్మానానికి అధిక సంఖ్యాకుల అభిప్రాయం మేరకు ఆమోదం తెలిపింది.

భారత దేశ ప్రాచీన సాంస్కృతిక వారసత్వం

యోగ ఒక శాస్త్రం, ఇది ఆధ్యాత్మిక అధ్యయనంపై ఆధారపడి ఉంటుంది. మనసుకు, శరీరానికి మధ్య ఐక్యతను ఏర్పరుస్తుంది. యోగ అనేది కళ, శాస్త్రాల కలయిక, ఇది మనకు ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఎలా గడపాలో నిర్దేశిస్తుంది. సంస్కృతంలోని యుజీర్ అనే మూల పదం ప్రకారం, యోగ అనే పదానికి అర్థం కలయిక లేదా ఐక్యత. యోగాభ్యాసం వల్ల మన వ్యక్తిగత జీవనాన్ని సమాజంతో అనుసంధానించుకోవచ్చని ఇది చెబుతోంది. యోగ పుట్టుక సింధు-సరస్వతి లోయ నాగరికత కాలంలోనే అంటే క్రీస్తు పూర్వం సుమారు 2700 నాటిదని పరిశోధనలు చెబుతున్నాయి. పూర్వ వేద కాలం నుంచే యోగాభ్యాసం చేస్తున్నట్టు ఆధారాలున్నాయి. మహర్షి పతంజలి మొదటిసారిగా తన గ్రంథం 'యోగసూత్ర' ద్వారా పురాతన యోగ విధానాలను క్రోడీకరించారు. సంప్రదాయ యోగకు ఆయనను పితామహుడిగా పిలుస్తారు. తర్వాత అనేక మంది యోగభ్యాసాలను, విధానాలను గ్రంథస్థం చేసి అభివృద్ధి చేయడానికి, పరిరక్షించేందుకు గణనీయమైన సహకారాన్ని అందించారు. యోగకు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం తెచ్చారు. ఇటీవల కాలంలో చేపట్టిన పలు వైద్య అధ్యయనాలు కూడా యోగ సాధన వల్ల మనసుకు, శరీరానికి కలిగే ప్రయోజనాలను ప్రత్యేకంగా ప్రస్తావించాయి.

యోగను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు..

స్వాతంత్ర్యం తర్వాత, ప్రజారోగ్య సేవా కార్యక్రమాలతో యోగను అనుసంధానించడానికి పలు రకాల ప్రయత్నాలు జరిపారు. కానీ దానికి సరియైన వేదిక దొరకకపోవడంతో ఈ ప్రక్రియ నిదానంగా సాగింది. 1976లో, దేశంలో మొదటి కేంద్ర యోగ పరిశోధన సంస్థ (ప్రస్తుతం మోరార్జీ దేశాయ్ జాతీయ యోగ సంస్థ ఏర్పాటైంది. 1978లో కేంద్ర యోగ, ప్రకృతి వైద్య పరిశోధనా మండలిని ఏర్పాటు చేశారు. 2003లో ఇండియన్ సిస్టమ్స్ ఆఫ్ మెడిసిన్, హోమియోపతి పేరును ఆయుష్ విభాగంగా మార్చారు. కానీ యోగ విషయంలో అసలైన మార్పు, దాని పయనం కూడా ఎప్పుడైతే ఆయుష్ మంత్రిత్వ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేశారో అప్పటి నుంచి అంటే నవంబర్ 9, 2014 నుంచి ప్రారంభమైంది. యోగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ యుఎన్ఎ వేదికపై 2014లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం, అంతర్జాతీయ సమాజం విస్తృతంగా దీన్ని స్వీకరించేందుకు సాయపడింది. ప్రజలకు అందుబాటులో ఉన్న యోగ శిక్షణా నైపుణ్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఫిబ్రవరి 2016లో, యోగ, ప్రకృతి వైద్యం ప్రోత్సాహక, అభివృద్ధి కోసం జాతీయ బోర్డు(ఎన్ఐపిడివైఎన్) ఏర్పాటయింది. ఈ ప్రయోజనాల కోసం, ఎయిమ్స్, ఐఐటీలకు చెందిన నిపుణులు దీనిలో భాగస్వాములయ్యారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రపంచ స్థాయిలో పలు కార్యక్రమాలను నిర్వహించడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. నోడల్ మంత్రిత్వ శాఖగా ఆయుష్, 45 నిమిషాల పాటు నిర్వహించే కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా యువత, వయోవృద్ధులు పాల్గొనేలా కామన్ యోగ ప్రోటోకాల్ విడుదల చేసింది.

పైలట్ ప్రాజెక్టులో భాగంగా, గ్రామీణ ప్రాంతాల్లో యోగను ప్రోత్సహించేందుకు ఆశా సిబ్బంది పుణేలో యోగ శిక్షణ పొందుతున్నారు. దేశంలో యోగాసనాలను పోటీకర క్రీడగా మార్చిన తర్వాత, ఆయుష్, క్రీడా మంత్రిత్వ శాఖలు ప్రస్తుతం యోగాసనాలను ప్రపంచ స్థాయి పోటీ క్రీడగా మార్చేందుకు పలు చర్యలు చేపడుతున్నాయి. 'ఫిట్ ఇండియా ఉద్యమం'లో కూడా యోగ భాగమైంది. 2021లో 30 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు యోగకు ఒక క్రీడగా గుర్తింపును ఇచ్చాయి. యోగశిక్షణ కూడా ప్రస్తుత కాలంలో అనివార్యమైంది. దేశంలోని విద్యార్థులలో యోగను ప్రోత్సహించే లక్ష్యంతో, ఎన్.సీ.ఈ.ఆర్.టీ ఒకటవ తరగతి నుంచి పదవతరగతి వరకున్న పాఠ్యాంశాల్లో యోగను చేర్చింది. ఆయుష్మాన్‌భారత్ పథకం కింద, 12,500 ఆయుష్ ఆరోగ్య, సంక్షేమ కేంద్రాల ద్వారా యోగ శిక్షణపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు.

యోగ ద్వారా శరీరంలో ఆక్సిజన్ స్థాయి పెంపు

తేలికైన ఈ పద్ధతులను నేర్చుకోవడం ద్వారా శరీరంలో ఆక్సిజన్ స్థాయిని మెరుగుపరుచుకోవచ్చు. ఒత్తిడి, ఆందోళనలు శ్వాససంబంధమైన ప్రక్రియలపై ప్రభావం చూపుతాయి. ఒకవేళ ఒత్తిడిగా అనిపిస్తే, ప్రశాంతంగా కూర్చుని, రెండు చేతులను దగ్గరకు చేర్చి గట్టిగా ఊపిరి పీల్చుకుని 'ఓంకారాన్ని' నిదానంగా పఠించాలి. ఇది ఊపిరితిత్తులకు, మనస్సుకు ఎంతో సాంత్వన చేకూరుస్తుంది.

మరో మార్గం ఏమిటంటే, చేతులు, కాళ్లు 90 డిగ్రీల కోణంలో తీసుకుని నేలపై పడుకోవాలి. ఇలా ఐదు నుంచి ఆరు నిమిషాలపాటు ఉండాలి. భుజంగాసనం లాంటి ఇతర ఆసనాలు కూడా ఒత్తిడిని తగ్గించేందుకు ఎంతో సాయం చేస్తాయి. కరోనా నుంచి కోలుకునేందుకు యోగ గణనీయంగా ఉపకరిస్తుంది. రోజు యోగాసనాల ద్వారా, రోగనిరోధకత పదింతలు పెరుగుతుంది. యోగ మన శరీరంలోని ప్రతి కణాన్ని ఆరోగ్యకరంగా, బలంగా మారుస్తుందనడంలో సందేహాలు లేవని పలు శాస్త్రీయ అధ్యయనాలలో నిరూపితమైంది. వసుధైవ కుటుంబకమ్ (విశ్వమంతా ఒకే కుటుంబం) అనే మన ప్రాచీన తత్వశాస్త్రాన్ని సాధించడంలో యోగ కీలకపాత్ర పోషించనుంది.

'న్యూ ఇండియా సమాచార్' నుంచి

యోగా అనేది తేలికైన, సమర్థవంతమైన, ఎలాంటి ఖర్చులేని, సురక్షితమైన ఆరోగ్య రక్షణ ప్రక్రియ. ప్రస్తుతం శారీరక శ్రమ తగ్గిపోయిన ఈ కాలంలో, యోగ సానుకూల మార్పులను తీసుకొచ్చింది. అంతేకాక, యోగాభ్యాసం వల్ల ఆరోగ్యపరమైన ప్రయోజనాలు పుష్కలంగా అందుతాయని శాస్త్రీయంగా కూడా రుజువైంది. కండరాల బలాన్ని పెంచడం నుంచి, మన శరీరాన్ని మనకు అనువైనదిగా మార్చుకోవడం, శ్వాసకోశ వ్యవస్థను మెరుగు పరచుకోవడం, హృదయనాళ పనితీరు, దురలవాట్ల నుంచి, ఒత్తిడి, ఆందోళన, కుంగిపోవడం, దీర్ఘకాలిక సమస్యలను తగ్గించుకోవడం, నిద్రవేళలు మెరుగు పరచుకోవడం వరకు మొత్తం మీద ఒక వ్యక్తి శ్రేయస్సుకు యోగ దోహదం చేస్తోంది. ఆరోగ్య సమస్యల విషయంలో యోగ సామర్థ్యం నిరూపితం కావడంతో, పుట్టిన స్థలం భారత్‌ను మించి ఇది విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. నేషనల్ సెంటర్ ఫర్ కంప్లిమెంటరీ, ఇంటిగ్రేటివ్ హెల్త్ (ఎన్ సిసిఐహెచ్) ప్రకారం, 1.3 కోట్ల మందికి పైగా వృద్ధులు సాధన చేసే పరిపూరకమైన చికిత్స విధానంగా యోగ అత్యంత ప్రజాదరణ పొందింది.

మునుపటి కంటే ఎక్కువగా ఆదరిస్తున్నారు!

ఐక్యరాజ్య సమితి (యూఎన్) 69వ సర్వసభ్య సభలో డిసెంబర్ 11, 2014న యోగ అంతర్జాతీయంగా అధికారిక గుర్తింపు పొందింది. అదే సమయంలో, యోగాభ్యాసం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన తెచ్చేందుకు జూన్ 21ను అంతర్జాతీయ యోగ దినోత్సవంగా (ఐవైడి) యుఎన్ ప్రకటించింది. ఐవైడి ప్రారంభం కావడం భారత మృదుస్వభావానికి కలిగిన గుర్తింపుల్లో ఒకటి. ఐవైడి ప్రారంభానికి ముందు కూడా యోగకు ప్రాచుర్యం ఉన్నప్పటికీ, ఐవైడి వార్షికోత్సవాల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడంతో యోగకు ప్రజాదరణ మరింత పెరిగింది. యోగకు గణనీయమైన సహకారాన్ని అందించే పలు శాస్త్రీయత సదస్సులు, కాన్ఫరెన్సులు ఈ వార్షికోత్సవాలలో నిర్వహిస్తారు. ఐక్యరాజ్య సమితి యోగ దినోత్సవాన్ని ప్రకటించడం ప్రాచీన భారతదేశ విశిష్టతకు ఇచ్చిన గుర్తింపు.

మధుమేహ వ్యాధిగ్రస్తులలో యోగను ప్రోత్సహించడం కోసం అన్ని యోగ సంస్థలు పలు కార్యక్రమాలను చేపట్టాలని ఐవైడి రెండో వార్షిక సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఇది స్థానిక పరిపాలన విభాగాలు పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు దోహదం చేసింది. నియంత్రిత మధుమేహ భారత అభియాన్‌గా పిలిచే దేశవ్యాప్త ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా, విజయవంతంగా అమలు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్యమైన ఆశయం. యోగ ఆధారిత జీవన శైలి ద్వారా భారతదేశంలో మధుమేహ ప్రాబల్యం పెరగకుండా నిలిపివేయొచ్చని శాస్త్రీయ ఆధారాలు అందించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యంగా ఉంది. బహుళ కేంద్రాల్లో క్లినికల్ ప్రయోగాలు చేయడం ద్వారా, 4 వేల మంది వ్యక్తులు యోగను నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా మూడు నెలల్లో 64 శాతం వరకు మధుమేహ ప్రమాదాన్ని తగ్గించుకున్నారని నిరూపితమైంది. అదే ఏడాది దేశవ్యాప్తంగా చేపట్టిన సర్వేలో, భారత జనాభాలో 92.6 శాతం మంది జీవన విధానాల మార్పులలో యోగ ఒక ఉపయోగకరమైన విధానంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

యోగపై ఉన్న సానుకూల దృక్పథాన్ని ఇది మరింత పెంచింది. భారతదేశ జనాభాలో యోగపై అవగాహన పెంచడం అంతర్జాతీయ

యోగదినోత్సవంతో ముడిపడి ఉంది.

యోగాభ్యాసంలో దాగి ఉన్న ప్రేరణాత్మక అంశాలను వెలికితీయడం కోసం విస్తృతమైన సర్వేలు జరిగాయి. సంక్షేమం, ఆరోగ్యం, దృఢత్వం, ఆరోగ్య పరిస్థితులు, రోగ నిరోధకత, శరీరంలో శక్తిని పెంచుకోవడం వంటివి వీటిలో అత్యంత సాధారణమైన ఉదాహరణలుగా ఉన్నాయి. శాస్త్రీయంగా నిరూపించడం వలన, 2015 తర్వాత పశ్చిమ దేశాల్లో యోగ ప్రాముఖ్యత పెరిగింది. ముఖ్యంగా అమెరికా, జర్మనీ, ఆస్ట్రేలియా, యూకే వంటి దేశాల్లో యోగ బాగా ప్రాచుర్యం పొందింది. మేము యోగకు

మద్దతు ఇచ్చేందుకు ఇక్కడ కొన్ని ఉదాహరణలను ప్రస్తావించాం. భవిష్యత్ ప్రపంచానికి యువత అత్యంత ముఖ్యమైన శక్తి. 2018 ఏడాదిలో, అత్యంత ప్రతిష్టాత్మకమైన జర్నల్స్‌లో ఒకటైన లాన్సెట్ నివేదిక యువత విద్య (జ్ఞానం, విద్యా విషయక సాధన, మానసిక, సామాజిక, శారీరక చర్యలు మొదలైనవి) లో యోగ ప్రయోజకరమైన ప్రభావాలను వివరించింది. 2019 నుంచి అమెరికాలో వృద్ధులు సాధన చేసే అత్యంత ప్రాధాన్యత పొందిన ఆరోగ్య విధానంగా యోగ ఉన్నట్టు గోథే, సహ ఉద్యోగులు చెప్పారు. అమెరికాలో అంతకుముందు నిర్వహించిన జాతీయ ఆరోగ్య సర్వేకు ఈ నివేదిక మరింత మద్దతు ఇచ్చింది. ఈ జాతీయ ఆరోగ్య సర్వే అమెరికాలో 2012లో 3.1 కోట్ల మంది పెద్దలు లేదా 13.2 శాతం జనాభా జీవిత కాల ప్రాబల్యాన్ని పేర్కొంది. యూకెలో ఇటీవల 2434 మంది యోగాభ్యాసకులపై చేపట్టిన సర్వేలో, వారి ఆరోగ్య పరిస్థితులకు, సంక్షేమానికి, మధుమేహానికి స్వతహాగానే సంరక్షణ తీసుకునేందుకు, ఖరీదైన ఆరోగ్య సమస్యలు తగ్గించుకునేందుకు యోగ అనేది మద్దతుగా నిలుస్తోందని తెలిసింది. 2018లో యోగాథెరపీ క్లినికల్ ట్రయల్స్ సంఖ్య జర్మనీ దేశంలో పెరుగుతున్నట్టు ఆ దేశానికి చెందిన డాక్టర్ హెూల్గర్ క్రామెర్ చెప్పారు. జర్మన్ ఆరోగ్య విధానాల్లో ఎంపిక చేసిన వైద్య పరిస్థితులకు యోగ చికిత్సను అనుబంధ చికిత్సా విధానంగా అవలంభిస్తున్నట్టు కూడా ఆయన తెలిపారు. 2017లో ఆస్ట్రేలియా మహిళలపై పెద్ద ఎత్తున సర్వే చేపట్టారు. ఈ సర్వేలో ఆస్ట్రేలియా మహిళలలో (శారీరకంగా ఎక్కువగా కార్యకలాపాలు చేపట్టే వారు, శాకాహారుల జీవన విధానం లేదా శాకాహారం తినేవారు) యోగ/ధ్యాన విధానాలకు, సానుకూలమైన ఆరోగ్య ప్రవర్తనలకు మధ్యనున్న సంబంధాలను నివేదించింది.

ఐవైడి సూచనలను తీసుకొంటే, మానసిక సమస్యలను పరిష్కరించడంలో యోగ ప్రయోజన కరంగా ఉన్నట్టు పలు నివేదికలు పేర్కొన్నాయి. కొవిడ్-19కి సంబంధించిన మానసిక ఆరోగ్య సమస్యలను యోగ అధిగమిస్తున్నట్టు భారత్, యుకె, నైజీరియా, ఇటలీ, బ్రెజిల్, టర్కీ, న్యూజీలాండ్ శాస్త్రవేత్తల బృందం ఆమోదించింది. SARS-CoV-2 సంక్రమణకు అడ్డుకట్ట వేసేందుకు లేదా దీనికి చికిత్స అందించేందుకు ధ్యానం, యోగాసన (భంగిమ), ప్రాణాయామ (శ్వాస) విధానాలు సమర్థవంతమైన అనుబంద చికిత్స విధానాలుగా ఉన్నట్టు

డాక్టర్ హెచ్ ఆర్ నాగేంద్ర

కాలిఫోర్నియా శాన్ డియాగోకు చెందిన మస్సాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్వ విద్యాలయం, హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. కొవిడ్-19 లాక్ డౌన్ విధించిన సమయంలో, యోగాభ్యాసం వల్ల కలిగిన ప్రయోజనాలపై పలు శాస్త్రీయాత్మక నివేదికలు రూపంలో ఉన్నాయి. కొవిడ్-19 లాక్‌డౌన్ సమయంలో ఒత్తిడిని, ఆందోళనను, కుంగుబాటును అధిగమించేందుకు, శ్రేయస్సు కోసం యోగ అనేది అత్యంత సమర్థవంతమైన విధానంగా ఉన్నట్టు భారతీయ రచయితలు పూజ ఎస్, సహ ఉద్యోగులు చెప్పారు.

2020 ఏడాదికి చెందిన అంతర్జాతీయ యోగ దినోత్సవాలను పాఠకుల ముందుకు మేము తీసుకురావాలనుకుంటున్నాం. కొవిడ్-19 మహమ్మారి వల్ల ప్రపంచవ్యాప్తంగా విధించిన కఠినమైన లాక్‌డౌన్ ఆంక్షలు, సామాజిక దూరం పాటించడం వంటి వాటితో పాటు యోగ స్టూడియోలు, ఇతర ప్రదేశాలు మూతపడటంతో, 6వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఆన్‌లైన్ ద్వారా విజయవంతంగా నిర్వహించారు.

డాక్టర్ నాగేంద్ర బెంగళూరు ఎస్-వ్యాస విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్. పద్మశ్రీ పురస్కార గ్రహీత. 2015లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ముందుండి నడిపించిన వ్యక్తులలో ఒకరు.

- 'న్యూ ఇండియా సమాచార్' నుంచి

కథ

గిట్లుంది

‘తనది సోంవారం.. మందిది మంగళారం.. అన్నట్టుంది గీ దునియా తరీఖా..” అనుకున్నాడు యాదగిరి.

ఈ మాట అనుకోవడం ఇది మొదటిసారి కాదు..!

తనకి కాస్తా జ్ఞానం అబ్బిన తరువాత.. లోకంతీరు కొంచెం కొంచెం అర్థమవుతున్నా కొలది.. యాదగిరిలో ఎన్నెన్నో ఆలోచనలు..! ఒక్కొక్క ఆలోచన.. ఒకదానికొకటి చిక్కుముడి వేసుకుంటూ చిక్కుచిక్కుగా.. అల్లిబిల్లిగా.. ఏటూ తేల్చుకోలేని, పజిల్లా తయారయింది..!

మనకి స్వాతంత్ర్యం వచ్చింది అనేది అబద్ధం..!

మనది ప్రజాస్వామ్యం దేశం అనేది అబద్ధం..!!

ప్రతిరోజూ అబద్ధాలతో బతకడమొక్కటే నిజంలాంటి అబద్ధం..!!

ఇలాంటి చిత్రవిచిత్ర ఆలోచనలు ఒక్క యాదిగిరిలోనే ఎందుకొస్తాయో తెలియని తికమక..

అయోమయ.. సంశయం...?!?

ఇంకా.. ఇం..కా... ఏ.. దో...

ఏ... మ.. రె..మి.. టో..!?

ఒక శుభ ముహూర్తంలో..యాదగిరి పెళ్లి బాజా మోగింది.

బంధుమిత్రులందరూ పెళ్లి మండపంలో ఉన్నారు. తాళికట్టు శుభవేళ సమీపిస్తున్నా కొలది పెళ్లి హడావిడి పెరగసాగింది.

అందరి చూపులు పెళ్లిమండపం వైపే వున్నా.. కనిపించిన వారితో పలకరింపులు.. చిరునవ్వులు.. గత స్మృతులు.. మాటల సందళ్లు...

ఇంతలో పెళ్లి జరిపిస్తున్న పురోహితుడు “ఘర్థి మేళం మ్రోగించండి” అని చెప్పడంతో సన్నాయి మేళం వాళ్లు మేళతాళాలు ఘట్టిగా వాయిస్తున్నారు.

పురోహితుడు మంత్రోచ్ఛారణ మొదలెట్టారు.

“మాంగళ్యం తంతునానేనా...”

వధువు మెడలో తాళి కట్టడానికి యాదగిరి ముందుకు వంగాడు.

ఇంతలో ఉరుము లేని పిడుగులా “స్టాపిట్..” అనే అరుపు వినిపించి, అందరూ అవాక్కయ్యారు..!



వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

ఘనంగా తలిఖా...

ఉలి

ఊపిరి సలపని ఉద్వేగంతో మండపాన్ని సమీపిస్తున్న పోలీసులను చూసి, నివ్వెరపోతున్నారు..! అక్కడున్న వారందరిలో ఏదో తెలియని ఆందోళన..!

ఏం జరగబోతుందో తెలుసుకోవాలనే కుతూహలం..!

సంతోషంగా జరుగుతున్న ఆ పెళ్లితంతులో ఈ పోలీసుల రంగప్రవేశం ఏమిటో అర్థం కాలేదు వాళ్లకి..!

ఈ పెళ్లి ఆటంకానికి అసలు కారణం అక్కడున్న వారిలో ఒక్క పెళ్లికొడుకైన యాదగిరికి మాత్రమే తెలుసు..!

ఆ పోలీసులను తీసుకొచ్చింది యాదగిరి భార్య దేవమ్మ.

'తన భర్త రెండో పెళ్లి చేసుకుంటున్నాడని.. దేవమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హడావిడిగా పోలీసులు సరాసరిగా పెళ్లి మంటపంలోకి వచ్చి, రెండో పెళ్లి చేసుకుంటున్న యాదగిరిని అడ్డుకున్నారు.

అప్పుడు.. అర్ధాంతరంగా ఆగిపోయిన తన రెండో పెళ్లిని తలచుకొన్న యాదగిరి పదేపదే తలచుకున్న మాటలు...

'మనకి స్వాతంత్ర్యం వచ్చింది అనేది అబద్ధం..!

మనది ప్రజాస్వామ్యం దేశం అనేది అబద్ధం..!!

ప్రతిరోజూ అబద్ధాలతో బతకడమొక్కటే నిజంలాంటి అబద్ధం..!!"

యాదగిరి రెండో పెళ్లి కేసు కోర్టుకు వచ్చింది.

ఈ కేసు రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే ఒక చర్చనీయాంశంగా మారింది.

అందుకు కారణం

యాదగిరి లేవనెత్తిన ప్రధానాంశం.. 'తన రెండో పెళ్లికీ, శాసనమండలికీ ముడి పెట్టడం'..!! తన అడ్వకేట్ ద్వారా ఈ విషయాన్ని కోర్టుకు సమర్పించడంతో మీడియా ద్వారా పాకింది, అన్ని రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారి, సంచలనం సృష్టించింది.

నిజమే.. యాదగిరి లేవనెత్తిన అంశం మామూలు విషయం కాదు..!

రాష్ట్ర శాసన వ్యవస్థలో ఏదేని చట్టం చేయడానికి.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ఎమ్మెల్యేలతో కూడిన అసెంబ్లీ వుండగా, మేధావివర్గం ఎన్నుకున్న ఎమ్మెల్సీలతో కూడిన శాసనమండలి కూడా ఉన్నప్పుడు.. తనకు మొదటి భార్యతోపాటు రెండో భార్య ఉంటే తప్పేమిటీ..? అనేది యాదిగిరి సంధించిన ఘాటైన ప్రశ్న..!!

మొదటి భార్య తన కుటుంబ విషయంలో సరైన నిర్ణయం, ఆలనాపాలన చూసుకోలేని స్థితిలో ఉన్నప్పుడు.. రెండో భార్య ఆ విధులను నిర్వహించి, కుటుంబ క్షేమం చూసుకుంటుంది కదా..! అని యాదగిరి వాదన..!

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని.. రాజకీయవ్యవస్థలో వున్న వివిధ అంశాలలో కూడిన వ్యాస పరంపరలతో మీడియా కథనాలు ప్రచురితమయ్యాయి. దాంతో, ప్రజలలో ఈ విషయం మరింత చర్చనీయాంశంగా మారింది.

భారతదేశంలోని రాష్ట్రాల శాసన వ్యవస్థలో దిగువసభ అయిన అసెంబ్లీ, ఎగువసభ అయిన శాసన మండలి (విధాన పరిషత్) రెండూ వున్నాయి. రాజ్యాంగంలోని 171 అధికరణం ద్వారా ఈ విధాన సభను ప్రారంభించవచ్చు. ప్రస్తుతం మన దేశంలోని 29 రాష్ట్రాలలో కేవలం 6 రాష్ట్రాలలో మాత్రమే శాసనమండలి ఉంది. ఉత్తరప్రదేశ్,బిహార్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోనే ఈ విధమైన రెండు సభలు ఉన్నాయి. మిగతా 23 రాష్ట్రాలలో శాసన మండలి లేదు.

ఓటు హక్కు కలిగిన ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలతో కూడిన అసెంబ్లీ ఒకటైతే, స్థానిక సంస్థలు, గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు మొదలైన మేధావి వర్గం ఎన్నుకున్న ఎమ్మెల్సీలతో కూడిన శాసన మండలి రెండవది.

శాసనమండలిని మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రద్దు చేశారు. అప్పటి వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు అధికంగా ఉండటం వల్ల ప్రభుత్వ బిల్లును శాసనమండలి ఆమోదించేది కాదు. దీంతో రామారావు అసహనానికి గురై శాసన మండలిని తొలగించారు.

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత.. మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసన మండలిని ప్రవేశపెట్టాలని ప్రయత్నించారు కానీ, ఆ బిల్లు ఆమోదం పొందలేదు. 2004లో వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రవేశ పెట్టిన బిల్లు ఆమోదం పొందటంతో మళ్లీ శాసనమండలి అమలులోకి వచ్చింది.

రూల్ 71 ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వంలోని ఏదైనా మంత్రిత్వ శాఖ తీసుకున్న విధానపరమైన నిర్ణయాన్ని వ్యతిరేకించే అధికారాన్ని ఈ నిబంధన శాసన మండలిలోని సభ్యులైన ఎమ్మెల్సీలకు కల్పిస్తోంది. దీని ప్రకారం.. చర్చకు స్వీకరించిన బిల్లును శాసనమండలిలో తిరస్కరిస్తే, తిరిగి అసెంబ్లీకి వెళుతుంది. అప్పుడు కూడా అసెంబ్లీ మళ్లీ ఆమోదించి, రెండోసారి శాసనమండలికి పంపుతుంది. రెండవసారి 'మండలి' ఆమోదించక పోయినా, దానిని పరిగణనలోకి తీసుకోకుండా గవర్నర్ వద్దకు వెళుతుంది. గవర్నర్ ఆమోదం పొందినట్లయితే, ఆ బిల్లు.. చట్టంగా మారుతుంది. అంటే, ఎమ్మెల్సీల కంటే.. ఎమ్మెల్యేలకున్న అధికారం పటిష్టమైనది..!

ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. "మరి, మొదటి భార్యకే అన్ని హక్కులు ఉంటాయిగా..? రెండో భార్యకు న్యాయం ఎలా చేసినట్లవుతుంది..?" అని ప్రతివాద లాయర్ ప్రశ్నించారు.

"నిజమే సారూ..! మొదటి పెండ్లాం ఉండంగా, రెండో పెండ్లి చేస్కోవద్దంటున్నారు. తప్పు అంటున్నారు. మరి, గీ పెజలందరూ ఓట్లేసి గెలిపించిన ఎమ్మెల్లేలుండంగ.. గా ఎమ్మెల్సీ లెందుకు సెప్పుండ్రీ..? ఆళ్లకు జీతబెత్తాలు, సెక్కూరిటీ ఖరుచులు.. లచ్చలు, కోటలు రూపాయల్.. గయన్నీ పెజలు సొమ్మె గదా..? దండుగ జేసుడెందుకు..??" అడిగాడు యాదగిరి.

"అంటే, నువ్వు రెండో పెళ్లి చేసుకుంటే, తప్పు కాదంటాప్ – అంతేనా..?" "ఔ మల్ల.. గంతెగదా..!"

"ప్రభుత్వం పరిపాలన కోసం ఏర్పాటు చేసే కొత్త చట్టాల రూపకల్పనలో చర్చ కోసం.. మేధావివర్గాల చేత ఎమ్మెల్సీల నియామకం జరుగుతుంది. బోడి గుండుకూ, మోకాలి చిప్పకూ ముడిపెట్టినట్లు, నీ రెండో పెళ్లికీ, శాసన మండలికీ ముడి పెడతావేం..? రెండూ ఒకటెలా అవుతుంది..?" అడిగాడు ప్రతివాద లాయర్.

"ఔ.. సారూ..? ఆళ్లు గోప్పోళ్లయితే, రెండు దఫాల ఆళ్లు ఒప్పుకోకుంటే.. గా బిల్లును గవరునర్ సాబ్కు కాడికి పంపుడేందీ..? గీ

పెజలు ఏసిన ఓట్లతోటి గెలిసిన ఎమ్మెల్లేల మాటనే చెల్లుతుంది గదా..? ఇగ, గా ఎమ్మెల్లీసీలు ఎందుకుంటారు..? గాడ, ఎమ్మెల్లీసీలున్నట్లె.. నా ఇంట్ల రెండో పెండ్లామంటే, తప్పేంటీ సెప్పుండ్రీ..? ఇద్దర్ని చక్కంగనే చూసుకుంట గదా..?"

"ఒక వ్యక్తి ఒకేసారి ఇద్దరికీ న్యాయం చేయలేరుగా..?" మళ్లీ అడిగాడు ప్రతివాద లాయర్. "ఇద్దరు బిడ్డలున్నోళ్లు.. ఒక్క పిల్లగాన్నే సాదుకుంటరా ఏందీ..? కొడుకు లెక్కనే, కూతుర్ని పావ్రం జేస్తరు.." చెప్పాడు యాదగిరి.

"యువరానర్.. యాదగిరి వితండవాది అని త్రోసిపుచ్చడానికి లేదు. అతను ఎత్తి చూపుతున్నది. మామూలు విషయం కాదు. ప్రభుత్వానికీ, ప్రజల సొమ్ముకూ ముడిపడి ఉన్న అధికారిక అంశం. దీనిని కూలంకుషంగా పరిశీలించి, తుది నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను" అని వివరించాడు ప్రతివాద లాయర్.

వాదోపవాదాలు విన్న తరువాత.. తుది తీర్పును వచ్చే సోమవారం వెలువడుతుందని ప్రకటించారు జడ్జి.

ఈ కేసు వివరాలతో.. ఇటు వార్తపత్రికలలోనూ ప్రముఖంగా ప్రచురించారు, అటు టి.వి. ఛానెల్స్ లోనూ చర్చ కార్యక్రమాలు ప్రసారం చేశారు.

ప్రజలలోనూ ఎక్కడ చూసినా.. ఇదే చర్చ..!

రెండో పెళ్లి చేసుకుంటే, తప్పేంటీ..?

ఎమ్మెల్యేల మాటనే చెల్లినప్పుడు.. ఎమ్మెల్సీలు ఎందుకు..??

రోజురోజుకీ.. ప్రజలలో ఆసక్తి పెరిగింది. వచ్చే సోమవారం జడ్జిమెంట్ ఎలా వెలువడుతుందో అనే ఉత్సాహం

"ఒక వ్యక్తి ఒకేసారి ఇద్దరికీ న్యాయం చేయలేరుగా..?" మళ్లీ అడిగాడు ప్రతివాద లాయర్. "ఇద్దరు బిడ్డలున్నోళ్లు.. ఒక్క పిల్లగాన్నే సాదుకుంటరా ఏందీ..? కొడుకు లెక్కనే, కూతుర్ని పావ్రం జేస్తరు.." చెప్పాడు యాదగిరి.

"యువరానర్.. యాదగిరి వితండవాది అని త్రోసిపుచ్చడానికి లేదు. అతను ఎత్తి చూపుతున్నది. మామూలు విషయం కాదు. ప్రభుత్వానికీ, ప్రజల సొమ్ముకూ ముడిపడి ఉన్న అధికారిక అంశం. దీనిని కూలంకుషంగా పరిశీలించి, తుది నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను" అని వివరించాడు ప్రతివాద లాయర్.

రెట్టింపయింది..!

సోమవారం..

యాదగిరి రెండో పెళ్లి కేసు తీర్పు ఏ విధంగా వస్తుందోనని రాష్ట్రంలోని ప్రజలందరూ ఆసక్తితో ఉండటంతో ఒక ప్రముఖ టి.వి. ఛానెల్స్ వారు తాజా వార్తల సమాచారంగా కోర్టు ప్రాంగణంలో నుండి ప్రత్యక్ష ప్రసారం చేపట్టారు.

అందరూ ఆసక్తిగా టి.వి. వార్తల కోసం ఎదురుచూస్తున్నారు.

యాదగిరి రెండో పెళ్లి కేసు పూర్వాపరాలు పరిశీలించిన జడ్జిగారు ముందుగా యాదగిరి మొదటి భార్య ప్రవేశపెట్టమన్నారు.

యాదగిరి భార్య దేవమ్మ బోనులో నిలబడగానే "మీ భర్త యాదగిరి రెండో పెళ్లి చేసుకోవడానికి నీకు సమ్మతమేనా..?" అడిగారు జడ్జి. ఆ ప్రశ్నతో కోర్టులో ని వారంతా అవాక్కయ్యారు..!

దేవమ్మ ఏమని జవాబు చెపుతుందోనని ఆసక్తిగా చూస్తున్నారు. ఒప్పుకుంటే, బావుంటుందనీ.. యాదగిరి ఆశగా ఎదురు చూశాడు. అన్ని విధాల ఆలోచించిన దేవమ్మ తడబడకుండా బదులిచ్చింది. "ఆయనిట్టం.. చేసుకోనియ్యుండ్రీ..!"

ఆ మాటతో యాదగిరి ముఖంలో సంతోషం విరిసింది. అదీ ఒక్క క్షణ కాలమే. "గట్లయితే, నేను గూడా రెండో పెండ్లి చేస్కోవడం తప్పు కాదంటేనే..!" అంటూ కండిషన్ పెట్టింది దేవమ్మ.

అక్కడున్న వాళ్లంతా ఒక్క క్షణం షాక్ అయ్యారు..!

యాదగిరి గొంతులో పచ్చివెలక్కాయ పడినట్లయింది..!!

ఆ మాటలోని భావం అర్థమయ్యే సరికి అక్కడి వారి పెదవులపై చిరునవ్వు మెరిసింది దేవమ్మ సమయస్ఫూర్తికి.

దేవమ్మ మనోభావం తెలిసిన జడ్జి వెంటనే తన తీర్పు వెలువరించారు.

"స్త్రీ, పురుషులు ఎవరైనా.. సమానమేనని మరోసారి నిరూపించింది దేవమ్మ. మగవారికో న్యాయం, ఆడవారికో న్యాయం ఉండకూడదని ఘంటాపథంగానే చెప్పేసింది. ఇక, రెండోపెళ్లి విషయంలో యాదగిరిని తీవ్రంగా మందలిస్తూ, మళ్లీ పెళ్లి చేసుకోవడానికి ప్రయత్నిస్తే.. చట్టరీత్యా చర్య తీసుకోవచ్చని పోలీసుశాఖకు ఆదేశించడమైనది. ఇక్కడ మనం గుర్తుంచుకోవలసిన అతి ముఖ్యమైన అంశం.. యాదగిరి ఎత్తి చూపిన శాసనమండలి విషయం. 'అల్పుని మాటయే జనవాక్యంబ'నీ పరిపాలన సాగించిన శ్రీరాముని సాక్షిగా.. రామ రాజ్యంలా ప్రభుత్వ పాలన ఉండాలని ప్రజలందరూ కోరుకుంటున్నట్లుగానే.. ఈ విషయంపై తగు వివరణ ఇవ్వవలసిందిగా.. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడ మైనది"

తుది తీర్పు వినగానే యాదగిరి మరోసారి అనుకున్నాడు.

'తనది సోంవారం.. మందిది మంగళారం.. అన్నట్టుంది గీ దునియా తరీఖా.." ★



జూన్ 23
అంతర్జాతీయ
ఒలింపిక్స్ డే

ఒలింపిక్స్ చరిత్రలో భారత్ ఎక్కడ?

క్రీడలు స్నేహ వారధులు, క్రీడలు చక్కటి ఆరోగ్యానికి బాటలు అన్న స్ఫూర్తితో అంతర్జాతీయ ఒలింపిక్స్ ఉద్యమం గత 12 దశాబ్దాలుగా 204 దేశాలలో వెల్లివిరుస్తోంది. భిన్నమతాలు, జాతుల మానవాళిని ఏకతాటిపైన నడిపిస్తోంది. ఒలింపిక్స్. మాట వినగానే నాలుగేళ్లకోసారి జరిగే ప్రపంచ క్రీడల పండుగ అని ఇట్టే గుర్తుకొస్తుంది. అయితే గత 12 దశాబ్దాలుగా ఎన్నో అడ్డంకులు, అవరోధాలను అధిగమించడమే కాదు, కాలపరీక్షకు తట్టుకొని నిలబడిన మహా ఉద్యమమే ఒలింపిక్స్.

ఫ్రెంచ్ రాజనీతిజ్ఞుడు బారెన్ పియరీ డీ కోబెర్టిన్ ప్రారంభించిన ఒలింపిక్స్ ఉద్యమం అంతై ఇంతై అంతింతై అన్నట్లుగా ఎదుగుతూ వస్తోంది. ఒలింపిక్స్ స్ఫూర్తిని విశ్వజనీనం చేసేందుకు ప్రతి ఏడాది జూన్ 23న అంతర్జాతీయ ఒలింపిక్స్ దినంగా పాటిస్తూ వస్తున్నారు. అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘానికి అనుబంధంగా ఉన్న దేశాలలో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తూ క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తున్నారు.

క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

మూడు సంవత్సరాల క్రితమే నూరేళ్ల వేడుకలు జరుపుకొన్న భారత ఒలింపిక్ సంఘం పరిస్థితి మాత్రం రెండడుగులు ముందుకు, నాలుగడుగులు వెనక్కు అన్న తీరుగా ఉంది. జనాభా పరంగా ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిచిన భారత్‌కు 1947లో స్వాతంత్ర్యం వచ్చినా, 1900 సంవత్సరం నుంచే ఒలింపిక్స్‌లో పాల్గొంటోంది. బ్రిటిష్ వలస పాలిత దేశంగా ఉన్న భారత్‌కు చెందిన ఒకేఒక్క అథ్లెట్ నార్మన్ ప్రిట్ చర్డ్ పారిస్ వేదికగా జరిగిన 1900 ఒలింపిక్స్‌లో ట్రాక్ అండ్ ఫీల్డ్ అంశాలలో రెండు రజత పతకాలు సాధించడంతో పతకాల వేటకు శ్రీకారం చుట్టారు. భారత ఒలింపిక్స్ సంఘం సర్ దొరాబ్ టాటా అధ్యక్షుడుగా 1927లో ఆవిర్భవించి, అంతర్జాతీయ ఒలింపిక్స్ సమాఖ్యకు అనుబంధంగా ఉంటూ, భారత్‌లో క్రీడారంగ అభివృద్ధితో పాటు ఒలింపిక్స్ ఉద్యమం పటిష్టత కోసం పాటుపడుతోంది. దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, రక్షణ దళాలకు చెందిన మొత్తం 35 ఒలింపిక్స్ సంఘాలు ఇందులో భాగస్వాములుగా ఉన్నాయి. మొత్తం 28 రకాల క్రీడలకు చెందిన క్రీడాసంఘాలు అనుబంధంగా ఉంటూ వస్తున్నాయి. 1951లో ఆసియా క్రీడలకు తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఘనత భారత ఒలింపిక్స్ సంఘానికి మాత్రమే దక్కుతుంది. 1987లో దక్షిణాసియా దేశాల సమాఖ్య క్రీడలు, 2003లో ఆఫ్రో-ఆసియా క్రీడలు, 2010లో కామన్వెల్త్ క్రీడలు నిర్వహించిన అనుభవం భారత ఒలింపిక్స్ సంఘానికి ఉంది.

శతాబ్ద కాలంలో 35 పతకాలు

1900 పారిస్ ఒలింపిక్స్ నుంచి 2021 టోక్యో ఒలింపిక్స్ వరకూ క్రమం తప్పకుండా ప్రపంచ క్రీడోత్సవాలలో భారత బృందాలు పాల్గొంటున్నా, పతకాల సాధనలో మాత్రం అంచనాలకు తగ్గట్టుగా రాణించలేకపోతున్నాయి. గత నూరు సంవత్సరాలుగా భారత్ సాధించిన మొత్తం పతకాలు 32 మాత్రమే. ఇందులో 10మాత్రమే బంగారు పతకాలు. వాటిలోనూ హాకీ జట్టు అందించినవే ఎనిమిది ఉన్నాయి. 1928 నుంచి 1956 ఒలింపిక్స్ వరకూ హాకీలో వరుసగా ఆరు బంగారు పతకాలు సాధించిన ఘనత భారత్ సొంతం. వ్యక్తిగతంగా బంగారు పతకం సాధించిన ఘనత షూటర్ అభినవ్ భింద్రా, సూపర్ అథ్లెట్ నీరజ్ చోప్రాలకు దక్కుతుంది. 2008 బీజింగ్ ఒలింపిక్స్ షూటింగ్‌లో అభినవ్, 2021 టోక్యో ఒలింపిక్స్ జావలిన్ త్రోలో నీరజ్ చోప్రా భారత్‌కు స్వర్ణపతకాలు అందించారు. రజత పతకాలు సాధించిన మన క్రీడాకారులలో నార్మన్ ప్రిట్ చార్డ్, రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్, సుశీల్ కుమార్, విజయ్ కుమార్, పీవీ సింధు, చాను ఉన్నారు. వివిధ క్రీడలకు చెందిన అథ్లెట్లు 17 కాంస్య పతకాలు అందించారు.

తెలుగు తేజాలు మల్లీశ్వరి, సింధు

ఒలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి తెలుగు మహిళగా కరణం మల్లీశ్వరి చరిత్ర సృష్టించగా, రజత పతకం సాధించిన భారత తొలి మహిళగా పీవీ సింధు నిలిచింది. బాక్సర్ మేరీకోమ్, వస్తాదు సాక్షీ మాలిక్, బ్యాడ్మింటన్ క్వీన్ సైనా నెహ్వాల్‌లు కాంస్య పతకాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. భారత ప్రభుత్వం, క్రీడామంత్రిత్వ శాఖ ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ ఎన్ని రకాలుగా చర్యలు తీసుకున్నా, విశ్వక్రీడాసమరంలో భారత్ పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది.

2028పైనే ఆశలు

భారత ఒలింపిక్ సంఘం 2028 గేమ్స్‌పై ఎన్నో ఆశలు పెట్టుకుంది. కార్పొరేట్ సైలిలో కార్యకలాపాలు నిర్వహిస్తూ జాతీయ క్రీడారంగాన్ని కొత్తపుంతలు తొక్కించడం ద్వారా 2028 ఒలింపిక్స్ నాటికి భారత్‌ను తిరుగులేని క్రీడాశక్తిగా తీర్చిదిద్దాలన్న పట్టుదలతో ఉంది. ★

దమో దారుణం

మధ్యప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రం. అక్కడ దమో అనే పట్టణంలో మే 31వ తేదీన ఒక పాఠశాల ముందు ఒక పోస్టర్ దర్శనమిచ్చింది. ఇంటర్‌మీడియెట్ పరీక్షలలో ఆ పాఠశాల విద్యార్థినులు చూపిన ప్రతిభను శ్లాఘిస్తూ తయారు చేసిన పోస్టర్ అది. అంతవరకు బాగానే ఉంది. కానీ అందులో ఉన్న 15మంది బాలికలకు నెత్తి మీద హిజాబ్‌లుఉన్నాయి. వారి ఫొటోల కింద హిందూ, జైన్‌పేర్లు ఉన్నాయి. ఇదే పెద్ద సంచలనంగా మారింది. ఆ పోస్టర్,అందులోని మతలబు బాగా వైరల్ అయింది. తరువాత బయటపడిన విషయాలు దిగ్భ్రాంతి కలిగించేవిగా ఉన్నాయి.

ఆగస్ట్ 15 పండుగకైనా, ఇతర ఉత్సవాలకైనా అక్కడి ఆడపిల్లలంతా హిజాబ్ ధారణలోనే ఉంటారు. ఉత్సవాలు కూడా ముస్లిం సంప్రదాయం మేరకే జరుగుతున్నాయి. అక్కడ చార్లెస్ డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతా నికి బదులు సనాతన ఇస్లామిక్ సంప్రదాయం చెప్పే జీవ పరిణామం గురించి బోధిస్తున్నారు. వక్రీకరించిన భారత భౌగోళిక చిత్రపటాన్ని అక్కడ ప్రదర్శించారు. కర్ణాటకలో హిజాబ్‌తో పాఠశాలలోకి ప్రవేశం నిరాకరిస్తే, ఇక్కడ పాఠశాలకు వచ్చిన ప్రతి బాలిక నెత్తిన హిజాబ్ తగిలించేటట్టు చేశారు.

ఇంతకీ ఆ పాఠశాల పేరు గంగాజమున. కాబట్టి ముస్లింల దృష్టిలో గంగా జమునా తెహజీబ్ అంటే ఇదేనని నిర్ధారణకు రావచ్చు. హిందూ బాలికలను ఇస్లాం వైపు నడిపించడమే గంగాజమునా తెహజీబ్. అంతేకాదు, అక్కడ మతం మారిన ముగ్గురు హిందూ ఉపాధ్యాయినులు కూడా ఉన్నారు. అయితే తరువాత వారు దమో జిల్లా కలెక్టర్‌ను కలసి, తమను ఎవరూ మతం మార్చలేదనీ, ప్రేమ వివాహాల కోసం తామే మారామని చెప్పి వచ్చారు.

ఆ పోస్టర్‌లో మొత్తం 18 ఫొటోలు ఉన్నాయి. ముగ్గురు అబ్బాయిలు, మిగిలిన వారు బాలికలు. అందరి తలల మీద హిజాబ్ ఉన్నప్పటికీ అందులో నలుగురు అమ్మాయిలు హిందూ, జైన్ కుటుంబాల నుంచి వచ్చినవారే. లోపల సారే జహాసె అచ్చా పాడతారు. ఒకరికి ఒకరు ఎదురుపడితే ముస్లిం పద్ధతిలో అస్సలామాలేకుం, వారముతల్లాహి వబ్రాకథు అని పలకరించుకుంటున్నారు. చాలా చిత్రంగా ఇందుకు సంబంధించిన వీడియోలు, దృశ్యాలు వైరల్ అయి ప్రభుత్వం విచారణకు ఆదేశించినప్పటికీ ప్రాథమిక దర్యాప్తులో ఏమీ తేలలేదు. ముందుకు వచ్చి కేసు పెట్టడానికి ఎవరూ సిద్ధపడలేదు. పిల్లలు కూడా తమ ఇష్టం మేరకే ధరిస్తున్నామని చెబుతున్నారు. ఇదే కదా పరమతాల వారికి వెసులుబాటు.

నిజానికి ఈ గంగాజమునా పాఠశాల మీద 2021 నుంచి వివాదాలు, ఆరోపణలు ఉన్నాయి. ఆ సంవత్సరమే విశ్వహిందూ పరిషత్ జిల్లా అధికారులకు వినతిపత్రం ఇచ్చింది. ఈ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు విద్యాశాఖ నిర్దేశించిన పాఠ్య ప్రణాళిక మేరకు కాకుండా, మదర్సా తరహా విద్య బోధిస్తున్నారని పరిషత్ ఫిర్యాదు చేసింది. అబ్బాయిలు చేతికి దారాల వంటివి కట్టుకు రాకూడదని ఆంక్ష పెట్టారు. మహమ్మదీయేతరుల చేత కూడా నమాజ్ చేయిస్తున్నారు. ఇంత జరిగినా కూడా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ హాజీ ఇద్రిస్ వాస్తవాలను, సాక్ష్యాలను దాచడానికి ప్రయత్నిస్తున్నాడు. అది హిజాబ్‌లా కట్టుకున్న తలగుడ్డే కాని హిజాబ్ కాదు, అబద్ధాలు ప్రచారం చేయవద్దని చెబుతున్నాడు. కానీ మదర్సా తరహా విద్యకు సంబంధించిన అన్ని సాక్ష్యాలను చెరిపి వేయడానికి క్షణాల మీద పాఠశాలకు రంగులు వేయించాడు. తమ పాఠశాల నిబంధనలలో హిజాబ్ ధారణ గురించి ఎక్కడా లేదని ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ కూడా రాశాడాయన. ఏమైనప్పటికి ఇది హిజాబ్ రగడేనని, దీని మీద దర్యాప్తు

అమెరికా పాఠశాలల

అమెరికాలో ఉటా స్కూల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న ప్రాథమిక, అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలు నుంచి బైబిల్ పఠనాన్ని తొలగించారు. కారణం– అందులో అశ్లీలత, హింస ఉన్నాయని వారు చెబుతున్నారు. అక్కడి పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థి తండ్రి చేసిన ఫిర్యాదు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. బైబిల్‌లో ఉన్న విషయం బాలలకు చెప్పదగినది కాదని ఆయన వాదన. నిజానికి 2022లోనే ఉటా జిల్లా యంత్రాంగం ఒక చట్టాన్ని అమలులోకి తెచ్చింది. దాని ప్రకారం బూతుచిత్రాలు, అసభ్యకర అంశాలు పాఠ్య పుస్తకాలలో ఉండకూడదు. లైంగిక గుర్తింపు, లైంగిక అంశాలను బోధించే చాలా పుస్తకాలను ఆ చట్టం వచ్చిన తరువాత నిషేధించారు. 2022 చట్టం వచ్చిన వెంటనే అమలులోకి తెచ్చిన పాఠశాల డేవిస్ స్కూల్. ఇది సాల్ట్ లేక్ జిల్లా ఉత్తర ప్రాంతంలో ఉంది. కానీ బీబీసీ కథనం ప్రకారం ఆ చట్టం వచ్చే నాటికే ఆ పాఠశాల వారు తమ గ్రంథాలయం నుంచి ఆరు లేదా ఏడు ప్రతులను తొలగించారు. బైబిల్ మీద ఫిర్యాదు చేసిన ఆ విద్యార్థి తండ్రి ఆరోపణ ప్రకారం కింగ్ జేమ్స్ బైబిల్ మైనర్ బాల బాలికలకు చెప్పదగిన ఉన్నత విలువలు కలిగిన పుస్తకం కాదు. ఎందుకంటే ఆ అంశాలన్నీ ఆధునిక కాలంలో మనం చెప్పుకుంటున్న పోర్నోగ్రఫి కిందకి వస్తాయి అని ఆయన చెప్పారు. కాగా, బైబిల్‌ను తొలగించిన తొలి పాఠశాల డేవిస్ స్కూల్ కాదు. అంతకు ముందు టెక్సాస్‌లోని ఒక పాఠశాల కూడా తమ గ్రంథాలయం నుంచి తొలగించింది. నిరుడు జరిగిన ఈ పరిణామం కూడా కొందరు విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకే జరిగింది. డేవిస్ స్కూల్ నిర్ణయం తరువాత డేవిస్ స్కూల్ డిస్ట్రిక్ట్‌లో చాలా పాఠశాలలు ఇదే బాటను అనుసరించాయి.

కింగ్ జేమ్స్ బైబిల్‌ను తొలగించిన ఉటా పాఠశాలకే మరొక విన్నపం కూడా వచ్చింది. అది– బుక్ ఆఫ్ మోర్మన్. అశ్లీలత దృష్ట్యా దీనిని కూడా తొలగించాలని మరొక విన్నపం వచ్చింది. ఈ పుస్తకాన్ని లేటర్ డే సెయింట్ చర్చ్ ఆఫ్ జీసస్ క్రైస్ట్‌లో

అవసరమని ముఖ్యమంత్రి నిర్ణయానికి వచ్చారు. ఇప్పుడు విషయం దర్యాప్తులో ఉంది. ఇది ఒక ముస్లిం కుటుంబం నడుపుతున్న పాఠశాల. దీని యజమాని పేరు ముస్తాక్ ఖాన్. ఇతడికి బీడీల వ్యాపారం, కాయధాన్యాల వ్యాపారం కూడా ఉన్నాయి. మొత్తంగా జీఎస్‌టీ ఎగవేత, మతమార్పిడి ఆరోపణలు కూడా ఉన్నాయి. వీటన్నిటి మీద కూడా దర్యాప్తు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

బీజేపీ పాలిత రాష్ట్రంలో కూడా ఇలాంటి చర్యలకు ముస్లిం మతోన్మాదులు పాల్పడడం తెంపరితనమే. కయ్యానికి కాలు దువ్వడమే. కొందరు అధికారులు కూడా ఈ పాఠశాలకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నట్టే ఉంది. దర్యాప్తునకు వచ్చిన జిల్లా విద్యాధికారి మీద స్థానికులు సిరా చిమ్మారు. అంతకు ముందు ఇదే పాఠశాలకు క్లీన్‌చిట్ ఇచ్చేశాడు. ఇలాంటి నీచపు పనులు ఇంకా ఎక్కడెక్కడ జరుగుతున్నాయో పూర్తిగా దర్యాప్తు చేయిస్తామని, ఇది చిన్న విషయం కాదని ముఖ్యమంత్రి శివరాజ్ హెచ్చరించారు. ★

నుంచి బైబిల్ తొలగింపు

బోధిస్తారు. ఈ చర్చ్ ప్రధాన కేంద్రం సాల్ట్‌లేక్ నగరమే. ఇందులో కూడా యుద్ధాలు, అశ్లీలత, తలలు ఖండించడం, వ్యక్తులను అపహరించడం, హింసకు సంబంధించిన అంశాలు ఉన్నాయని ఆరోపణ. ఏమైనా పాఠశాలల గ్రంథాలయాలలో ఎలాంటి పుస్తకాలు ఉంచాలి? అన్న అంశం మీద అమెరికాలో గట్టి చర్చే జరుగుతోంది. ప్రధానంగా క్రైస్తవానికి సంబంధించిన పుస్తకాల విషయంలో దీని మీద సర్వే కూడా జరిగింది. టెక్సాస్, ఫ్లోరిడా, మిస్సోరీ, ఉటా, దక్షిణ కరోలినా రాష్ట్రాలలో ఈ పుస్తకాల తొలగింపు ప్రకంపనలనే సృష్టిస్తున్నది. కొందరైతే ఎల్‌జీబీటీక్యూ, లైంగిక పరిజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలను తొలగించడంపై కొన్ని పాఠశాలల యాజమాన్యాలపై వ్యాజ్యాలు నడుపుతున్నాయి. ఇంకొన్ని ప్రాంతాలలో మాత్రం వయసుకు తగ్గ పుస్తకాలు మాత్రమే పిల్లలు చదవాలన్న వాదనకు గట్టి మద్దతు ఉంది. కాగా, కింగ్ జేమ్స్ బైబిల్ వంటి పుస్తకాలను తొలగించవచ్చునని 2022 నాటి అమెరికన్ ఫ్యామిలీ సర్వేలో తేలిందని డిజెర్ట్ న్యూస్ వెల్లడించింది. ఉటా పాఠశాల అశ్లీలత, హింస వంటి అంశాలే కాకుండా, అశ్లీలతకు చోటిచ్చే అంశాలు ఉన్నా కూడా పుస్తకాలను తొలగించింది.

మరొకమైపు అమెరికాలోని సంప్రదాయవాదులు మాత్రం పాఠశాలల్లో వివాదాస్పద ఎల్‌జీబీటీక్యూ హక్కులు, జాతులకు సంబంధించిన విషయాలు బోధించరాదని వాదిస్తున్నారు. ఈ సంవత్సరం మే మాసంలో కూడా కన్సాస్‌లోని ఒక పాఠశాల విద్యార్థులు కూడా బైబిల్‌ను తొలగించవలసిందని విజ్ఞప్తి చేశారు. ★

మంచి సంతానం కోసం 'గర్భ సంస్కార'

గర్భిణులకు ప్రశాంత వాతావరణం అవసరమంటుంది భారతీయ జీవనం. ఆహ్లాదకరమైన దృశ్యాలు, శుభప్రదమైన వాక్యాలు వారికి అవసరమంటుంది కూడా. ఇందుకు మంచి మార్గం మన పురాణాలు. వాటిలోని ఘట్టాలు. లీలావతి గర్భంతో ఉండగా నారదుడు ఆమెకు మంగళకరమైన విషయాలు బోధించడం వల్ల తండ్రి హిరణ్యకశిపుడు రాక్షసరాజే అయినా ప్రహ్లాదుడు వంటి మహోన్నత భక్తుడు జన్మించాడని మన నమ్మకం. గర్భస్థ శిశువు బయటి శబ్దాలు వింటాడని ఇటీవలి పరిశోధనలు చెప్పాయి.

నాలుగో మాసం నుంచి ఆ శిశువుకు వినే గుణం మొదలవుతుంది. తల్లి ఉద్వేగాలు, ఆనందాలు కూడా ఆ శిశువుకు చేరతాయని కూడా తేలింది. విజ్ఞానశాస్త్రం కూడా ధ్రువీకరించిన ఈ అంశం ఆధారంగానే కొన్ని కొన్ని వేళలలో గర్భిణులకు మంచి మాటలు కథలు, పురాణాలు వినిపిస్తారు. అలాగే కుటుంబసభ్యుల పేర్లు వినిపిస్తారు. అందుకే ఆర్ఎస్ఎస్ అనుబంధ సాంస్కృతిక సంస్థ 'సంవర్ధినీ న్యాస్ గర్భ సంస్కార్' పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ప్రకారం మనవైన మత గ్రంథాలను చదివేలా గర్భిణులను ప్రోత్సహిస్తారు. అంటే భారతం, భాగవతం, రామాయణ గాథలు, గీతా శ్లోకాలు వారు చదువుకునేందుకు సహకరిస్తారు. దీని వల్ల సంస్కారం కలిగినవారు, దేశం పట్ల అనురాగం కలిగినవారు జన్మిస్తారని నమ్మవచ్చునని సంస్థ స్పష్టం చేసింది. ఇంతకీ ఇదంతా వైద్యుల పర్యవేక్షణలోనే జరుగుతుంది. వీటితో పాటు గర్భిణులు తీసుకోవలసిన ఆహారం వివరాలు, ఇతర జాగ్రత్తల గురించి కూడా తెలియచేస్తారు. గర్భిణులకు పరిమితమైన యోగసాధన కూడా ఇందులో భాగంగా ఉంటుంది. గర్భిణుల కోరిక మేరకు ఆయుర్వేద, అల్లోపతి, హోమియోపతి ఔషధాలతోనే ఇదంతా జరుగుతుంది. ఈ కార్యక్రమం గర్భిణిగా ఉన్నప్పుడే కాదు, శిశువు జన్మించిన రెండేళ్ల దాకా కొనసాగుతుంది. ★

తెలుసుకుందాం

వీరభద్రస్వామి ఆలయం - కురవి

తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా, కురవి గ్రామంలో ఈ ఆలయం కొలువుదీరింది. సకల శక్తిమూర్తి, వరప్రదాత శ్రీ వీరభద్రస్వామి శ్రీ భద్రకాళి సమేతంగా కొలువుండటం వల్ల దీనిని 'శ్రీ వీరభద్రేశ్వరాలయం' అని పిలుస్తారు. గర్భగుడిలో మూలవిరాట్ వీరభద్రస్వామి త్రినేత్రుడై దశహస్తాలతో రౌద్రరూపంగా ఉండటం విశేషం. ప్రతియేటా మహాశివరాత్రి నాడు జాతర ప్రారంభమై ఉగాదికి ముగుస్తుంది. రాష్ట్రంలో మేడారం తర్వాత జరిగే అతిపెద్ద జాతర ఇదే కావడం గమనార్హం.

కథ

బుద్ధిలేనివాళ్లు!

అనగనగా ఒక ఊరు. ఆ ఊళ్లో సుబ్బయ్య, సూరయ్య అనే స్నేహితులుండేవారు.

అయితే ఆ ఇద్దర్ని ఊళ్లో వారంతా బుద్ధిలేనివాళ్లు అనేవారు. వాళ్లు అమాయకులు కూడా. దీంతో ఎవర్నీ ఏమీ అనేవారు కాదు.

ఒకసారి సుబ్బయ్య గ్రామాధికారిని కలిశాడు.

'అయ్యా, నన్ను అందరూ బుద్ధిలేనివాడంటారు కదా, అది నిజమేనా?' అని అడిగాడు, అమాయకంగా.

దానికి ఆ గ్రామాధికారి బదులిస్తూ 'నేనొకటి అడుగుతాను చెప్పు. మా కుటుంబంలో నలుగురు ఉన్నారు. ఒకరు నా భార్య, ఇంకొకరు నా కూతురు. మూడోవాడు నా కొడుకు. నాలుగో మనిషి ఎవరు?' అని ఆ గ్రామాధికారి అడిగాడు.

'తమరు చెబితేనే కదా నాకు తెలిసేది?' అన్నాడు సుబ్బయ్య.

'ఓరి బుద్ధిలేనివాడా, నాలుగోవాణ్ణి నేనే!' అన్నాడు గ్రామాధికారి.

తరువాత సుబ్బయ్య సూరయ్యకు అదే

పద్యము

ఉత్తమ గుణములు నీచున
కెత్తెఱగున గలుగనేర్చు నెయ్యడలం దా
నెత్తిచ్చి కఱిగిపోసిన
నిత్తడి బంగార మగునె యిలలో సుమతీ!

భావం : ఓ సుమతీ! బంగారమునకు సమానమైన ఇత్తడిని తీసుకొని ఎన్నిసార్లు కరిగించి పోసినను బంగారము ఎట్లు కాదో, అదేవిధంగా లోకములో నీచునకు ఎక్కడను, ఏ విధముగాను మంచి గుణములు కలుగనేరవు అని భావం.

శ్లోకము

శూరస్య మరణం తృణం
ఉదారస్య తృణం విత్తం, శూరస్య మరణం తృణం
విరక్తస్య తృణం భార్యా, నిస్పృహస్య తృణం జగత్

భావం : ఉదారునకు ధనం తృణప్రాయమనిపిస్తుంది. శూరుడికి ప్రాణమంటే లెక్కలేదు. విరాగికి భార్యను వదులుట సులభం. నిస్పృహతో ఉన్నవారికి లోకమే గడ్డిపరకలా కనిపిస్తుంది.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

ఉల్లి	రఫానస్ సెటైవమ్
తామర	నీలంబో న్యూసిఫెరా
తులసి	ఎంబ్లికా అఫిషినాలిస్
ముల్లంగి	ఎల్లియం సెపా
ఉసిరి	ఆసిమం సాంక్టం

ఫ్లవరింగ్ ప్లాంట్స్–ఫ్రూట్స్ ; ఫ్లవరింగ్ ప్లాంట్స్–ఫ్రూట్స్ ; ఫ్లవరింగ్ ప్లాంట్స్–ఫ్రూట్స్ ; ఫ్లవరింగ్ ప్లాంట్స్–ఫ్రూట్స్ : జవాబులు

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

దత్తాత్రేయ బాలకృష్ణ తమనే

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. ఈయనను అందరూ దత్త తమనే అని పిలిచేవారు. మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో ఏప్రిల్ 13, 1913న జన్మించారు. థానేలో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నాడు. ఎన్నోసార్లు పోలీసు లాఠీ దెబ్బలు తిన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. 102 ఏళ్ల వయస్సులో ఏప్రిల్ 6, 2014న తుదిశ్వాస విడిచారు.

జనరల్ నాలెడ్జ్

1. గోవా రాష్ట్ర రాజధాని ఏది?
2. ప్రపంచ పర్యాటక దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
3. కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఎవరు?

సమాధానాలు : 1. పనాజీ; 2. సెప్టెంబర్ 27; 3. అశ్వినీ వైష్ణవ్

మెదడుకు మేత

కాళ్లు లేవు కానీ నడుస్తుంది, కళ్లు లేవు కానీ ఏడుస్తుంది?

జవాబు : ఇంక్లు

మంచిమాట

తప్పుదారి పట్టిన మనస్సు కంటే పెద్ద శత్రువు ఏదీ లేదు!

పరీక్ష పెట్టాడు. 'సూరయ్యా, ఒకటి అడుగుతా, చెప్పు! మా కుటుంబంలో నలుగురు. ఒకరు నా భార్య, ఇంకొకరు నా కూతురు. మూడోవాడు నా కొడుకు. నాలుగో మనిషి ఎవరు? అని అడిగాడు.

'నువ్వేగా?' అన్నాడు సూరయ్య.

'ఓరి బుద్ధిలేనివాడా, నాలుగోవాడు మన గ్రామాధికారి!' అన్నాడు సుబ్బయ్య.

ఎవరికి నిజంగా బుద్ధిలేదో సూరయ్యకు అప్పుడు అర్థమైంది. సుబ్బయతో కలిసి తిరగడం వల్లే ఊళ్లో అందరూ తనను కూడా బుద్ధిలేని వాడు అంటున్నారని గ్రహించాడు.

అప్పటినుంచి సుబ్బయ్యతో కలిసి తిరగడం మానేశాడు. ఆ తర్వాత అతన్ని ఎవరూ బుద్ధిలేనివాడు అని పిలవలేదు. ★

విందు.. వినోదం... పెండ్లి.. పేరంటం...
అన్నింటా మీ నేస్తం.
క్రేన్
వక్క పలుకులు
వీటికి సాటి మరేవి లేవు
www.craneindia.net
శ్రీ గ్రంధి సుబ్బారావు మరియు శ్రీమతి గ్రంధి లక్ష్మీనరసమ్మ
ఇప్పుడు మీ కోసం సరికొత్త ప్యాకింగ్‌లో సరికొత్త రుచులతో
Taste of India
CRANE
BETEL NUT PIECES
Since 60 Years
₹10/-
PREMIUM
CRANE
BETEL NUT PIECES
₹5
CRANE
SWEET BETEL NUT PIECES
Since 60 Years
TARA ◆ 9044

వారఫలాలు

19-25 జూన్ 2023

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొత్త ఆదాయమార్గాలు ఏర్పడతాయి. ముఖ్యమైన కార్యక్రమాలు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. అందరిలోనూ ప్రత్యేకతను నిలుపుకుంటారు. దేవాలయ దర్శనాలు. వ్యాపారాలు నూతన పెట్టుబడులతో సజావుగా సాగుతాయి. పారిశ్రామిక వేత్తలకు అరుదైన అవకాశాలు. పరిశోధకులు, రచయితలకు మంచి గుర్తింపు లభిస్తుంది. 21,22 తేదీల్లో దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృథా ఖర్చులు. ఆంజనేయ దండకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆదాయం అంతంత మాత్రంగా ఉంటుంది. తరచూ ప్రయాణాలు. ముఖ్యకార్యక్రమాలు మధ్యలోనే విరమిస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు. నిరుద్యోగుల కృషి కొంతమేర ఫలిస్తుంది. సన్ని హితులతో అకస్మాత్తుగా వివాదాలు. ఆస్తుల విషయంలో కొద్ది పాటి చికాకులు తప్పవు. కళాకారులకు అవకాశాలు చేజారవచ్చు. 22,23 తేదీల్లో శుభవర్తమానాలు. ఆకస్మిక ధనలాభం. నూతన పరిచయాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

యత్నకార్యసిద్ధి. కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి మాటసహాయం. అదనపు రాబడి ఉంటుంది. నిరుద్యోగులకు ఉద్యోగయోగం. అందరిలోనూ మీ సత్తా చాటుకుంటారు. విద్యార్థులకు అనూహ్యమైన ఫలితాలు దక్కించుకుంటారు. రాజకీయవేత్తల కృషి ఫలిస్తుంది. రచయితలు, పరిశోధకులకు ఆహ్వానాలు. 24,25 తేదీల్లో ధననష్టం, శారీరక రుగ్మతలు,. దూరప్రయాణాలు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

కొత్త కార్యక్రమాలు చేపడతారు. దూరపు బంధువుల రాకతో కుటుంబంలో సందడి. భూ,గృహయోగాలు. అందర్నీ ఆశ్చర్యపరిచేలా కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు.సన్నిహితులతో వివాదాలు పరిష్కారం. వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి. ఉద్యోగుల విధి నిర్వహణలో అనుకూల మార్పులు ఉంటాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు అవార్డులు లభించే వీలుంది. 19,20 తేదీలలో దూర ప్రయాణాలు. వృథాఖర్చులు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

కొన్ని అద్భుతాలు ఎదురవుతాయి. ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తికాగలవు. బంధువులు,స్నేహితులతో విభేదాలు తొలగుతాయి. సమాజసేవలో భాగస్వాములవుతారు. వ్యాపారులకు చిక్కులు తొలగి నూతన భాగస్వాములు జతకడతారు. రచయితలు, కళాకారులకు మరింత ఉత్సాహం. 22,23 తేదీల్లో ఆరోగ్య,కుటుంబ సమస్యలు. ఆకస్మిక ప్రయాణాలు. శ్రీరామరక్షా స్తోత్రం పఠించండి.

కన్య: ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తా శ్రవణం. దూరపు బంధువులద్వారా ధనలాభం. యత్న కార్య సిద్ధి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. తండ్రి తరఫు వారితో వివాదాలు సర్దుబాటుకాగలవు. వ్యాపారులు మరింతగా లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగస్తులకు సమస్యలు తీరి ఉపశమనం లభిస్తుంది. 23,24 తేదీలలో వృథాఖర్చులు. ఆరోగ్యసమస్యలు. బంధువులతో తగాదాలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

తుల: చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

అన్నింటా విజయాలే సిద్ధిస్తాయి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. సమాజసేవలో భాగస్వాములతో పరిచయాలు. వ్యాపారస్తులకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు లభిస్తాయి. పారిశ్రామికవేత్తల కృషి ఫలిస్తుంది. క్రీడాకారులు,రచయితలకు ప్రత్యేక ఆహ్వానాలు అందుతాయి. 19,20 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ధననష్టం. హయగ్రీవస్తో్ర పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

నిరుద్యోగులు ఇంతకాలం చేసిన కృషి ఫలించే సమయం. కొత్తగా చేపట్టిన కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తి చేస్తారు. పరిచయాలు మరింత విస్తరిస్తాయి. ఉద్యోగస్తులకు నూతనోత్సాహం, పదోన్నతులు. కళాకారులకు పురస్కారాలు. క్రీడాకారులు, పరిశోధకులకు మంచి గుర్తింపు లభిస్తుంది. 20,21 తేదీల్లో అనుకోని ఖర్చులు. సోదరులతో వివాదాలు. ఆదిత్య హృదయం పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబసభ్యుల చేయూతతో కొన్ని కార్యక్రమాలు పూర్తిచేస్తారు. వాహన,గృహయోగాలు. విద్యార్థులకు ప్రతిభ వెలుగులోకివస్తుంది. పొరపాట్లు సరిదిద్దుకుని నిర్ణయాలను మార్చుకుంటారు. వ్యాపారులు మరింత లాభాలు దక్కించుకుంటారు. ఉద్యోగస్తులకు సమస్యలు తీరి ఊరట చెందుతారు. 21,22 తేదీలలో అనారోగ్యం. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆదాయం ఆశించిన విధంగా ఉంటుంది. కొంతకాలంగా వేధిస్తున్న కొన్ని సమస్యల నుంచి గట్టెక్కుతారు. స్థిరాస్తుల వృద్ధి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులు మరింత ప్రగతి సాధిస్తారు. పరిశోధకులు, కళాకారులకు ఊహించని అవ కాశాలు. 23,24 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. బంధువిరోధాలు. గణేశాష్టకం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

కొత్త ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బంధువులు అన్నింటా చేదోడుగా నిలుస్తారు. ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. వ్యాపారులకు అనూహ్యమైన లాభాలు. పెట్టుబడులు అందే అవకాశం. ఉద్యోగస్తులకు కోరుకున్న మార్పులు తథ్యం. 24,25 తేదీల్లో బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. శారీరక రుగ్మతలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతమే. ఆదాయానికి లోటు లేకుండా గడుస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు కొన్ని పరిష్కారమవుతాయి. వివాహ, ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. ప్రముఖులు పరిచయమవుతారు. ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. వ్యాపారస్తులు ఆశించిన లాభాలు పొందుతారు. క్రీడాకారులు, రచయితలకు శుభవార్తలు. 21,22 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక అశాంతి. అనారోగ్యం. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

పదరసం-420

ఆధారాలు

అడ్డం

1.నాట్యశాస్త్ర కర్త (5)
5.శకుంతల తల్లి (4)
7.తక్కువ, ఎల్ల (2)
8.పొడి, ముక్క (2)
9.నూతనం, కొత్త (2)
10. పస తారుమారు (2)
12. స్వర్గం....(2)
13. సాక్షి వ్యాసకర్త ఇంటిపేరు (4)
14.సంతకం (3)
16.వాటా, భాగం (2)
17. దయ లాంటిదే (3)
18. యజ్ఞం (2)
19.మొదలు, తుది కాదు (3)
20. కూర (శాకం) అటు నుంచి (2)
21. మహిళే....(3)
23. దేహం, గాలి (3)
25. ఇది ఉంటేనే కూర రుచి (3)
27. కవిత్వం చెప్పేవాడు (2)
29. పినతండ్రి మరోలా...(3)
30. భుజించడమే (2)
31. రిక్కకు బహువచనం (3)
32. కరచిన గాయం (2)

...

నిలువు

1.'హాస్యబ్రహ్మ' కామేశ్వరరావు ఇంటిపేరు (5)
2. మన్మథ సతి (2)
3. ముందు, పూర్వం (4)
4. సారం,పస (2)
5. మొదటి రాశి....(2)
6. ఇది కంచులా మోగదట (5)
10. ఆస్తిని ఇద్దరు సమానంగా పంచుకోవాలి? (4)
11. శ్రీకృష్ణుడి చిన్ననాటి చెలికాడు (4)
12. దీనికి నరం లేదంటారు (11)
15. గోదావరికి ఒక ఉపనది (4)
16. దువ్వూరి రామిరెడ్డి పద్యకావ్యం (4)
18.రాత్రి, స్త్రీ (3)
22. తొలికథ, గురజాడ వారిది... (4)
23.దేవమాత, కశ్యపుని భార్య (3)
24. రావణ రాజ్యం (2)
26. న్యాయవాది...(3)
28. పుష్పమే (2)
29. ముఖస్తుతి (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

1	2		3	4	✠	5		6	✠
7		✠	8		✠		✠	9	
	✠	10		✠	11	✠	12		✠
13				✠	14			✠	15
	✠		✠	16		✠	17		
✠	18		✠	19			✠	✠	
✠		✠	20		✠	✠	21	22	
23		24	✠	25	26		✠		✠
	✠	27	28	✠		✠	29		
30		✠	31			✠	32		✠

పదరసం - 420

పేరు : .....

చిరునామా:.....

.....

పిన్‌కోడ్ : ..... మొబైల్ : .....

సమాధానాలను పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2023 జూలై 3 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

పదరసం - 416 సమాధానాలు



విజేతలు: కన్నెకంటి విష్ణుప్రసాద్, టి.రామలింగయ్య, టి. వెంకాయమ్మ, పి.శాంతకుమారి, టి.వాణిశ్రీ, వై.శాంతి ప్రభాకర్, యం. విజయలక్ష్మి, యస్.లక్ష్మిదేవి, యస్.రాజు, సి.గిరిజాశంకరరావు, గండ్లూరి అభిరామ భరద్వాజ, వీర బత్తిని శంకరయ్య, బి.రామచద్రమూర్తి, పులికంటి రాజేశ్వర రావు,ఆర్.అంజనీదేవి, గుంటూరు సీతా మహా లక్ష్మి,వై. హనుమంతరావు, వనమాల రామలింగాచారి, డొంకెన హేమలత, జి. ప్రవీణ్‌సాయి, జి.యశోదా ప్రీతి, కె.వి. ఎస్.ఎన్.గణేష్‌కుమార్, వి.పద్మా, వి.పద్మారంగనాధ్, నాయని రాములు, పోవూరి నాగా నందిని.

ఈ వారం విజేత : పున్నమరాజు వెంకట సుబ్బారావు

మరికొద్ది రోజుల్లో ఈ యేడాది ద్వితీయార్ధంలోకి అడుగుపెట్టబోతున్నాం. ప్రథమార్ధంతో పోల్చితే ద్వితీయార్ధంలో స్టార్ హీరోల సినిమాలు ఎక్కువగా విడుదల కాబోతున్నాయి. విశేషం ఏమంటే... అందులో కొన్ని పాన్ ఇండియా సినిమాలు కూడా ఉన్నాయి. ప్రథమార్ధంలో చిరంజీవి, బాలకృష్ణ సంక్రాంతి బరిలో పోటీ పడ్డారు. అలానే నాని నటించిన పాన్ ఇండియా మూవీ 'దసరా' మార్చి నెలాఖరులో విడుదలైంది. అయితే రాబోయే ఆరునెలల్లో అగ్ర కథానాయకుల మధ్య బాక్సాఫీస్ వార్ 'అంతకు మించి' అన్నట్టుగా ఉండబోతోంది.

ఈ యేడాది ద్వితీయార్ధంలో స్టార్‌వార్!

'అజ్ఞాతవాసి' తర్వాత రెండేళ్ల పాటు నటనకు దూరంగా ఉన్న పవన్ కళ్యాణ్ 2022లో 'వకీల్ సాబ్'లోనూ, 2022లో 'భీమ్లా నాయక్'లోనూ నటించాడు. ఈ యేడాది అతని సినిమాలేవీ ఇంతవరకూ రాలేదు. అయితే ఈ సంవత్సరం ద్వితీయార్ధంలో పవన్ కళ్యాణ్ మూవీతోనే స్టార్ జాతర మొదలు కాబోతోంది. ఆయన, తన మేనల్లుడు సాయిధరమ్ తేజ్ ప్రధాన పాత్రలు పోషించిన 'బ్రో' సినిమా జూలై 28న జనం ముందుకు రాబోతోంది. 'వినోదయ సితం' అనే తమిళ చిత్రానికి ఇది రీమేక్. అక్కడ ఈ సినిమాను డైరెక్ట్ చేసిన సముతిర కని తెలుగు సినిమాకూ దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని మూలకథలో కొన్ని మార్పులు చేర్పులు చేశారు. ఆ రకంగా సాయి ధరమ్ తేజ్ లాంటి యంగ్ హీరోకు ఇందులో చోటు దక్కింది. ఇదిలాఉంటే, రోడ్ యాక్సిడెంట్ తర్వాత సాయిధరమ్ తేజ్ నటించిన 'విరూపాక్ష' మూవీ ఇప్పటికే విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. దాంతో తేజ్ మంచి జోష్ మీద ఉన్నాడు.

తమ్ముడి వెనుకే అన్న!

పవన్ కళ్యాణ్ 'బ్రో' సినిమా జూలై 28న విడుదలవుతుంటే, ఆ తర్వాత నెల (ఆగస్ట్) 11న చిరంజీవి నటించిన 'భోళాశంకర్' రాబోతోంది. చిత్రం ఏమంటే... 'బ్రో'లానే ఇది కూడా తమిళ రీమేక్. అజిత్ నటించిన 'వేదాలం' సినిమాను చిరంజీవితో తెరకెక్కిస్తున్నారు మెహర్ రమేశ్. ఈ సినిమాకు మణిశర్మ తనయుడు మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నాడు. ఇదే సినిమాతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా రజనీకాంత్ 'జైలర్' కూడా విడుదల కాబోతోంది. ఇక సెప్టెంబర్ ప్రారంభం, ముగింపుల్లో కూడా రెండు పాన్ ఇండియాలవే కావడం విశేషం. విజయ్ దేవరకొండ హీరోగా శివ నిర్మాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఖుషీ' సెప్టెంబర్ 1న రాబోతోంది. సమంత హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇదే నెల 28వ తేదీ ప్రభాస్ నటిస్తున్న 'సలార్' విడుద లవుతోంది. ఈ మూవీని 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నాడు. 'కేజీఎఫ్' నిర్మాతలే దీన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు.

ఈ దసరా మామూలుగా ఉండదు!

ఈసారి దసరా హంగామా మామూలుగా ఉండ దనిపిస్తోంది. ఎందుకంటే రామ్ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న మాస్ మసాలా యాక్షన్ డ్రామా దసరా కానుకగా అక్టోబర్ 20న రాబోతోంది. ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో విడుదల చేస్తామని శ్రీనివాస చిట్టూరి చెబుతున్నారు. రవితేజ నటిస్తున్న 'టైగర్ నాగేశ్వరరావు' (స్టూవర్ట్ పురానికి చెందిన నాగేశ్వరరావు బయోపిక్) కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్రాన్ని యువ దర్శకుడు వంశీతో అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నాడు. ఇందులో అనుపమ్ ఖేర్ ఓ కీలక పాత్ర పోషిస్తుం డగా, గుర్రం జాషువా తనయ హేమలతా లవణం పాత్రను రేణుదేశాయ్ పోషిస్తోంది. బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి రూపొందిస్తున్న 'భగవంత్ కేసరి' సినిమా అక్టోబర్ 21నే దసరా కానుకగా వస్తుందనే ప్రచారం జరుగు తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్‌తో మూవీ మీద అంచనాలు బాగా పెరిగిపోయాయి.

వెంకీ మామను ఢీ కొడుతున్న నాని!

నవంబర్‌లో విడుదల కాబోతున్న సినిమాల సమాచారం ఇంకా రాలేదు. అయితే డిసెంబర్ చివరి వారంలో మాత్రం బాక్సాఫీస్ బరిలో ఆసక్తికరమైన పోరు సాగనుంది. వెంకటేశ్ నటిస్తున్న తొలి పాన్ ఇండియా మూవీ 'సైంధవ్' డిసెంబర్ 22న విడుదల కాబోతుండగా దానికి ఒకరోజు ముందే నాని 30వ సినిమా వస్తోంది.

ఈ రెండు కూడా పాన్ ఇండియా మూవీసే కావడం విశేషం. ఇంకో ఆసక్తకరమైన అంశం ఏమంటే, వెంకటేశ్ 'సైంధవ్' మూవీని ఇంతవరకూ నాని నిర్మించిన 'హిట్, హిట్ 2' చిత్రాల దర్శకుడు శైలేష్ కొలను డైరెక్ట్ చేస్తున్నాడు. సో... తన దర్శకుడి సినిమాతోనే నాని సినిమా పోటీ పడబోతోందన్న మాట. శైలేష్ కొలనుతోనే నాని తాను హీరోగా 'హిట్ 3' మూవీని నిర్మించబోవడం మరో విశేషం. ఆ రకంగా ఈ యేడాది ద్వితీ యార్ధంలో ఆసక్తికరమైన కథాంశాలున్న సినిమాలను అగ్ర కథానాయకులు చేస్తున్నారు. మరి ప్రేక్షకులు వాటిలో వేటికి పట్టం కడతారో చూడాలి.

కొసమెరుపు

గడిచిన వారాంతంలో డబ్బింగ్‌తో కలిపి 11 సినిమాలు విడుదలయ్యాయి. ఆర్. నారాయణమూర్తి 'యూనివర్సిటీ', సిద్ధార్థ్ 'టక్కర్', సన్నీ 'అన్ స్టాపబుల్', సముతిర కని 'విమానం' చిత్రాలు అందులో చెప్పుకోదగ్గవి. కానీ వీటిలో ఏ ఒక్క సినిమా కూడా ప్రేక్షకుల అంచనాలను అందుకోలేక పోయింది. నారాయణమూర్తి 'యూనివర్సిటీ'లో ద్విపాత్రాభినయం చేస్తూ, కార్పొరేట్ కళాశాల దుర్మార్గాలను బయటపెట్టారు. తెలుగు భాష గొప్పతనం చెబుతూనే ఆంగ్లభాషకు ఇవ్వాల్సిన ప్రాధాన్యం గురించి చెప్పారు. కానీ ఆయన ఓవర్ యాక్షన్‌ను జనం తట్టుకోలేకపోతున్నారు. దానికి తోడు వెక్టన్ బాణీలకు ఆయన వేసిన స్టెప్పులు, 'సాయిబో.. సాయిబు' పాటలో ముస్లిం వేషం వేయడం చూసి నవ్వుకుంటున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-



వెల : ₹.200/-

వెల : ₹.390/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.100/-



వెల : ₹.100/-



వెల : ₹.200/-



వెల : ₹.100/-

వెల : ₹.150/-



వెల : ₹.799/-



వెల : ₹.499/-



వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.549/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 75 Issue : 35

G. PULLA REDDY
DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

MEHDIPATNAM, HYDERABAD - 28

Ph : 23513154

English Medium Estd 1994 **Co-Education**

(A College Striving for Excellence in Quality Education)

COURSES OFFERED

- **B.Sc** (M.S.Cs) (M.P.Cs) (M.E.Cs)
- **B.B.A**
- **B.Com** (Computers Applications) (General)
- **M.Sc** (Mathematics) (Physics)

WE HAVE : ✦ Well Equipped Labs & Library ✦ Qualified & Experienced Faculty ✦ Well Furnished Classrooms ✦ Campus Placements

For Details contact office between *10.00 A.M. & 5.00 P.M*

PRINCIPAL